RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com
Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 15-03-2026 ఆదివారం | సంపుటి : 12 | సంచిక : 379 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | Follow us on

# ఆగని అగ్ని వర్షం

## ఇరాన్ ఖర్గ్ ద్వీపంపై అమెరికా దాడి

- వీడియోను ట్రూత్ సోషల్‌పై పోస్టు చేసిన ట్రంప్
- ప్రతీకారం తీర్చుకుంటామన్న ఇరాన్
- దుబాయ్ గ్లోబల్ విలేజ్ మూసివేత
- ఇరాన్ నావికులను తిప్పి పంపిన ఇండియా
- జలసంధిని దాడి ఇండియా వైపు వస్తున్న మరి రెండు నౌకలు

**వుదయం డెస్క్, మార్చి 14:** ఇరాన్‌కు చెందిన ఖర్గ్ ద్వీపంపై భారీ సైనిక దాడి చేసినట్టు ప్రకటించిన తర్వాత యుఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌పై విమానం నుంచి తీసిన వీడియోను పోస్ట్ చేశారు. లక్షిత ప్రాంతంగా భావిస్తున్న ప్రదేశంపై బాంబులు పడటం ఆ వీడియోలోని దృశ్యాలు చూపుతున్నాయి. దాదాపు ఒక నిమిషం పాటు ఉన్న ఆ ఫుటేజ్ బ్లాక్ అండ్ వైట్‌లో ఉండటమే కాదు, అన్ క్లాసిఫైడ్ అన్న లేబుల్‌ను కలిగి ఉంది. అనేక పేలుళ్లు సంభవించడం, తర్వాత భూమి నుంచి పెద్ద ఎత్తున పొగలు అలుముకోవడం ఈ వీడియోలో కనిపించింది. ఈ పోస్ట్‌తో ట్రంప్ ఎటువంటి వ్యాఖ్యలను చేర్చలేదు. దీనితో, ఇది గతంలో ఖర్గ్ ద్వీపంపై చేసిన దాడికి సంబంధించిందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**దాడి ప్రకటన తర్వాత వెలుగులోకి వచ్చిన వీడియో**

పర్షియన్ గల్ఫ్‌లోని ఒక ద్వీపంపై అమెరికా దళాలు భారీ ఎత్తున బాంబు దాడిని నిర్వహించాయని ట్రంప్ బహిరంగంగా ధృవీకరించిన కొద్దిసేపటికే ఈ వీడియో వెలుగులోకి వచ్చింది. తన మునుపటి వ్యాఖ్యలలో, మధ్య ప్రాచ్యంలో ఇప్పటివరకు జరిగిన అత్యంత శక్తివంతమైన వైమానిక దాడులలో ఒకటిగా ఈ ఆపరేషన్‌ను అధ్యక్షుడు అభివర్ణించారు. ఈ దాడుల తర్వాత ఇరానియన్ మీడియాలో గణనీయమైన నష్టం గురించి వార్తలు వచ్చాయి. ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ప్రకారం, ఆపరేషన్ సమయంలో ఖర్గ్ ద్వీపం అంతటా 15 కంటే ఎక్కువ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి.

ద్వీపంలోని వైమానిక రక్షణ వ్యవస్థలు, నావికాదళ సంస్థాపన, విమానాశ్రయ మౌలిక సదుపాయాలతో సహా అనేక సౌకర్యాలను ఈ పేలుళ్లు లక్ష్యంగా చేసుకున్నాయని నివేదిక పేర్కొంది.

**చమురు మౌలిక సదుపాయాల జోలికి వెళ్లలేదన్న ఇరాన్ మీడియా**

ఇరాన్ కిరీటంలో తురాయిగా ఉన్న ద్వీపంలోని అన్ని సైనిక లక్ష్యాలను అమెరికా దళాలు ధ్వంసం చేశాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ దాడులు ఉద్దేశపూర్వకంగా ఖర్గ్ చమురు ఎగుమతి మౌలిక సదుపాయాలను దెబ్బతీయనట్టు ఆయన నొక్కి చెప్పారు. ఈ ద్వీపం ఇరాన్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎందుకంటే ఇది దేశ ముడి చమురు రవాణాలో ఎక్కువ వాటాను నిర్వహిస్తుంది. వార్తల ప్రకారం, ఈ సౌకర్యాలకు నష్టం ప్రపంచ ఇంధన మార్కెట్లపై భారీ పరిణామాలను కలిగి చూపుతుంది. అదే సమయంలో, చమురు, గ్యాస్ కోసం ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన షిప్పింగ్ మార్గాలలో ఒకటైన హోర్ముజ్ జలసంధిలో సముద్ర భద్రత గురించి అధ్యక్షుడు హెచ్చరిక జారీ చేశారు. తాము దాడి చేయాలనుకునే దేనినీ రక్షించే సామర్థ్యం ఇరాన్‌కు లేదు అని ట్రంప్ ప్రకటించారు, టెహ్రాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయడానికి లేదా యునైటెడ్ స్టేట్స్, దాని మిత్ర దేశాలను బెదిరించడానికి ఎన్నటికీ అనుమతించదని అన్నారు.



### ఇరాన్ చమురు ఎగుమతి కేంద్రం ఖర్గ్ పై దాడి..
### ప్రతీకార దాహంతో ఊగిపోతున్న టెహ్రాన్

ఇరాన్ నుంచి వస్తున్న క్షిపణులను సైనికులు గుర్తించిన అనంతరం జెరూసాలెంపై పేలుళ్లు సంభవించాయని ఎఎఫ్‌పి విలేకరులు తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధం మూడవ వారంలోకి ప్రవేశించడంతో, తమ రక్షణ వ్యవస్థలు ముప్పును అడ్డుకునేందుకు పని చేస్తున్నాయని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, ఖర్గ్ ద్వీపం పై దాడి అనంతరం యుఎఇలో ఉన్న యుఎస్ స్థావరాలన్నీ తమకు చట్టబద్ధమైన లక్ష్యాలేనని ఐఆర్‌జిసి హెచ్చరించింది. ఈ మేరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ హెచ్చరిక జారీ చేసింది. ఇరాన్‌కు కీలకమైన చమురు ఎగుమతి కేంద్రమైన ఖర్గ్ ద్వీపంపై దాడి అనంతరం ఈ హెచ్చరిక వెలువడింది. అలాగే, రేవులు, డాక్‌లు, యుఎస్ సైనిక కేంద్రాల నుంచి ఖాళీ చేయవలసిందిగా ఐఆర్‌జిసి పౌరులను కోరింది. తద్వారా వారు ముప్పు నుంచి తప్పించుకోవచ్చని పేర్కొంది. కాగా, తాము తొమ్మిది బాలిస్టిక్ క్షిపణులను, 33 ఇరాన్ డ్రోన్లను తెల్లవారుజాము నుంచి అడ్డుకున్నామని యుఎఇ తెలిపింది. తెల్లవారు జాము నుండీ ఇరాన్ నుంచి వస్తున్న క్షిపణులను, డ్రోన్లను తమ వైమానిక రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పేర్కొంది.

# పానిక్ బుకింగ్

### కొరతతో పెరిగిపోయిన వంటగ్యాస్ భయోత్పాత బుకింగ్



**న్యూఢిల్లీ, మార్చి 14 (వుదయం) :** పశ్చిమాసియాలో పెరుగుతున్న సంఘర్షణకు సంబంధించిన ఆందోళనలు ఉన్నప్పటికీ, భారత దేశం అంతటా ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పిజి) సరఫరా స్థిరంగా ఉందని కేంద్రం శనివారం తెలిపింది. కాగా, ఇటీవలి కాలంలో సిలిండర్ల పానిక్ బుకింగ్ బాగా పెరిగిందని హెచ్చరించింది. ఈ పరిస్థితి గురించి పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖకు చెందిన సుజాత శర్మ మాట్లాడుతూ, భౌగోళిక రాజకీయ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఏ పంపిణీ కేంద్రం కూడా ఎల్‌పిజి అయిపోతున్నట్లు నివేదించలేదని అన్నారు.

**పెరిగిన పానిక్ బుకింగ్..** వినియోగదారుల భయాందోళనల కారణంగా డిమాండ్ పెరిగినందున అధికారులు పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారని శర్మ అన్నారు. ఎల్‌పిజి సరఫరా విషయానికొస్తే, ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఇది మాకు ఆందోళన కలిగించే విషయంగా ఉంది; అయితే, ఇప్పటివరకు ఎటువంటి స్టాక్ అవుట్‌లు తమ దృష్టికి రాలేదని ఆమె చెప్పారు. అతి తక్కువ వ్యవధిలోనే బుకింగ్‌లు గణనీయంగా పెరిగాయని ఆమె తెలిపారు. నిన్న నేను వెల్లడించిన సుమారు 7.5 నుండి 7.6 మిలియన్ల బుకింగ్‌ల సంఖ్య, ఇప్పుడు దాదాపు 8.8 మిలియన్లకు చేరింది, అని శర్మ పేర్కొన్నారు.

**ముడి చమురు సరఫరా, ఇంధన లభ్యత స్థిరంగా ఉంది**

ఇతర ఇంధనాల లభ్యత గురించి ప్రజలకు భరోసా ఇవ్వడానికి కూడా ప్రభుత్వం ప్రయత్నించింది. భారతదేశంలో ప్రస్తుతం తగినంత ముడి చమురు సరఫరాలు ఉన్నాయని, శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పని చేస్తున్నాయని శర్మ అన్నారు.

## పాక్, ఆఫ్ఘనిస్తాన్ ప్రత్యక్ష దాడులు




# ఆయిల్ పామ్ హబ్‌గా రాష్ట్రం

- నర్మేట్టలో రూ.300 కోట్లతో అత్యాధునిక పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం
- కేవలం 18 నెలలలోనే ఫ్యాక్టరీ పనులు పూర్తి చేశాము
- సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో ప్రారంభం కానున్న నర్మేట్ట ఫ్యాక్టరీ
- పామాయిల్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం : మంత్రి తుమ్మల
- నర్మేట్ట ఫ్యాక్టరీతో పెరగనున్న రైతుల ఆదాయం, ఉపాధి అవకాశాలు



**సిద్ధిపేట, మార్చి 14 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణను దేశంలోనే ఆయిల్ పామ్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపు, ప్రోత్సాహంతో రాష్ట్రవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగును విస్తరించి రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతుల ఆర్థికాభివృద్ధికి దీర్ఘకాలిక భరోసా ఇచ్చే పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందని, ఒకసారి నాటితే 25 నుండి 30 సంవత్సరాలపాటు నిరంతర ఆదాయం అందించే ఈ పంట తెలంగాణ రైతులకు బంగారు భవిష్యత్తును అందించగలదని మంత్రి పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట్టలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, అధికారులతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. ఫ్యాక్టరీ ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులను, సిబ్బందిని అభినందించిన మంత్రి, ఈ ఫ్యాక్టరీ తెలంగాణలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త దశను తీసుకువస్తుందని పేర్కొన్నారు.

## దేశంలో గ్యాస్ కొరత లేదు

### గ్యాస్ కొరతను కావాలనే సృష్టిస్తున్నారు
### టి బిజెపి అధ్యక్షుడు రామచందర్‌రావు



**హైదరాబాద్, మార్చి 14 (ఎఎంఎస్) :** కొరతపై లేనిపోని రాద్ధాంతం సృష్టిస్తున్నారని తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పిఎన్ రాంచంద్రరావు ఫైర్ అయ్యారు. దేశంలో గ్యాస్ కొరత లేదని, కొంతమంది కావాలనే కొరతను సృష్టిస్తున్నారని ఆరోపించారు. "యుద్ధం వల్ల అనేక దేశాల్లో గ్యాస్ ధరలు పెరిగాయి. మన దేశంలో మాత్రం పెరగలేదు. మోదీ ప్రభుత్వం ఈ ధరలను నియంత్రణలో పెట్టింది. గతంలో గ్యాస్ ధర రూ.1,200 ఉంటే.. మోదీ ప్రభుత్వం రూ.900లకు తగ్గించింది. మూసీ పునరుజ్జీవానికి రూ.7వేల కోట్లు అంటున్నారు. మూసీ ప్రాజెక్టుకు బిజెపి వ్యతిరేకం కాదు. అయితే, 50 మీటర్ల బఫర్ జోన్ అనేది అవసరం లేదన్నారు.

# కేంద్రమంత్రితో సీతక్క భేటీ

### క్రెచ్ వర్కర్ల వేతనాలు పెంచాలని విజ్ఞప్తి



**న్యూఢిల్లీ, మార్చి 14 (వుదయం బ్యూరో) :** తెలంగాణ మంత్రి సీతక్క శనివారం కేంద్ర మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణ దేవిని కలిశారు. నిర్భయ నిధి కింద ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో జిల్లాలో మహిళలు, బాలికల భద్రత, గౌరవం, రాకపోకల సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు.. మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన నిఘా వ్యవస్థలు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేసేందుకు డీపీఆర్ తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగానికి రాష్ట్ర మహిళాశిశు సంక్షేమశాఖ పూర్తి సహకారాన్ని అందిస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పాలనా' పథకం కింద పనిచేస్తున్న క్రెచ్ వర్కర్లు, హెల్పర్ల గౌరవ వేతనాలను పెంచాలని మంత్రి సీతక్క ఈ సందర్భంగా కోరారు. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం క్రెచ్ వర్కర్లకు నెలకు రూ.5,500, హెల్పర్లకు రూ.3,000 మాత్రమే గౌరవ వేతనంగా ఇస్తున్నారని.. వారు చేస్తున్న పనికి ఇది ఏమాత్రం సరిపోవడం లేదని తెలిపారు.

# విద్యుత్ ఆల్ టైమ్ రికార్డ్

- చరిత్ర సృష్టించిన తెలంగాణ విద్యుత్ శాఖ
- విద్యుత్ వినియోగంలో ఆల్ టైమ్ రికార్డ్ 13న ఒక్క రోజే 341 మిలియన్ యూనిట్ల సరఫరా
- భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, మార్చి 14 (ఎఎంఎస్) :** తెలంగాణ విద్యుత్ సంస్థలు చరిత్రలో ఒకే రోజున అత్యధికంగా 341.08 మిలియన్ యూనిట్లు (ఎంయు) విద్యుత్ సరఫరా చేసి రికార్డు సృష్టించింది. మార్చి 13, 2026 న ఉదయం 11:17 గంటలకు 18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ను తట్టుకుని విజయవంతంగా సరఫరా చేసింది. మార్చి 13, 2026న తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వినియోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. ఆ రోజున రాష్ట్రం 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసి, గత రికార్డు అయిన 335.19 మిలియన్ యూనిట్లు (18.03.2025) ను అధిగమించింది. అదే విధంగా, 18,228 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ ను కూడా విజయవంతంగా తీర్చింది. ఇది గతంలో నమోదైన 17,162 మెగావాట్ల గరిష్ట డిమాండ్ (20.03.2025) కంటే ఎక్కువ. ఉష్ణోగ్రతలు పెరగడం మరియు వ్యవసాయ అవసరాలు అధికమవడం వల్ల విద్యుత్ అవసరం, గరిష్ట లోడ్ రెండూ పెరిగాయి. రాబోయే రోజుల్లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చేందుకు రాష్ట్ర విద్యుత్ సంస్థలు తమ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ కొనసాగుతాయి. రోజుకు 350కు పైగా మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం, సుమారు 19,000 మెగావాట్ల గరిష్ట లోడ్ ను నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. బలమైన విద్యుత్ గ్రిడ్, సమన్వయంతో కూడిన కార్యాచరణ ప్రణాళికతో ఈ అవసరాలను ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్రానికి ఉంది. ఈ అధిక డిమాండ్ సమయంలో నిరంతర విద్యుత్ సరఫరాను కొనసాగించినందుకు రాష్ట్రంలోని అన్ని విద్యుత్ సంస్థల సిబ్బందిని గౌరవనీయ ఉప ముఖ్యమంత్రి అభినందించారు.

### లడఖ్ ఉద్యమ కారుడు, పర్యావరణవేత్త
# వాంగ్‌చుక్ విడుదల



**న్యూఢిల్లీ, మార్చి 14 (వుదయం) :** జాతీయ భద్రతా చట్టం కింద నిర్బంధంలోకి తీసుకున్న పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను తక్షణమే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఆయన శనివారం రోజు జోధ్‌పూర్ కేంద్ర జైలు నుంచి విడుదల అయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు వాంగ్‌చుక్ విడుదల అయినట్టు పిటిఐ వార్తా సంస్థ తెలిపింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రావడంతో ఆయనను జైలు నుంచి విడుదల చేసినట్టు రతనాదా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ పిటిఐకి తెలిపారు. ఆయన విడుదలకి సంబంధించిన విధివిధానా లను పూర్తి చేసేందుకు వాంగ్‌చుక్ భార్య గీతాంజలి ఆంగ్మో జోధ్‌పూర్‌లో ఉన్నారు. లడఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని, భారత రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో దానిని చేర్చాలని కోరుతూ లేహ్‌లో జరిగిన నిరసనలు హింసాత్మకంగా మారిన రెండు రోజుల తర్వాత శాంతి భద్రతలను పరిరక్షించే ఉద్దేశంతో, లేహ్ జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వాంగ్‌చుక్‌ను సెప్టెంబర్ 26, 2025న జాతీయ భద్రతా చట్టం కింద నిర్బంధించారు. ఈ నిరసనలలో నలుగురు వ్యక్తులు మరణించగా, 22మంది పోలీసులు సహా 45మంది గాయపడ్డారు. ఆయనను నిర్బంధంలోకి తీసుకున్న అనంతరం జోధ్‌పూర్ కారాగారానికి తరలించారు. శనివారంనాడు, వాంగ్ చుక్ ఆ చట్టం కింద అనుమతించే గరిష్ట నిర్బంధ కాలంలో దాదాపు సగం కాలాన్ని ఇప్పటికే పూర్తి చేశారని పేర్కొంటూ, సముచిత పరిశీలన అనంతరం ఆయన నిర్బంధాన్ని రద్దు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది.

## కొండగట్టుకు బండిసంజయ్ పాదయాత్ర



**కరీంనగర్, మార్చి 14 (వుదయం ప్రతినిధి) :** కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు.



జోగులాంబ గద్వాల జిల్లా గద్వాలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి–ఐశ్వర్య వివాహానికి హాజరై వధూ వరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు



# జాతీయం-అంతర్జాతీయం



## ఇరాన్ నావికులను తిప్పి పంపిన భారత్



**న్యూఢిల్లీ, మార్చి 14 (వుదయం) :**

ఇరాన్, అమెరికా మధ్య సైనిక ఘర్షణలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, ఈ నెల ఆరంభంలో కొచ్చిలో లంగరు వేసిన ఒక ఇరాన్ యుద్ధనౌకకు చెందిన అత్యవసరం కాని సిబ్బందిని భారత్ వెనక్కి పంపివేసిందని, విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పిటిఐ శనివారం వెల్లడించింది. ఐఆర్ఐఎస్ లవణ్ నౌక కొచ్చిలోనే లంగరు వేసి ఉండటంతో, ఆ నౌకలోని 183 మంది సిబ్బందిలో 50 మందికి పైగా అక్కడే ఉండిపోయారని వర్గాలు తెలిపాయి.

అత్యవసరం కాని నావికులు టర్కిష్ ఎయిర్‌లైన్ విమానంలో భారతదేశం నుండి బయలుదేరారని వార్తలు చెబుతున్నాయి. కొలంబోలో 80 మందికి పైగా ఇరానియన్ నావికుల మృతదేహాలను తీసుకుని, తర్వాత విమానం శుక్రవారం రాత్రి కొచ్చిలో దిగింది. మార్చి 4న శ్రీలంక తీరంలో అమెరికా జలాంతర్గామి ఢీకొనడంతో మునిగిపోయిన మరో ఇరానియన్ యుద్ధనౌకకు చెందిన నావికుల మృతదేహాలు అవి.

అత్యవసర సాంకేతిక సమస్యలు తలెత్తిన తర్వాత ఐఆర్ఐఎస్ లవణ్ మార్చి 4నుండి కొచ్చిలో ఉంది. ఇరాన్ నుండి వచ్చిన అభ్యర్థన మేరకు ఈ నౌకకు మార్చి 1న అత్యవసర డాకింగ్ అనుమతి లభించింది. మిగిలిన ఇరానియన్ నావికులు అర్మేనియా మీదుగా ఇరాన్‌కు ప్రయాణించే అవకాశం ఉందని, బహుశా రాజధాని నగరం యెరెవాన్ నుండి రోడ్డు మార్గంలో ప్రయాణించే అవకాశం ఉందని అధికార వర్గాలు పిటిఐకి తెలిపాయి.

పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, హోర్ముజ్ జలసంధికి ఇరువైపులా ప్రస్తుతం నిలిచిన రెండు డజనుకు పైగా భారతీయ జెండాలు కలిగిన వ్యాపార నౌకలకు సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించడానికి న్యూఢిల్లీ కృషి చేస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. విదేశాంగ మంత్రి ఎస్ జయశంకర్ గురువారం రాత్రి ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చితో మాట్లాడారు. ప్రాంతీయ సంక్షోభం తలెత్తినప్పటి నుండి ఇది వారి నాల్గవ సంభాషణ.

## అరాచక పాలన ముగింపుకు కౌంట్ డౌన్



**కోల్‌కత, మార్చి 14 (వుదయం) :**

పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ మార్పు అనివార్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం కోల్‌కతలో జరిగిన ఒక బహిరంగ సభలో పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికార తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) పార్టీ అరాచక పాలన తీసుకువచ్చిందని ఆయన విరుచుకుపడ్డారు. బెంగాల్‌లో అరాచక పాలనను తీసుకువచ్చిన వారికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ఆయన ప్రకటించారు . బెంగాల్‌లో తిరిగి చట్టబద్ధ పాలన నెలకొనే రోజు ఎంతో దూరంలో లేదు. చట్టాన్ని ఉల్లంఘించే వారెవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు; అలాగే టిఎంసి పాల్పడిన అకృత్యాలను కూడా ఉపేక్షించం అని ప్రధాని స్పష్టం చేశారు. ఈ నిర్దాక్షిణ్య ప్రభుత్వం ఇప్పుడు ఎంతగా ప్రయత్నించినా సరే, ఈ మార్పు సునామీని అడ్డుకోలేదు. దుర్గామాత బిజెపిఎన్డీయే పక్షాన ఉంది, అని మోదీ ఆ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు.

**ఒకనాడు వాణిజ్యం, పరిశ్రమలలో దేశాన్ని బెంగాల్ నడిపించింది**

భారతదేశ ఆర్థిక పురోగతిలో ఒకప్పుడు రాష్ట్రం ప్రముఖ పాత్ర పోషించిందని, కానీ ప్రస్తుత పరిస్థితి యువత ఉద్యోగాల కోసం వలస వెళ్లేలా చేసిందని ప్రధాని మోడీ అన్నారు. ఒకప్పుడు, బెంగాల్ మొత్తం భారతదేశానికి వేగాన్ని నిర్దేశించేది; వాణిజ్యం, పరిశ్రమలలో బెంగాల్ ముందంజలో ఉండేది. కానీ నేడు, ఇక్కడి యువత డిగ్రీలు పొందలేక పోతున్నారు లేదా ఉపాధి పొందలేకపోతున్నారు. మీ కుమారులు, కుమార్తెలు పని కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని ఆయన అన్నారు.

**బెంగాల్ పునర్నిర్మాణానికి బిజెపి హామీ**

బెంగాల్ చరిత్రలోని పలువురు ప్రముఖులను ప్రస్తావిస్తూ, ఆ రాష్ట్రం పట్ల వారికున్న ఆశయాలను సాకారం చేసే దిశగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని మోడీ పేర్కొన్నారు.

రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్, బంకిం చంద్ర ఛటర్జీ, రవీంద్రనాథ్ ఠాగూర్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, ఖుదీరామ్ బోస్, శ్యామా ప్రసాద్ ముఖర్జీ వంటి మహనీయులందరూ కలలు కన్న ఆ బెంగాల్‌ను బీజేపీ ప్రభుత్వం నిర్మిస్తుంది, పునర్నిర్మిస్తుంది అని ఆయన అన్నారు.

**టిఎంసిపై విమర్శల్లో రైతుల ఆత్మహత్యల ప్రస్తావన**

తన ప్రసంగం సందర్భంగా, వ్యవసాయ సంబంధిత అంశాలపై ప్రధానమంత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లోని చంద్రకోనలో ఒక బంగాళాదుంప రైతు ఆత్మహత్యకు పాల్పడ్డారని, టిఎంసి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమని ఆయన పేర్కొన్నారు.

## పానిక్ బుకింగ్ వద్దు



**మొదటి పేజీ తరువాయి**

మంత్రిత్వ శాఖ ప్రకారం, రిటైల్ అవుట్‌లెట్లలో ఇంధన కొరత ఉన్నట్లు ఎటువంటి నివేదికలు లేవని, దేశవ్యాప్తంగా తగినంత పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. భారతదేశం తన అవసరాలను తీర్చడానికి దేశీయంగా తగినంత పెట్రోల్, డీజిల్‌ను ఉత్పత్తి చేస్తోందని, కనుక, అదనపు దిగుమతుల అవసరం తక్షణం లేదని ఆమె తెలిపారు.వాణిజ్య వినియోగదారులు పిఎన్‌జి కనెక్షన్ల తీసుకోవాలిఎల్‌పిజి సరఫరాలపై ఒత్తిడిని తగ్గించడానికి, అంతరాయాలను ఎదుర్కొంటున్న వాణిజ్య వినియోగదారులు పైపుల ద్వారా వచ్చే సహజ వాయువు కనెక్షన్లకు మారాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ విషయంలో, గెయిల్ వివిధ నగర గ్యాస్ పంపిణీ ఆపరేటర్లతో చర్చలు జరిపింది. సాధ్యమైన చోట పిఎన్‌జి కనెక్షన్ల విస్తరణను వేగవంతం చేయాలని వారిని కోరింది. ఆందోళనలను రేకెత్తిస్తున్న హోర్ముజ్ : ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఎల్‌పిజి కొనుగోలుదారు భారతదేశం. దాని షిప్‌మెంట్‌లలో దాదాపు 90 శాతం వ్యూహాత్మకంగా కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా రవాణా అవుతాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న వివాదం షిప్పింగ్ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడంతో కీలకమైన సముద్ర కారిడార్ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది.పాక్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య ప్రత్యక్ష దాడులుపొరుగు దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ బహిరంగ ఘర్షణలో ఉన్నాయి.ఆఫ్ఘనిస్తాన్ ఉగ్రవాద సంస్థలను ముఖ్యంగా తెహ్రిక్ఇతాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి) ఆఫ్ఘన్ భూభాగం నుండి పనిచేయడానికి, పాకిస్తాన్‌లో దాడులు చేయడానికి కాబూల్‌లోని ప్రభుత్వం అనుమతిస్తోందని పాకిస్తాన్ పదే పదే ఆరోపిస్తోంది. కాగా, కాబూల్ ఈ ఆరోపణలను నిరంతరం ఖండిస్తూ వస్తోంది. ఈ వైమానిక దాడుల ఫలితంగా ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతీకార దాడులను ప్రారంభించింది. దీనితో రెండు దేశాల మధ్య ఉమ్మడి సరిహద్దులో రోజువారీ ఘర్షణలు, డ్రోన్ దాడులు, సీమాంతర కాల్పులు, దాడులు జరిగాయి. అప్పటి నుండి, వివాదం మరింత తీవ్రమైంది. సీమాంతర దాడులకు కారణమైన ఉగ్రవాద గ్రూపులకు ఆశ్రయం కల్పిస్తున్నారంటూ ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నాయి. వైమానిక దాడులను తిరిగి ప్రారంభించిన పాక్ఈ వారం ప్రారంభంలో, ఇస్లామాబాద్ కాబూల్‌పై తన వైమానిక దాడులను ముమ్మరం చేసింది. సరిహద్దు వెంట అనేక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుంది. ఆఫ్ఘన్ తాలిబాన్, తెహ్రిక్ఇతాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి)తో ముడిపడి ఉన్న అధిక విలువ గల వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్లు ఉన్నాయని పాకిస్తాన్ నిఘా వర్గాలు తెలిపాయి. ఈ దాడులను తీవ్రంగా తీసుకున్న తాలిబన్ వాటికి సమాధానం చెప్పితీరతామని ప్రకటించింది.స్థానిక వార్తలు, నిఘా వర్గాల ప్రకారం, పాకిస్తాన్ వైమానిక దళం (పిఎఎఫ్) యుద్ధ విమానాలు సమన్వయంతో దాడులు నిర్వహించాయి. కాందహార్ విమానాశ్రయం, పాక్తియా ప్రావిన్స్‌లోని సైనిక స్థావరాలు, కాబూల్‌లోని ప్రదేశాలతో సహా ఆఫ్ఘనిస్తాన్ వ్యాప్తంగా అనేక కీలక ప్రదేశాలను పిఎఎఫ్ యుద్ధ విమానాలు లక్ష్యంగా చేసుకున్నాయి.ఈ దాడులు పాక్ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులో తీవ్రమవుతున్న సంక్షోభాన్ని పట్టి చూపుతున్నాయి. ఎందుకంటే, ఇది చాలా కాలంగా ఉగ్రవాద కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న అస్థిర ప్రాంతం.

## పాక్, ఆఫ్ఘన్‌స్తాన్ మధ్య ప్రత్యక్ష దాడులు



**వుదయం డెస్క్, మార్చి 14 :**

పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్రమయ్యాయి. గత 48 గంటల్లో పాకిస్తాన్ నుండి ఆఫ్ఘనిస్తాన్‌లోని కునార్ ప్రావిన్స్‌పైకి 270కి పైగా రాకెట్లు, ఫిరంగి గుండ్లు ప్రయోగించినట్టు పాక్‌లో గల తమ విశ్వసనీయ వర్గాల తెలిపినట్టు ఒక జాతీయ ఛానెల్ పేర్కొంది.

కునార్ సమాచార, సాంస్కృతిక శాఖ సమాచార సంచాలకుడు జియావుర్రహ్మాన్ స్పిన్ ఘర్, ఈ దాడులు ప్రావిన్సులోని పలు ప్రాంతాలపై ప్రభావం చూపాయని అంగీకరించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని పేర్కొన్నారు.

**ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న ఘర్షణలు**

ఫిబ్రవరి 21న కాబూల్‌పై వైమానిక దాడులు నిర్వహించి, తాలిబాన్‌తో సంబంధం ఉన్న శిబిరాలను ఇస్లామాబాద్ లక్ష్యంగా చేసుకున్నప్పటి నుండి, పొరుగు దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ బహిరంగ ఘర్షణలో ఉన్నాయి.

ఆఫ్ఘనిస్తాన్ ఉగ్రవాద సంస్థలను ముఖ్యంగా తెహ్రిక్ఇతాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి) ఆఫ్ఘన్ భూభాగం నుండి పనిచేయడానికి, పాకిస్తాన్‌లో దాడులు చేయడానికి కాబూల్‌లోని ప్రభుత్వం అనుమతిస్తోందని పాకిస్తాన్ పదే పదే ఆరోపిస్తోంది. కాగా, కాబూల్ ఈ ఆరోపణలను నిరంతరం ఖండిస్తూ వస్తోంది.

ఈ వైమానిక దాడుల ఫలితంగా ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతీకార దాడులను ప్రారంభించింది. దీనితో రెండు దేశాల మధ్య ఉమ్మడి సరిహద్దులో రోజువారీ ఘర్షణలు, డ్రోన్ దాడులు, సీమాంతర కాల్పులు, దాడులు జరిగాయి.

అప్పటి నుండి, వివాదం మరింత తీవ్రమైంది. సీమాంతర దాడులకు కారణమైన ఉగ్రవాద గ్రూపులకు ఆశ్రయం కల్పిస్తున్నారంటూ ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నాయి.

**వైమానిక దాడులను తిరిగి ప్రారంభించిన పాక్**

ఈ వారం ప్రారంభంలో, ఇస్లామాబాద్ కాబూల్‌పై తన వైమానిక దాడులను ముమ్మరం చేసింది. సరిహద్దు వెంట అనేక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుంది. ఆఫ్ఘన్ తాలిబాన్, తెహ్రిక్ఇతాలిబాన్ పాకిస్తాన్ (టిటిపి)తో ముడిపడి ఉన్న అధిక విలువ గల వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్లు ఉన్నాయని పాకిస్తాన్ నిఘా వర్గాలు తెలిపాయి.

ఈ దాడులను తీవ్రంగా తీసుకున్న తాలిబన్ వాటికి సమాధానం చెప్పితీరతామని ప్రకటించింది.

స్థానిక వార్తలు, నిఘా వర్గాల ప్రకారం, పాకిస్తాన్ వైమానిక దళం (పిఎఎఫ్) యుద్ధ విమానాలు సమన్వయంతో దాడులు నిర్వహించాయి. కాందహార్ విమానాశ్రయం, పాక్తియా ప్రావిన్స్‌లోని సైనిక స్థావరాలు, కాబూల్‌లోని ప్రదేశాలతో సహా ఆఫ్ఘనిస్తాన్ వ్యాప్తంగా అనేక కీలక ప్రదేశాలను పిఎఎఫ్ యుద్ధ విమానాలు లక్ష్యంగా చేసుకున్నాయి.

ఈ దాడులు పాక్ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులో తీవ్రమవుతున్న సంక్షోభాన్ని పట్టి చూపుతున్నాయి. ఎందుకంటే, ఇది చాలా కాలంగా ఉగ్రవాద కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న అస్థిర ప్రాంతం.

## తీవ్రం అవుతున్న యుద్ధం



**వుదయం డెస్క్, మార్చి 14:**

ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ శనివారం 14వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో ఇరు పక్షాలూ సైనిక కార్యకలాపాలను తీవ్రతరం చేశాయి. యుద్ధం ఈ ప్రాంతంలో అంతరాయం కలిగిస్తూనే ఉంది. చమురు సరఫరాలు, షిప్పింగ్ మార్గాలు, అనేక దేశాలలో విస్తృత భద్రతా పరిస్థితిని ప్రభావితం చేసింది. పోరాటం తీవ్రతరం కావడంతో తెహ్రాన్‌లో బహుళ పేలుళ్లు సంభవించాయని ఇరాన్ మీడియా పేర్కొంది. ఐక్యరాజ్య సమితిలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ ప్రకారం, ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో సుప్రీం నాయకుడు అయతోల్లా అలీ ఖమేనీ, అగ్రశ్రేణి ఇరాన్ అధికారులతో సహా 1,300 మందికి పైగా మరణించారు.

జనావాస ప్రాంతాలను, కీలకమైన పౌర మౌలిక సదుపాయాలను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుని అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేస్తున్నాయని ని ఇరావానీ ఆరోపించారు.

అమెరికాకు చెందిన హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ న్యూస్ ఏజెన్సీ మృతుల సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండవచ్చని హెచ్చరించింది. పౌరులు, సైనిక సిబ్బందితో సహా కనీసం 1,858 మంది మరణించారని అంచనా వేసింది.

ఇలా ఉండగా, ఇరాన్ మద్దతుగల హిజ్బుల్లా సమూహం ఇజ్రాయెల్‌పై దాడులు ప్రారంభించినప్పటి నుండి, లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కనీసం 773 మంది మరణించినట్లు ఆ దేశ ప్రజారోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

## మొజ్తాబా ఆచూకీ చెప్తే 10 మిలియన్ డాలర్లు



**వుదయం డెస్క్ , మార్చి 14:**

ఇరాన్ సుప్రీం లీడర్‌గా నియమితులైన మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కోసం అమెరికా భారీ ఆఫర్ ప్రకటించింది. ఆయన ఎక్కడున్నారన్న సమాచారం చెప్పే వారికి 10 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.93 కోట్లు) ఇస్తామని పేర్కొంది. ఎక్స్‌లో యూఎస్ విదేశాంగ శాఖ ఈ మేరకు ప్రకటన చేసింది.

సుప్రీం నేత ఖమేనీ తో పాటు, ఆయన కార్యాలయ డిప్యూటి చీఫ్ అలీ అస్గర్ హెజాజీ, ఇరాన్ భద్రతాధికారి అలీ లారిజాని సహా పలువురి పేర్లను యూఎస్ విదేశాంగశాఖ ప్రస్తావించింది. వీరు ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్నారని ఆరోపించింది. వీరికి సంబంధించిన సమాచారం ఉంటే ఎన్‌క్రిప్టెడ్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ లేదా టోర్ నెట్‌వర్క్ ద్వారా తెలియజేయాలని పేర్కొంది. ఇందుకు గాను తగిన బహుమతి అందిస్తామని తెలిపింది. సమాచారం అందించిన వారికి పునరావాసం కల్పించనున్నట్లు కూడా వెల్లడించింది. ఇక, అమెరికా ఇజ్రాయెల్ తొలిరోజు జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆయన వారసుడిగా మొజ్తాబా ఎన్నికయ్యారు. యుద్ధం నేపథ్యంలో మొజ్తాబా ఇప్పటివరకు బహిరంగంగా కనిపించలేదు. ఆయన ఎక్కడున్నారనే విషయంపై స్పష్టత లేదు.

## కాపీరైట్ రక్షణకు చర్యలు

### డిజిటల్ వేదికలపై ప్రసార భారతి నిరంతర పర్యవేక్షణ

**న్యూఢిల్లీ, మార్చి 14 (వుదయం) :**




ప్రసార భారతి స్వయంగా రూపొందించిన లేదా సిద్ధం చేయించిన కంటెంట్‌పై పూర్తి కాపీరైట్ హక్కులను కలిగి ఉంటుంది. మీడియా ప్రొడక్షన్ సంస్థల ద్వారా కాపీరైట్ ఉల్లంఘనలకు సంబంధించి ఇటీవల ఎటువంటి కేసులు నమోదవ్వలేదు. అయితే సోషల్ మీడియా వంటి మధ్యంతర వేదికల్లో వ్యక్తిగత వినియోగదారులు చేసే కాపీరైట్ ఉల్లంఘనలను ప్రసార భారతి నిరంతరం పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకుంటోంది. ప్రొడక్షన్ పనులను ఇతరులకు సబ్‌కాంట్రాక్టుకు ఇచ్చిన సందర్భాలేవీ ప్రసార భారతి దృష్టికి రాలేదు. ముందు జాగ్రత్తగా ప్రొడక్షన్ సంస్థలతో కుదుర్చుకునే ఒప్పందాల్లోనే సబ్‌కాంట్రాక్టును పరిమితం చేసే నిబంధనలను చేర్చింది. దూరదర్శన్ కింద ప్రారంభించిన 'క్రియేటర్స్ కార్నర్' కార్యక్రమం ద్వారా కంటెంట్ క్రియేటర్లను ప్రజా ప్రసార సంస్థ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా సామాజికంగా ఉపయోగపడే అంశాలను, దేశ సాంస్కృతిక వైభవం, సంప్రదాయాలను ప్రతిబింబించే కంటెంట్‌ను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని ప్రధాన ఉద్దేశం. "క్రియేటర్స్ కార్నర్"కింద ఎంపిక కావాలంటే కంటెంట్ నాణ్యత బాగుండాలి. ప్రసార భారతి ప్రోగ్రామ్, అడ్వర్టైజింగ్ కోడ్‌లతో పాటు అన్ని చట్టాలకు అనుగుణంగా ఉండాలి. కంటెంట్ సృష్టికర్తలకు కనీసం ఒక ప్రధాన సోషల్ మీడియా వేదికలపై తగినంత ఫాలోయింగ్ ఉండాలి. ఎంపికైన కంటెంట్‌కు నిడివి ఆధారంగా ప్రసార భారతి నిర్ణయించిన రేట్ల ప్రకారం పారితోషికం చెల్లిస్తారు. ఈ సమాచారాన్ని రాజ్యసభలో తిరుచ్చి శివ అడిగిన ప్రశ్నకు సమాధానంగా సమాచార, ప్రసార, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ లిఖితపూర్వక సమాధానంలో అందించారు.

## పశ్చిమాసియాలో 10 వేల అమెరికా డ్రోన్లు

**న్యూఢిల్లీ, మార్చి 14 (వుదయం) :**

అమెరికాఇజ్రాయెల్‌లు ఇరాన్‌పై దాడులను రోజురోజుకు ఉద్ధృతం చేస్తున్నాయి. డ్రోన్లు, క్షిపణులను భారీస్థాయిలో వినియోగిస్తున్నాయి. ఈ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికా 10 వేల డ్రోన్లను పశ్చిమాసియాలో మోహరించినట్లు బ్లూమ్‌బర్గ్ కథనం వెల్లడించింది. 'మెరోప్స్' ఇంటర్‌సెప్టర్ డ్రోన్ కృత్రిమ మేధ సాంకేతికతతో పనిచేస్తుంది. శత్రు డ్రోన్‌లను వేటాడి నాశనం చేసే సామర్థ్యం ఉంది. గూగుల్ మాజీ సీఈఓ ఎరిక్ ష్మిత్ నేతృత్వంలోని ఓ రక్షణ ఉత్పత్తుల సంస్థ.. 'ప్రాజెక్ట్ ఈగల్'లో భాగంగా మెరోప్స్ డ్రోన్లను అభివృద్ధి చేసింది. 2024లో ఉక్రెయిన్ యుద్ధంలో వీటిని భారీ స్థాయిలో వినియోగించారు. అటువైపు ఇరాన్ అభివృద్ధి చేసిన షాహెద్ డ్రోన్లను రష్యా వినియోగించగా.. వాటిని మెరోప్స్ డ్రోన్లు సమర్థవంతంగా కూల్చివేసినట్లు అమెరికా రక్షణశాఖ అధికారులు పేర్కొన్నారు. తాజా యుద్ధంలోనూ ఇరాన్ షాహెద్ డ్రోన్లను ప్రయోగిస్తోంది. వీటిని అడ్డుకునేందుకు అమెరికా భారీ సంఖ్యలో మెరోప్స్ డ్రోన్‌లను మోహరిస్తున్నట్లు తెలుస్తోంది.

## నకిలీ ఎరువుల తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు

**న్యూఢిల్లీ, మార్చి 14 (వుదయం) :**



దేశంలోని రైతులకు నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చూడడానికి, నకిలీ ఎరువుల తయారీ, విక్రయాలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటోంది. లోక్‌సభలో దీనికి సంబంధించి అడిగిన ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి శ్రీమతి అనుప్రియ పటేల్ కీలక సమాచారం అందించారు. నిత్యావసర సరకుల చట్టం 1955 కింద ఉండే ఎరువుల (అకర్బన, కర్బన లేదా మిశ్రమ) నియంత్రణ ఉత్తర్వు 1985 ప్రకారం నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా లేని ఎరువుల తయారీ లేదా విక్రయాలను ఖచ్చితంగా నిషేధించినట్లు ఆమె తెలిపారు. ఈ నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని ఆమె స్పష్టం చేశారు. ఇందులో భాగంగా లైసెన్సుల రద్దు లేదా నిలిపివేతతో పాటు నిత్యావసర సరకుల చట్టం కింద శిక్షార్హమైన చర్యలు కూడా ఉంటాయి. ఈ చట్టం ప్రకారం నేరస్థులకు మూడు నెలల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని ఆమె వివరించారు.

**దేశవ్యాప్తంగా దాడులు, లైసెన్సుల నిలిపివేత**

నల్లబజారు క్రయవిక్రయాలు, అక్రమ నిల్వలు, నాణ్యత లేని ఎరువులు, ఎరువుల మళ్లింపు వంటి ఉల్లంఘనలపై రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలను కేంద్ర ప్రభుత్వం ప్రతి వారం పర్యవేక్షిస్తుంది. 2025 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 4,30,541 దాడులు జరిగాయి. వీటి ఫలితంగా 15,544 షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. 6,620 లైసెన్సులు నిలిపివేయడం లేదా రద్దు చేశారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై 794 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.

రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందిన సమాచారం ప్రకారం గత ఐదేళ్లలో నకిలీ రసాయన ఎరువుల తయారీలో ఎటువంటి ఫ్యాక్టరీలు లేదా కంపెనీలు పాల్గొన్నట్లు సంఘటనలను మెజారిటీ రాష్ట్రాలు నివేదించలేదు. అయితే కొన్ని రాష్ట్రాలు వ్యక్తులు లేదా విక్రేతలపై ఇటువంటి కేసులు నమోదైనట్లు పేర్కొంటూ తీసుకున్న చర్యలను వివరించాయి. గత ఐదేళ్లలో ఛత్తీస్‌గఢ్ రెండు, హర్యానా నాలుగు, కర్ణాటక 15 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశాయి. ఇదే కాలంలో మధ్యప్రదేశ్ 16 నకిలీ ఎరువుల కేసులను నివేదించి 14 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసింది. మహారాష్ట్ర నకిలీ ఎరువుల తయారీకి పాల్పడిన 19 తయారీదారులపై కేసులు నమోదు చేసింది. ఒడిశా మూడు కేసులు నివేదించింది. అనుమానాస్పద ఎరువుల తయారీకి పాల్పడిన 42 మందిపై రాజస్థాన్ చర్యలు తీసుకుంది. ఉత్తరప్రదేశ్ 36 కేసులను నివేదించింది.

దీనితో పాటు నిత్యావసర సరకుల చట్టం 1955 కింద ఎరువులను ఒక 'నిత్యావసరం'గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఎటువంటి ట్యాగింగ్ లేదా బలవంతపు విక్రయాలనైనా అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన అధికారాలను ఇచ్చింది. అయినప్పటికీ సబ్సిడీ ఎరువులతో పాటు ఇతర ఉత్పత్తులను కలిపి విక్రయించే (ట్యాగింగ్) పద్ధతిని నిరుత్సాహపరచాలని ఎరువుల కంపెనీలు, రాష్ట్ర ప్రభుత్వాలకు క్రమ తప్పకుండా ఎరువుల విభాగం (డీఓఎఫ్) ఆదేశాలు జారీ చేస్తోంది.

## గ్లోబల్ విలేజ్ మూసివేత

**వుదయం డెస్క్, మార్చి 14 :**



దుబాయ్‌లోని ప్రసిద్ధ సాంస్కృతిక ఆకర్షణ గ్లోబల్ విలేజ్ ఈ సంవత్సరం దాని సాంప్రదాయ ఈద్ అల్ ఫితర్ బాణసంచా వేడుకలను నిర్వహించడం లేదని ప్రకటించింది. అధికారులు ప్రకటించిన ముందు జాగ్రత్త భద్రతా చర్యల మధ్య తదుపరి నోటీసు వచ్చే వరకు దానిని మూసివేశారు.

ఈద్ సెలవులకు కొద్ది రోజుల ముందు ఈ ప్రకటన రావడంతో, రంజాన్ నెల ముగింపు సందర్భంగా అద్భుతమైన బాణసంచా ప్రదర్శనల కోసం సాధారణంగా వేదిక వద్ద గుమిగూడే చాలామంది నగరవాసులు, పర్యాటకులు నిరాశ చెందారు. విస్తృత భద్రతా ఏర్పాట్లలో భాగంగా దేశవ్యాప్తంగా బాణసంచా, డ్రోన్ ప్రదర్శనలను పరిమితం చేయాలన్నప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

దుబాయ్‌లో అత్యధికంగా పర్యాటకులు సందర్శించే కాలానుగుణ ఆకర్షణలలో ఒకటైన గ్లోబల్ విలేజ్ రెండు వారాలకు పైగా మూసివేశారు. అధికారులు మారుతున్న ప్రాంతీయ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నందున తదుపరి నోటీసు వచ్చే వరకు మూసే వుంటుంది.






న్యాయ వ్యవస్థలో అవినీతి అనే అంశంపై ఎనిమిదవ తరగతి పాఠ్యపుస్తకంలోని ఒక అధ్యాయం విషయంలో సుప్రీంకోర్టు చేసిన తాజా ఆదేశాలు న్యాయ ఆధిపత్య అతి అనవచ్చు. శాసన వ్యవస్థ, కార్య నిర్వాహక విభాగం, న్యాయ పాలన అనే మూడూ చట్ట ప్రకారం సమాన స్థాయిలో పనిచేయాలి. తనిఖీకి అందుబాటులో ఉండాలి. ఆ అధ్యాయాన్ని నిషేధిస్తూ న్యాయ వ్యవస్థ తీసుకున్న మొదటి నిర్ణయం అర్థం చేసుకోదగినదే. కానీ, విషయం అక్కడితో ముగిసిపోలేదు. దానిని ఇంకా ముందుకు తోశారు. సామాజిక మాధ్యమంలో ఎవరైనా విమర్శిస్తే చర్య తీసుకుంటుంది అని హెచ్చరించారు. ఎన్ సి ఇ ఆర్ టీ క్షమాపణ చెప్పింది. ఐనప్పటికీ దానిని శిక్షించే చర్యలు కొనసాగుతున్నాయి. రాజకీయ నాయకులు, పోలీసులు, అధికార వర్గంపై వచ్చే అవినీతి ఆరోపణలను దర్యాప్తు చేయడం మామూలే. న్యాయ వ్యవస్థ ఇందుకు భిన్నం కాకూడదు. కానీ, న్యాయ వ్యవస్థలో అవినీతి గురించి బయట మాట్లాడుకుంటే అది బొత్తిగా సహించడం లేదు.

– ప్రియాంక చతుర్వేది, రాజ్యసభ సభ్యులు, శివసేన (యుబిటి)

## వే'మన'పద్యం

తామసించి చేయతగ దెట్టికార్యంబు
వేగిరింప నదియు విషమెయగును
పచ్చికాయదెచ్చి బడవేయ ఫలమౌనె?
విశ్వదాభిరామ! వినురవేమ



## సంపాదకీయం

# వంట గ్యాస్ సంక్షోభం!

ప్రజ్వరిల్లుతున్న పశ్చిమాసియా యుద్ధానికి ప్రపంచ మంతా గడగడలాడుతున్నది. ఆ బాంబులో, క్షిపణులో, డ్రోణులో వచ్చి తమ మీద పడతాయని కాదు. యుద్ధం సృష్టిస్తున్న నాగారక భయోత్పాత వాతావరణం మనిషిలోని భయంతో బాటు స్వార్థం కూడా పడగ విప్పేలా చేస్తున్నది. హోర్ముజ్ జల సంధి వద్ద చమురు నౌకలు ఆగిపోవడం సంక్షోభాన్ని తీవ్రతరం చేసింది. గల్ఫ్ నుంచి ఆయిల్, గ్యాస్ సరఫ రాలకు అంతరాయం కలుగుతున్నదనే సమాచార మే దేశంలోని వీటి వినియోగదార్లపై పిడుగుపాటు అయింది.కొరత వార్తలే అక్రమ నిల్వలకు దారి తీశాయి. చేతిలో పైసలున్నవారు అవసరానికి మించి కొనుగోలుచేసి నిల్వ చేసుకుంటున్నారు. లేనివారు వంటగదులు మండే మార్గాలు తెలియక తలలు పట్టుకుంటున్నారు. కొందరు బ్లాక్ లో కొనుగోలు చేస్తున్నారు. వాణిజ్య స్థాయి సిలిండర్ల విడుదలను ప్రభుత్వం మానుకోవడంతో ఈ సంక్షోభం బాగా ముదిరింది. హైదరాబాద్ వంటి నగరాల్లో హోటళ్ళు రెస్టారెంట్లు వీధి బళ్ళలో ఆహార తయారీ అడుగంటి పోతున్నది.దోశ, పూరీ వంటి పదార్థాలు హోటళ్ల నుంచి మాయమౌతున్నాయి.వాణిజ్య స్థాయి గ్యాస్ సరఫరాను పునరుద్ధరించాలని హోటళ్ళ యజ మానులు డిమాండ్ చేస్తున్నాయి. ఇటువంటి సమయం లో దొంగ నిల్వలపై, భయోత్పాత బుకింగ్ ల పై దృష్టి పెట్టవలసిన సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారనే ప్రశ్న తలెత్తుతుంది. వంటగ్యాస్ సిలిండర్ నిల్వలు అడు గంటినట్టు తమకు సమాచారం లేదని కేంద్రం చెబుతు న్నది. అయితే భయోత్పాత బుకింగ్ పెరిగిపోయిందని ఒక్క రోజులోనే అనేక మిలియన్ల సంఖ్యలో గ్యాస్ పానిక్ బుకింగ్ అధికమైపోయిందని కేంద్ర సహజవాయు మంత్రిత్వ శాఖ ప్రతినిధి ప్రకటించారు.అసలు సమస్య ఇదే.హోర్ముజ్ జల మార్గంలో గ్యాస్ సరఫరాలు తగ్గు ముఖం పట్టిన పిమ్మట కేంద్రం 1955 నాటి అత్యవసర సరకుల చట్టాన్ని అమల్లోకి తెచ్చింది.అలాగే ఢిల్లీ, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో వాణిజ్య సిలిండర్ల సరఫరాను నిలిపివేసింది. ఇదే, పరిస్థితి తీవ్రతకు మూలం. కొరత ఉన్నది, దాని బాధ ఉంది. సరైన వ్యూహమే కొరవడింది. ఒక పద్ధతి ప్రకారం ప్రజల్లోని భయాలను తొలగించాలి. ఈ పరిస్థితుల్లో ప్రజలు కట్టెల పొయ్యిల వైపు కరెంటు స్టవ్ ల వైపు మళ్లుతున్నారు.నాగరక జీవన విధానం వెనక్కి తిరగలేని స్థాయికి వెళ్ళిపోతే ఆ కాస్త అరణ్యావాసం కూడా అత్యంత ప్రయాస కూడినది అవుతుంది. కొరతల నేపథ్యంలో ప్రియమైపోయిన సరఫ రాలను అందుకోవడానికి అధిక వ్యయానికి పాల్పడ కుండా కొద్ది కాలం పాటు మన సంప్రదాయ వంట చెరకు వైపు మళ్లడంలో తప్పు లేదు. అయితే ఆ పొగతో మహిళలు మళ్ళీ నానా బాధలు పడవలసివస్తుంది. ఏమైన ప్పటికీ ఈ సంక్షోభం త్వరగా ముగిసిపోతుందని ఎదురు చూద్దాము.

## రచనలు పంపండి



వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసా లను, సంపాదక లేఖలను పంపించవల సిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad – 500020

# పార్లమెంట్ పట్ల ప్రభుత్వం అసహనం

స్వతంత్ర భారత చరిత్రలో గతంలో ఎన్నడూ జరగని రీతిలో స్పీకర్ ఓం బిర్లా వ్యవహరిస్తున్న తీరుపై అభిశంసను ప్రకటిస్తూ మొత్తం ప్రతిపక్షం ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై రెండు రోజులపాటు లోక్ సభలో జరిగిన చర్చ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల అధికార పక్షం అసహనాన్ని మరోసారి వెల్లడి చేసింది. గతంలో స్పీకర్ పై మూడు సార్లు అవిశ్వాస తీర్మానాలు చర్చకు వచ్చినా కేవలం నిబంధనలను అన్వయించడంలో భిన్నా భిప్రాయాలు గాని స్పీకర్ వ్యవహారాన్ని ప్రశ్నించే సందర్భం రాలేదు. పైగా, ఆ సమయాలలో నాటి ప్రధాన మంత్రులు, అధికార పార్టీని ప్రతిపక్షాలు దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేయలేదు. కానీ ఓం బిర్లా వ్యవహారంలో ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలు అన్ని ప్రభుత్వంలో లోపించిన పారదర్శకత, జవాబుదా రీతనం, కీలకమైన అంశాల ప్రస్తావన సభలో రాకుండా అడ్డుకో వడం చుట్టూ కేంద్రీకృతం అయ్యాయి. ఓ విధంగా ప్రభుత్వంపై అభిశంసన వ్యక్తం చేయడంగా భావించవచ్చు. అవిశ్వాస తీర్మానం తిరస్కరణకు గురవుతుందని తెలిసినప్పటికీ, స్పీకర్ ఓం బిర్లా నిష్పాక్షికత, విశ్వసనీయత గురించి ప్రతిపక్షం తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తగలిగింది. చర్చలో పాల్గొన్న సభ్యులందరూ ఓం బిర్లా జోక్యాలను, ఆయన అధికార పక్షానికి మద్దతు పలికే వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఇవి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చిక్కుల్లో పడే కీలకమైన అంశాలపై చర్చలను అనుమతించకపోవడం, ప్రతిపక్ష సభ్యులు మాట్లాడటానికి తగినంత సమయం ఇవ్వకపోవడం, వారి మైక్రోఫోన్‌లను ఆపివేయడం, నిరసన తెలుపుతున్న సభ్యులను సామూహికంగా సస్పెండ్ చేయడం వంటి అంశాలను ప్రస్తావిం చారు. 12 సంవత్సరాలకు పైగా డిప్యూటీ స్పీకర్‌ను నియమించక పోవడంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రతిపక్షం తీవ్రంగా విమర్శిం చింది. డిప్యూటీ స్పీకర్ లేనందున, ఓం బిర్లా స్వయంగా ఏర్పాటు చేసిన ప్యానెల్ సభ్యులు ఆయనకు వ్యతిరేకంగా తీర్మానానికి సంబంధించిన చర్చలను నిర్వహించారు. ఇది సరైన చర్య కాదని ప్రతిపక్షం ఎత్తి చూపినప్పటికీ, పాలక పక్షం దానిని సరిదిద్దడానికి ప్రయత్నించకపోవడం గమనార్హం. అయితే, ప్రతిపక్షాలు లేవనె త్తిన ఏ ఒక్క అంశానికి కూడా ప్రభుత్వ పక్షం నుండి స్పందన కని పించలేదు. మొత్తం చర్చను పక్కదోవ పట్టించేందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యవహారంపై అవిశ్వాస తీర్మానం అన్నట్లుగా మాట్లాడారు. స్పీకర్‌పై వచ్చిన తీవ్రమైన ఆరోపణలకు ప్రతిస్పం దించడానికి బదులుగా, పాలక పక్షం చర్చలో సింహభాగాన్ని ప్రతిపక్షం, ప్రతిపక్ష నాయకుడిపై దాడి చేయడానికి ఉపయోగిం చింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ప్రతిపక్షం లక్ష్యంగా విమర్శలు చేశారు. పైగా, ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ కన్నా ప్రియాంక గాంధీ బాగా పనిచేస్తారని, ఆమె క్రమం తప్పకుండా సభకు హాజరుఅవుతున్నరని అంటూ కితాబు ఇస్తూ ఆమెను ప్రతిపక్ష నాయకురాలిగా ఎన్నుకోమని మంత్రి కిరణ్ రిజిజు సలహా కూడా ఇచ్చారు. పలువురు బిజెపి సభ్యులు రాహుల్ గాంధీ పార్లమెంట్ సమావేశాల సమయంలో విదేశీ పర్యటనలు జరుపుతూ ఉంటారని అంటూ ప్రస్తావించారు. చివరకు హోంమంత్రి అమిత్ షా సహితం ఆయనను దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేశారు. కానీ, గతంలోని స్పీకర్ల మాదిరిగా ఓం బిర్లా ఎందుకు కీలక అంశాలను చర్చకు రానీయకుండా వ్యవహరిస్తున్నారో మాత్రం సమాధానం చెప్పలేదు. అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో గురువారం సభకు హారాజైన ఓం బిర్లా పరోక్షంగా తన ప్రవర్తనను సమర్థించుకుంటూ అదేవిధంగా కొనసాగుతాను అనే సంకేతాన్ని స్పష్టంగా ఇచ్చారు. గత 40 ఏళ్లలో మొదటిసారిగా అవిశ్వాస తీర్మానం స్పీకర్ పై చర్చకు వచ్చిన కీలకమైన సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ సభలో లేకపోవడం గమనార్హం. ఆయన కేరళ, తమిళనాడులలో రాబోయే ఎన్నికలకు సన్నాహాలుగా బహిరంగసభలలో ప్రసంగిస్తూ ఉండిపోయారు. దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే ఏ ఒక్క కీలకమైన అంశం గురించి ప్రధాని మోదీ నేరుగా పార్లమెంట్ లో ప్రస్తావించిన సందర్భం ఇటీవల కాలంలో లేక పోవడం గమనార్హం. చివరకు భారత్– అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారు అయిందనే విషయం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో చేసిన ప్రకటన ద్వారానే దేశ ప్రజలకు, చివరకు మంత్రులకు కూడా తెలిసింది. పార్లమెంట్ సమావేశంలో ఉన్నప్పుడు ఇటువంటి కీలక అంశాలను ముందుగా సభలో ప్రకటించే సంప్రదాయానికి తిలోదకాలి చ్చారు. గత 25 ఏళ్లుగా ప్రధాని మోదీ ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నారని అంటూ తరచూ హోంమంత్రి అమిత్ షా చెబుతూ ఉంటారు. ఈ సందర్భంగా ఒకసారి వరుసగా మూడు రోజులు కార్యకర్తలతో గడుపుతూ కాలకృత్యాలు కూడా తీర్చుకోలేదని చెప్పుకొచ్చారు. అంతగా విధి నిర్వహణాపట్ల అంకితభావం గల నేత పార్లమెంట్ సమావేశాలలో పాల్గొనడం పట్ల ఎందుకు అసహనంగా వ్యవహరిస్తున్నారు? అనే అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ లో కీలక అంశాలపై చర్చలు జరుగు తున్నప్పుడు ప్రధాని రాష్ట్రాలలో పర్యటిస్తూ రాజకీయ సభల్లో ప్రతి పక్షాలపై విమర్శలు గుప్పిస్తూ ప్రసంగాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఆయన విదేశీ పర్యటనలలో 85 శాతం పార్లమెంట్ సమావేశాల సమయంలోనే జరుగుతున్నాయని కాంగ్రెస్ ఓ వివరణాత్మక



ప్రకటన చేసింది. ఆ ప్రకటనను ప్రభుత్వం, బిజెపి నాయకులు ఎవ్వరూ ఖండించలేదు. ఇరాన్ సంక్షోభం సందర్భంగా భారతదేశ ఇంధన భద్రతపై ఒక ప్రకటన చేయడం, దేశ ప్రజలకు భరోసా ఇవ్వడంతో పాటు, భారత్ లో ఓ ఇత్సవంలో పాల్గొని తిరిగి వెడుతున్న ఇరాన్ నౌకను హిందూ మహాసముద్రంలో అమెరికా నావికాదళం ముంచివేయడంపై కనీసం విచారం కూడా వ్యక్తం చేయలేదు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఖరారు అయిందని ప్రకటించారు. కానీ ఆ తర్వాత ఎటువంటి కదలిక కనిపించడం లేదు. మధ్యంతర వాణిజ్య ఒప్పందం కోసం భారతదేశం 'ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం'కు అంగీకరించిన పరిస్థితులు, నిబంధన లను ప్రధానమంత్రి దేశానికి చెప్పే ప్రయత్నం చేయడం లేదు. భారతదేశం రాబోయే ఐదు సంవత్సరాలలో అమెరికా నుండి $500 బిలియన్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకోవడానికి ఎందుకు అంగీకరించింది? అమెరికన్లు చెప్పినట్లుగా, అమెరికా నుండి వచ్చే చాలా దిగుమతులపై సున్నా సుంకం విధించడానికి భారతదేశం ఎందుకు అంగీకరించింది? అమెరికా సుప్రీంకోర్టు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్ష సుంకాల విధానాన్ని చట్టవిరు ద్ధమని ప్రకటించిన తర్వాత ఒప్పందం స్థితి ఏమిటి? భారతదేశం భారత రైతుల ప్రయోజనాలను దెబ్బతీసిందా? ఈ అంశాలపై ప్రధాని దేశానికి భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉంది. పార్లమెంట్ లో స్వయంగా ఆయన ఈ విషయమై ఓ ప్రకటన చేయడం ప్రజాస్వామ్య సంప్రదాయం. ప్రతిపక్ష సభ్యులను కనీసం ఈ అంశాలను ప్రస్తావిం చేందుకు కూడా స్పీకర్ అనుమ తించడం లేదు. భారత పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఒకేసారి 100 మంది సభ్యులను సస్పెండ్ చేసిన రికార్డు ఓం బిర్లా సొంతం చేసుకున్నారు. వారి చేసిన పొరపాటు పార్లమెంట్ భద్రత గురించి చర్చించాలని కోరడమే. సభ గౌరవం, నిష్పాక్షికతను కాపాడటం కోసమే స్పీకర్‌ను పదవి నుండి తొలగించాలనే తీర్మానాన్ని ప్రతిపక్షాలు ప్రవేశపెట్టాయని ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రతిపక్ష సభ్యులు అందరూ స్పష్టం చేస్తూ వచ్చారు. సభ గౌరవం, నిష్పాక్షికతలకు భంగం వాటిల్లబోమని ప్రభుత్వం ప్రతిపక్షాలకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేయలేదు. కనీసం అవిశ్వాసం వీగిపోయిన తర్వాత అయినా ఓం బిర్లా అటువంటి భరోసా ఇచ్చి ఉంటె హుందాగా ఉండెడిది. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై యుద్ధం ప్రారం భించేందుకు కొద్ది గంటల ముందు ప్రధాని మోదీ ఇజ్రాయిల్ లో ఉన్నారు. టెల్ అవీవ్‌లో రెండు రోజుల ప్రధాని పర్యటన అర్ధాంత రంగా ఖరారు అయిన్నట్లు కనిపిస్తున్నది. గాజా, పాలస్తీనాలపై ఇజ్రాయెల్ చేసిన మారణహోమ దాడుల తర్వాత, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) బెంజమిన్ నెతన్యాహును యుద్ధ నేరస్థు డిగా ప్రకటించిన తర్వాత గత నాలుగేళ్లలో ఆ దేశంలో పర్యటిం చిన మూడవ దేశాధినేత మోదీ కావడం గమనార్హం. ఇజ్రాయెల్ పార్లమెంట్ అయిన నెస్సెట్ కేవలం మోదీ కోసం ఓ మెడల్ ను రూపొందించి బహుకరించినట్లు ఇజ్రాయెల్ మీడియాలో వచ్చిన వార్తలు స్పష్టం చేస్తున్నాయి. ఇటువంటి కీలక పర్యటనల గురించి పార్లమెంట్ కు నివేదించడం ఓ ప్రజాస్వామ్య దేశ అధినేతగా ఆయన బాధ్యత కాదా? రెండు రోజుల పర్యటనలో భారతదేశం ఇజ్రాయెల్‌తో సంతకం చేసినట్లు ప్రకటించిన 16 ఒప్పందాల వివరాలను కూడా తెలియచేయాలి గదా! ప్రధానమంత్రి తన విదేశీ సందర్శనల సమయంలో సంతకం చేసిన ఒప్పందాలకు ఇకపై క్యాబినెట్ ఆమోదం అవసరం లేదని క్యాబినెట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో ప్రధాని స్వయంగా ప్రకటన చేయాలని సభ్యులు ఆశించడం సహజమే. పైగా, ఇది చాలా అసాధారణమైన పరిస్థితి ఎందుకంటే మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, అంతర్జాతీయ ఒప్పందాలకు క్యాబినెట్ సమిష్టిగా బాధ్యత వహిస్తుంది. ప్రధాన మంత్రి క్యాబినెట్‌ను దాటవేయాలని ఎందుకు కోరుకుంటు న్నారు? భారత పార్లమెంటుకు దీని గురించి తెలుసుకోవడానికి అర్హత లేదా? సరిహద్దు వివాదాలు, లడఖ్‌లో దళాల మధ్య ఘర్షణల తరువాత కేంద్ర ప్రభుత్వం 2020లో టిక్‌టాక్‌తో సహా చైనీస్ యాప్‌లను నిషేధించింది. భారతదేశంలో చైనా పెట్టుబ డులు, ఎఫ్ డి ఐలను పరిమితం చేసింది. అప్పటి నుండి ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవడానికి, ఆంక్షలను సడలించడానికి ఏమి మారింది? ఈ నిర్ణయాన్ని ప్రేరేపించినది ఏమిటి? నిర్ణయం ఎవరి నుండి లేదా ఎక్కడి నుంచో ఒత్తిడిలో తీసుకోబడుతుందో పార్లమెంటు ఖచ్చితంగా తెలుసుకోవాలి. పార్లమెంట్ సవ్యంగా పనిచేయాలంటే స్పీకర్ సహకారం చాలా అవసరం. కానీ సభ్యుల హక్కులను కాపాడవలసిన స్పీకర్ అసలు చర్చలకు అవకాశం లేని పరిస్థితులకు కారణం అవుతున్నారని ఆరోపణలు ఎదుర్కో వడం భారత ప్రజాస్వామ్యంలో చీకటిరోజని చెప్పవచ్చు.



చలసాని నరేంద్ర
9849569050

# ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై చమురు ప్రభావం

ప్రస్తుతం కొనసాగుతున్న యునైటెడ్ స్టేట్స్– ఇజ్రాయెల్– ఇరాన్ సంఘర్షణ చమురు మార్కెట్లను మరొక సారి అస్థిరతలోకి నెట్టి, ఇంధనం, భౌగోళిక రాజకీయాలు ఎలా విడదీయరానివో నొక్కి చెబుతున్నాయి. ఈ క్రమంలో ఏ దేశం వద్ద ఎంత నిల్వలు ఉన్నాయో చూద్దాం

**వెనిజులా..** ప్రపంచ నిల్వల జాబితాలో వెనిజులా అగ్ర స్థానంలో ఉంది. ఈ దేశముడి చమురు నిల్వలు 303.22 బిలియన్ బ్యారెల్లని అంచనా. ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, దక్షిణ అమెరికాలోని దేశం ప్రపంచంలోనే అతిపెద్ద నిల్వలను కలిగి ఉంది. అనేక సంవత్సరాలుగా, అది రష్యాతో సన్నిహిత వ్యూహాత్మక సంబంధాలను కొనసాగించడంతో, ఆ దేశం సైనిక పరికరాలు, పెట్టుబడులను, దౌత్యపరమైన మద్దతును విస్తరించింది. అదే సమయంలో, అమెరికా ఆంక్షలు, రాజకీయ వ్యూహం ద్వారా ఒత్తిడిని పెంచడానికి ప్రయత్నిస్తూ, వెనిజులాను విస్తృత ఇంధనాన్ని పోరాటంలో కేంద్రంగా ఉంచింది.

**సౌదీ అరేబియా..** ఈ జాబితాలో 267.2 బిలియన్ బారెళ్లతో సౌదీ అరేబియా రెండవ స్థానంలో ఉంది. పశ్చిమాసియాలో అమెరికాకు బలమైన మిత్ర దేశంగా ఉన్న సౌదీ, ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాలను స్థిరీకరించడంలో లేదా కఠినతరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. దాని ముడి ఎగుమతుల్లో ఎక్కువ భాగం పాశ్చాత్య మార్కెట్లకు వెడుతుంది. ఇది అమెరి కాతో దాని దీర్ఘకాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది.

**ఇరాన్..** జాబితాలో మొదటి మూడింటిలో ఇరాన్ కనిపి స్తుంది. దాని దగ్గర ఉన్న నిల్వల అంచనా 157 నుంచి 158 మిలియన్ బారెళ్లు. అనేక దశాబ్దాలుగా ఇరాన్– యుఎస్ మధ్య సత్సంబంధాలు లేవు. అమెరికా ఆంక్ష లు, చమురు ఎగుమతుల చుట్టూ వారి వివాదం నెల కొని ఉంది. ఇటీవలి సంవత్సరాల్లో రష్యా, చైనాల తో తన సంబంధాలను ఇరాన్ బలోపేతం చేసుకుని, పాశ్చాత్య ఒత్తిడికి ప్రతిగా ఇంధన సహకారాన్ని ఏర్పా టు చేసుకుంది.

**కెనడా..** సుమారు 170 బిలియన్ బారెళ్లతో కెనడా కూడా ఈ జాబితాలో ప్రముఖంగా కనిపిస్తుంది. నాటో సభ్యదేశం, అమెరికాకు పొరుగు దేశమైన కెనడా, తన ముడి చమురులో అధిక భాగాన్ని దక్షిణంలో ఉన్న దేశాలకు పంపుతూ, తమ ద్వైపాక్షిక సంబంధాలకు ఇంధన వాణిజ్యాన్ని పునాదిగా చేసుకుంది.

**ఇరాక్..** ఇరాక్ వద్ద సుమారు 145.02 బిలియన్ బారెల్లు ఉన్నాయి. 2003లో దాడి తర్వాత అమెరికా ప్రభావం చెప్పుకోదగినంతగా పెరిగింది. అయితే, ఇటీవలి కాలంలో ఇరాక్ ఇంధన, రాజకీయ నేపథ్యం లోకి రష్యా, ఇరాన్ ప్రవేశించాయి. ఇది ప్రయోజనాల సంక్లిష్ట సమతుల్యతను ప్రతిబింబిస్తుంది.

**యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్..** యునైటెడ్ ఆరబ్ ఇమిరేట్స్ వద్ద 113 బిలియన్ బారెళ్లు ఉన్నాయి. అది అమెరికాకు కీలక వ్యూహాత్మక భాగస్వామిగా ఉంటూనే, అదే సమయంలో రష్యా, చైనాలతో ఇంధన సహకారాన్ని విస్తరించి, మరింత వైవిధ్యభరితమైన విదేశాంగ విధాన విధానాన్ని అవలంబిస్తోంది.

**కువైట్..** సుమారు 100 బిలియన్ బారెళ్లతో కువైట్ అమెరికాకు సన్నిహిత మిత్ర దేశంగా ఉంటోంది. గల్ఫ్ యుద్ధానంతరం కువైట్ భద్రతా నిర్మాణంలో యునైటె డ్ స్టేట్స్ ప్రధాన పాత్ర పోషించింది. ఇది దాని చమురు విధానాన్ని, ఎగుమతి వ్యూహాలను మలుస్తుంది.

**రష్యా..** దాదాపు 80 బారెళ్ల నిల్వలతో రష్యా ప్రపంచ ఇంధన రంగంలో ఒక శక్తివంతమైన దేశంగా కొనసా గుతోంది. నిల్వలకు ఆవల అది ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతిదారులలో ఒకటిగా ఉంది. ముఖ్యంగా పాశ్చాత్య శక్తులతో తన శత్రుత్వంలో ఇంధన సరఫరాలను ఒక భౌగోళిక రాజకీయ సాధనంగా తరచుగా వినియోగించుకుంది.

**యునైటెడ్ స్టేట్స్..** అమెరికా స్వయంగా 35 నుండి 50 బిలియన్ బ్యారెళ్ల మధ్య నిరూపిత నిల్వలను కలిగి ఉంది. టెక్సాస్, నార్త్ డకోటా, న్యూ మెక్సికో వంటి రాష్ట్రాలు దేశం ఉత్పత్తి సామర్థ్యానికి ప్రధాన ఆధారా లుగా నిలుస్తున్నాయి. అనేక మధ్యప్రాచ్య, లాటిన్ అమె రికన్ ఉత్పత్తిదారుల కంటే తన నిరూపిత నిల్వలు తక్కువగా ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తిదా రుగా అవతరించి, ప్రపంచ సరఫరా సమీకరణాలను పునః రూపకల్పన చేసింది.

**లిబ్యా..** మొదటి పదిలో లిబియా ఉంది. దాని మొత్తం నిల్వలు 48.36 బిలియన్ బ్యారెళ్లగా ఉంది. కొనసాగు తున్న అంతర్యుద్ధం దేశాన్ని విభజించింది. ప్రత్యర్థి వర్గాలు పోటీపడే అంతర్జాతీయ మద్దతుదారుల నుండి తోడ్పాటు పొందుతున్నాయి. ఇది చమురు మౌలిక సదుపాయాలను ఒక ఆస్తిగా, ఒక ముఖ్యమైన అంశంగా మార్చింది. నేడు చమురు వాహనాలు, పరి శ్రమలకు శక్తినిచ్చే వనరు కంటే చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది పొత్తులు, పోటీలను రూపొం దించే వ్యూహాత్మక ఆస్తిగా అవతరించింది. వెనిజులా, ఇరాన్ రష్యా వైపు మొగ్గు చూపుతుండగా, సౌదీ అరేబియా, యుఎఇ, కువైట్, కెనడా అమెరికాతో బలమైన పొత్తును కొనసాగిస్తున్నాయి.

# బహుజన రాజ్యాధికార మార్గదర్శి

నేడు 'బహుజన'అన్న పదం రాజకీయరంగం మీద విస్తృతంగా వినిపిస్తున్నది. ఈ బహుజన అన్న పదాన్ని మొట్టమొదటిసారిగా గౌతమబుద్ధుడు ఉప యోగించాడు.మెజారిటీ ప్రజలు అన్న అర్థంలో బుద్ధుడు ఈ పదాన్ని వాడాడు. ఆయన కాలంలో కూడా మెజారిటీగా ఉన్న ప్రజలు కష్టపడుతుంటే మిగిలిన వారు సర్వసుఖాలను అనుభవిస్తు న్నారు.ఈ పరిస్తితిలో మార్పు తేవడం కోసమే ఆయన తన రాజ్యాన్ని,రాజవైభోగాలను విడిచిపెట్టి



ప్రజలదారి పట్టాడు.ఈ దేశంలో మొట్టమొదటి అతిపెద్ద విప్లవానికి తెరలేపాడు.ఆనాటి అసమ తుల్య సమాజాన్ని బద్దలుకొట్టి వివక్షకు తావులేని సువర్ణయుగాన్ని తీసుకొచ్చాడు.అశోకునిలాంటి బౌద్ధమతం తీసుకున్న రాజులు ఆ మహదాశయం కోసం తీవ్రంగా శ్రమించారు. అయితే బుద్ధుని అనంతర కాలంలో పుష్యమిత్రశుంగుని ప్రతీఘా తుక విప్లవంలో భాగంగా పరిస్థితులు మళ్ళీ మొదటికి వచ్చాయి. బహుజనుల మీద బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని స్థిరీకరించటానికి అనేక ఆధ్యాత్మిక గ్రంథాలు బయలుదేరాయి.తరువాత చాలా కాలానికి బహుజనుల కోసం శివాజీ, సాహు మహరాజ్ లాంటివాళ్ళు నిలబడ్డారు. మహాత్మా పూలే బహుజన తాత్వికతను సామాజిక, రాజకీయ,సాంస్కృతిక రంగాల మీదుగా ఈ దేశ ప్రజలకు పరిచయం చేశాడు.అంబేద్కర్ ఈ మొత్తం చరిత్రను ఆకళింపు చేసుకొని అందరి వారసునిగా ముందుకు వచ్చాడు.రాజ్యాంగం ద్వారా బహుజ నులకు అన్నిరకాల హక్కులను సంక్రమింపజే శాడు. బహుజనులు రాజ్యాధికారం చేపట్టి తమజాతి బానిసత్వాన్ని తామే రద్దు చేసుకోవాలని కలగన్నాడు.కానీ ఆయన జీవితకాలంలో అది సాధ్యం కాలేదు. ఆయన కలను సాకారం చేయటం కోసం ముందుకువచ్చిన వాడే మాన్యవర్ కాన్షీరాం.రాజకీయరంగంలో అంబేద్కర్ గారికి సరియైన వారసుడు ఎవరైనా ఉన్నారా? అని అంటే అది కాన్షీరాం గారే.అంబేద్కర్ లాగా వ్యక్తిగత ప్రయోజనాలను విడనాడి జాతి ప్రయోజనాల కోసం అహరహం కృషి చేసిన మహానాయకుడు కాన్షీరాం. బుద్ధుని దగ్గర నుంచి అంబేద్కర్ దాకా సుదీర్ఘంగా జరిగిన పోరాటం బహుజనులను విముక్తి చేయటం కోసమే.ఆ సత్యాన్ని స్పష్టంగా గుర్తించాడు కాన్షీరాం.తరతరాలుగా జరుగుతున్న ఈ విముక్తి పోరాటాన్ని ఆయన అంబేద్కర్ ఆశించిన రాజ్యాధికార పోరాటంగా మార్చా లని భావించాడు. అందుకోసం అలనాటి గౌతమబుద్ధ నిలా,నేటి అంబేద్కర్ లా ఎంతటి త్యాగానికైనా సిద్ధ పడాలని నిర్ణయించుకున్నాడు.కుటుంబ బంధాల నుంచి దూరంగా ఉండాలని నిశ్చయించుకు న్నాడు.బృహత్తరమైన తన ఆశయం కోసం వివాహ బంధానికి కూడా దూరంగా ఉండాలనుకున్నాడు. ఆయన తన నిర్ణయం పట్ల ఎంత కఠినంగా ఉన్నాడంటే తన తండ్రి మరణవార్త తెలిసినా కడసారి చూపుకు సైతం వెళ్ళలేదు.ఈ దేశ ప్రజలను తన కుటుంబంగా భావించి సొంత కుటుంబాన్ని వదిలిపెట్టి పోరాటం చేసిన అనుపమ త్యాగశీలి కాన్షీరాం.ఈ దారిలో ఆయన ఎన్నో ఎదు రుదెబ్బలు తిన్నాడు.ఫలాలను మాత్రం బహుజను లకు పంచిపెట్టాడు.

ఆయన రాజకీయాలకంటే ముందు మేధావులైన ఉద్యోగులను బహుజన తాత్వికత వైపు తీసుకురావాలని సంకల్పించాడు.అందుకోసం 1978లో బాంసెఫ్ అనే సంస్థను స్థాపించాడు.దళి తోద్యోగులు ఇచ్చే విరాళాలతో అది నడిచేది.దీని ద్వారా విస్తృతంగా పూలే, అంబేద్కర్ ల భావజాల ప్రచారం జరిగేది. అలాగే దళిత్ శోషిత్ సంఘర్ష్ సమితి(డియస్–4)ని స్థాపించి వివిధ రకాల పోరా టాలను నడిపించాడు.ఈ రెండు సంఘాలు కూడా భారతదేశంలో అంబేద్కర్ తరువాత ఆస్థాయిలో అగ్రవర్ణ భావజాలాన్ని,దాని ప్రజావ్యతిరేక స్వభావాన్ని బహిరంగంగానే ఎదురుకున్నాయి.ఈ నేపథ్యంలో అనేకరకాల చర్చలు లేవనెత్తి నిజాని జాలను ప్రజల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేశాయి. బుద్ధుని నుంచి నేటివరకు బహుజన దృక్పథంతో ప్రజలకోసం పనిచేసిన మహనీయు లను అదే ప్రజల్లోకి తెచ్చి నిలబెట్టాయి.అందుకే ఆనాటి ఆరెస్సెస్ నాయకత్వం కాన్షీరాం గారిని అతని ఆచరణను చూసి బహిరంగంగానే తన భయాన్ని వ్యక్తం చేసింది.అంబేద్కర్, పెరియార్ల తరువాత మనువాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిం చినవాడు కాన్షీరాం.ఈ రకంగా ప్రజల్లో మొదట బహుజన భావజాలాన్ని నింపి తరువాత రాజకీయ కార్యాచరణలోకి దిగాడు.అగ్రవర్ణ భావజాలంతో నిండిన రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా 1984లో అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించాడు.స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి దాదాపు తొంభై శాతమున్న ప్రజలు ఓటర్లుగా మిగిలిపోతే పదిశాతం కూడాలేని అగ్రవ ర్ణాల వారు అధికారం చెలాయించటం నిరాఘా టంగా జరిగిపోతుంది.ఈ సమీకరణాన్ని మార్చా లన్న దృఢ నిశ్చయంతోనే ఆయన బహుజనుల పేరుతో పార్టీని ముందుకు తెచ్చాడు.అనతికాలం లోనే దేశంలో నాల్గవ అతిపెద్ద జాతీయ పార్టీగా అవతరింపజేశాడు."ఓట్లు మావి, సీట్లు మీవా? ఇకపై చెల్లదు,ఇకపై చెల్లదు" అంటూ కాన్షీరాం చేసిన నినాదాలు ప్రజల్లో కొత్త చైతన్యాన్ని నింపాయి. సుదీర్ఘ రాజకీయ పోరాటం తరువాత ఉత్తరప్రదేశ్ లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి బహుజ నులు పాలకులైతే మిగిలిన బహుజనుల బతుకులు ఎలా మెరుగవుతాయో ఒక నమూనాగా ముఖ్య మంత్రి మాయావతి గారిచేత చేయించి చూపించాడు కాన్షీరాం.తరతరాలుగా బానిస త్వంలో మగ్గిపోయిన బహుజనుల అభివృద్ధికోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కాన్షీరాం గారికే దక్కుతుంది.ఉత్తరప్రదేశ్ నమూనాను దేశమంతా అమలు చేసి యావత్భా రత బహుజనుల బతుకుల్లో కొత్త యుగం అవత రింపజేయాలని కన్నకలలు ఆయన జీవితకాలంలో నెరవేరలేదు.ఇట్లాంటి బృహత్తరమైన ఆశయం ఒక్కరి జీవితత్యాగం వల్ల మాత్రమే సాధ్యం కాదని బహునాయకత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తే తప్ప సాకారం కాదని చరిత్ర చెప్తున్న సత్యం.ఒకప్పుడు రాజ్యాంగ స్ఫూర్తితో దశదిశలా వెలిగిన ఉత్తరప్ర దేశ్ లో నేడు తిరిగి మతతత్వ శక్తులు విజృంభించి తిరోగమన పోకడలుపోతున్న స్థితిని గమని స్తున్నాం. బహుజనుల నుంచి అధికారం చేజారిపో వటం మూలంగానే అక్కడ బహుజనుల జీవితాలు మళ్ళీ అంధకారంలోకి నెట్టివేయబడినాయి.అం దుకే క్యాన్షీరాం అంబేద్కర్ చెప్పిన 'రాజ్యాధికారమే మాస్టర్ కీ'అన్న నినాదాన్ని బలంగా నమ్మి తన జీవితాంతం దానిని ప్రచారం చేశాడు.

ఈ మొత్తం క్రమంలో ఆయన ఏనాడూ ఏ పదవిని ఆశించలేదు.ఆయన తల్చుకుంటే ముఖ్యమంత్రి దగ్గరినుంచి ఇతర పదవుల దాకా ఎన్నో చేజిక్కించుకునేవాడు.కానీ ఆయనది అధికార దాహం కాదు.బహుజనుల బతు కులలో వెలుగులు నింపడం ఆయన లక్ష్యం.అం దుకోసం ఎన్నో త్యాగాలు చేసి,ఎన్నో కష్టాలను అనుభవించి సుదీర్ఘంగా పోరాటం చేసి గెలిచినిలి చిన బహుజన విప్లవకారుడు కాన్షీరాం. అంబేద్కర్ జీవితకాలంలో నెరవేరని బహుజన రాజ్యం ఏర్పడటం అన్న కోరికను కాన్షీరాం ఉత్తరప్రదేశ్ లో నిజం చేసి చూపించాడు.దేశమంతా దానిని నిజం చేయాలని కాన్షీరాం కన్నకలలను భారత బహుజన నాయకులు తదేకదీక్షతో కృషి చేసి సాధించుకోవాలి.

తోకల రాజేశం
9676761415

# ఊర్కొండ మండలానికి 70 లక్షల నిధులు బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

## గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి

**ఊర్కొండ, వుదయం**

ప్రతినిధినాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలం ఈరోజు ఊరుకొండ పేట గ్రామంలో సీసీ రోడ్ల భూమి పూజ చేసిన బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి లోని ఊరుకొండ మండలంలోని ఊరుకొండ పేట గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ పనుల కోసం పాలమూరు ఎంపీ డీకే అరుణ ఉర్కొండ పేట గ్రామానికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడంతొ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేసి సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. అలాగే ఊరుకొండ పేట



సర్పంచ్ అబ్దుల్ రషీద్ ఉప సర్పంచ్ శ్రీను భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉరుకొండ పేట సర్పంచ్ అబ్దుల్ రషీద్. ఉప సర్పంచ్ శ్రీనివాసులు. మాజీ సర్పంచ్ శ్రీనివాసులు. వార్డ్ మెంబర్స్. రామాంజనేయులు. సాదేవు. తరుణ్. బిజెపి జిల్లా కౌన్సిలర్ మెంబర్ లక్ష్మారెడ్డి. ఊర్కొండ బీజేపీ మండల మాజీ అధ్యక్షులు ఆంజనేయులు బిజెపి. కాంగ్రెస్. కార్యకర్తలు మండల నాయకులు. ఉరుకొండ పేట ప్రజలు యువకులు, పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు

## విద్యా భారతి హై స్కూల్ విస్తరణకు శ్రీకారం



**రామచంద్రాపురం, వుదయం**

రామచంద్రాపురం మండలంలోని విద్యా భారతి హై స్కూల్ బ్రాంచ్ లో అదనపు గదుల నిర్మాణానికి శనివారం శ్రీకారం చుట్టారు. పటాన్‌చెరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పనులను ప్రారంభించారు. భారతి విద్యా సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పాఠశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా సదుపాయాలు అందించాలనే ఉద్దేశంతో విస్తరణ చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, సమితి అధ్యక్షుడు ఏ. దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్‌బి. అవధానులు, కార్యదర్శి గఠ్రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రవి, సబ్ కమిటీ అధ్యక్షుడు ముకుంద రెడ్డి, ఎల్‌ఐజీ వీబీహెచ్‌ఎస్ స్కూల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, బీహెచ్‌ఈఎల్ వీబీహెచ్‌ఎస్ స్కూల్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు ఆత్మవిశ్వాసంతో రాసి విజయం సాధించాలి..

## గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ -చిన్నపాపని కుమార్ గౌడ్

**గుమ్మడిదల, వుదయం:**



పదో తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులు ఎలాంటి భయాందోళనలు లేకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ప్రారంభమైన పరీక్షల సందర్భంగా ఆయన గుమ్మడిదల పురపాలక పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పరీక్షా కేంద్రానికి చేరుకున్న విద్యార్థులను పలకరించి, వారికి ధైర్యం చెబుతూ ఆల్ ది బెస్ట్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తొలి మెట్టువంటిదని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత చిత్తంతో ప్రశ్నాపత్రాన్ని చదివి సమాధానాలు రాయాలని సూచించారు. ఏడాది పొడవునా మీరు చేసిన కష్టమే మిమ్మల్ని విజయతీరాలకు చేరుస్తుంది. సమయ పాలన పాటిస్తూ ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని విద్యార్థులకు సూచించారు అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను గుర్తుంచుకుని క్రమశిక్షణతో పరీక్షలు రాసి మంచి గ్రేడ్లు సాధించాలని కోరారు. దీని ద్వారా తమ ప్రాంతానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్రెడ్డి, చింతల యాదగిరి, సీకేజీ యువసేన సభ్యులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మూసీ తరహాలో మంజీరా నదిని కూడా రక్షించాలి

## ప్రత్యేక పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి: మెట్టు శ్రీధర్

**సంగారెడ్డి, వుదయం**



తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ,హైదరాబాద్‌లోని మూసీ నది ప్రక్షాళన మరియు సుందరీకరణ కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. అదే స్థాయిలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజల జీవనాధారమైన మంజీరా నదిని కూడా కాలుష్యం బారినుండి రక్షించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గోదావరి ఉపనది అయిన మంజీరా నది ఉమ్మడి మెదక్ జిల్లాలో లక్షలాది మంది ప్రజలకు సాగు మరియు తాగునీటి ప్రధాన ఆధారంగా ఉందని తెలిపారు భావితరాలకు సాగు మరియు తాగునీటికి ఉపయోగపడే మంజీరా నదిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ప్రతి పౌరుడిపై ఉందని ఆయన పేర్కొన్నారు.హైదరాబాద్ నగరంలోని నాలాల ద్వారా వచ్చే మురుగు నీరు మరియు పారిశ్రామిక సంస్థలు విడుదల చేసే రసాయన వ్యర్థాలు నక్కవాగు ద్వారా ఇస్మాయిల్ ఖాన్‌పేట్ పరిసర ప్రాంతాల్లో మంజీరా నదిలో కలుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కలుషిత నీరు చివరకు కామారెడ్డి జిల్లా పరిధిలోని నిజాం సాగర్‌లోకి చేరుతుందని, ఈ పరిస్థితి కొనసాగితే మంజీరా నది భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు.హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నప్పటికీ, హైదరాబాద్‌కు సమీపంలోనే ఉండి వేలాది ఎకరాలకు సాగునీరు మరియు లక్షలాది ప్రజలకు తాగునీరు అందిస్తున్న మంజీరా నది కాలుష్య సమస్యపై కూడా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా, కాలుష్య ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం గతంలో పటాన్‌చెరులో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇప్పటికీ పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం భవనాలు నిర్మించడం సరిపోదని, కాలుష్య బాధితులకు తక్షణమే పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరుడికి జీవించే హక్కుతో పాటు స్వచ్ఛమైన పర్యావరణం పొందే హక్కు కూడా ఉందని గుర్తు చేశారు. అలాగే నీటి కాలుష్య నివారణ చట్టం–1974ను కఠినంగా అమలు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆయన అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మూసీ నది తరహాలోనే మంజీరా నది పరిరక్షణ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని, లేదంటే మరోసారి గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడానికి వెనుకాడనని మెట్టు శ్రీధర్ హెచ్చరించారు. మంజీరా నదిని కాలుష్యం బారినుండి రక్షించుకోవడం ప్రభుత్వంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.

# ఆడబిడ్డ పెళ్లి కానుకగా పదివేల నగదు అందజేత రాచూరు సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్



**వెల్దండ, వుదయం**

మండల పరిధిలోని రాచూర్ గ్రామ సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్ పెళ్ళికానుకగా 10 వేల రూపాయలను శనివారం నూతన వధువు సంధ్య తల్లి దండ్రులకు అందజేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్ శ్రీనివాస్ సాయం చేస్తున్నారు దీంతో పలువురు గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఈ కార్య క్రమంలో గ్రామ స్తులు గూళ్ల జంగయ్య రాస్కే జంగయ్య చెట్ల శ్రీశైలం కే,రామకృష్ణ గంగాధరి రమేష్ మదర్ మల్లయ్య సురేష్ రెడ్డి పాండు మల్లయ్య రవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీలో 2026-2027 ₹10.29 కోట్ల బడ్జెట్ సమావేశం

**చేవెళ్ల, వుదయం**




చేవెళ్ల మున్సిపాలిటీలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను శనివారం నిర్వహించిన పాలకమండలి సమావేశంలో ప్రవేశపెట్టారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మున్సిపాలిటీకి 2026–27 సంవత్సరానికి సుమారు ₹10.29 కోట్ల అంచనా బడ్జెట్ ప్రతిపాదించారు.ఇందులో డిపాజిట్లు ₹9 లక్షలు, గ్రాంట్లు ₹2.04 కోట్లుగా అంచనా వేశారు. ముఖ్య ఖర్చులుబడ్జెట్‌లో వివిధ విభాగాలకు కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి:జీతాలు: ₹2.45 కోట్లుఅభివృద్ధి పనులు: ₹1.52 కోట్లుపారిశుధ్య ఖర్చులు: ₹80 లక్షలు విద్యుత్ ఛార్జీలు: ₹16 లక్షలువన మహోత్సవం చెల్లింపులు: ₹78.95 లక్షలు రుణ చెల్లింపులు: ₹1.50 లక్షలు గ్రాంట్ల ఖర్చు: ₹2.04 కోట్లు ఇతర పరిపాలనా ఖర్చులు: ₹2.13 కోట్లు ఈ బడ్జెట్‌లో సుమారు ₹33.50 లక్షల మిగులు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ సమావేశంలో కమిషనర్ వెంకటేశం వైస్ చైర్‌పర్సన్ రాములు గౌడ్, కౌన్సిల్ సభ్యులు, అకౌంట్స్ ఆఫీసర్ కృష్ణయ్య, మేనేజర్ నరేందర్, మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు అధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి



**నారాయణపేట, వుదయం**

జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా జరిగేలా చూడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పదో తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్, బ్రిలియంట్ హై స్కూల్ లోని పదో తరగతి పరీక్షా కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్ళి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలైన తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో వెంటిలేషన్ తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# పేట జిల్లాలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు

**నారాయణపేట, వుదయం**



నారాయణపేట జిల్లా కేంద్రం లో జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన జెండా పతాక ఆవిష్కరణ కార్యక్రమంను శనివారం ఘనంగా నిర్వహించారు. నారాయణపేట ఇంచార్జ్ పవన్ కుమార్, రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడానికి నారాయణపేట జిల్లా కేంద్రం లో మొదటి సారిగా జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించినట్లు తెలిపారు. ఇక్కడ ఉన్న మెగా ఫ్యాన్స్ అభిమానులు విష్ణు, పోషల్ సురేష్ పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన వెంకటేష్ కృష్ణ, అశోక్, రామకృష్ణ ఎంతో కష్టపడి ఒక అడుగు ముందుకు వేసి మెగా అభిమానులను జనసైనికులను ఏకతాటిపైకి తెచ్చి ఈ రోజు ఆవిర్భావ దినోత్సవం ఇంత పెద్ద పండుగలాగా జరగడానికి కారణం అయ్యారు అని వారిని అభినందించారు. అధ్యక్షులు పుష్కర కాలం పాటు ప్రజా సమస్యలపైన పోరాడి ప్రజల మన్నలను పొంది ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో భాగస్వామ్యం అయ్యారు అని గుర్తు చేశారు. మనమంతా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని మన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను నారాయణపేట జిల్లా వ్యాప్తంగా తీసుకువెళ్లాలని అందరి పైన బాధ్యత ఉందని అన్నారు. కార్యక్రమం లో జనసేన యువకులు అభిమానులు పాల్గొన్నారు. త్వరలో జనసేన పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు.

# గృహ కార్మికుల హక్కుల కోసం మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశం

**సంగారెడ్డి, వుదయం**




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, మానఫోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ సహకారంతో సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలో ఇండ్లల్లో పని చేస్తున్న గృహ కార్మికుల హక్కుల పరిరక్షణ మరియు వారి డిమాండ్ల సాధన కోసం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గృహ కార్మికులను సమాజంలో సమాన మనుషులుగా గుర్తించి వారికి గౌరవప్రదమైన స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యంగా జీవించే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. ఇళ్లలో పనిచేస్తున్న గృహ కార్మికులకు కనీస వేతనాల చట్టం ప్రకారం వేతనాలు చెల్లించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గృహ కార్మికుల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు పోస్టుకార్డుల ద్వారా తమ వినతిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. గృహ కార్మికుల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అసెంబ్లీలో ఈ అంశంపై చర్చ జరగాలని కోరుతూ పోస్టుకార్డులు పంపిస్తున్నామని వివరించారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బాలల సంరక్షణ అధికారి రత్నం మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. అయితే సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది మహిళలు ఇంకా హింసకు గురవుతున్నారని పేర్కొన్నారు. గృహహింస చట్టం, డయల్ 100, భరోసా, సఖి, నిర్భయ వంటి సేవలను మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ చట్టాలు మరియు సేవల ద్వారా మహిళలు తమ హక్కులను కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం గృహ కార్మికుల సంఘం అధ్యక్షురాలు నస్రిన్ బేగం మాట్లాడుతూ గృహ కార్మికులందరికీ యూనియన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం తమను అధికారికంగా కార్మికులుగా గుర్తించి, ప్రభుత్వ పథకాలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, వారాంతపు సెలవులు, ప్రసూతి ప్రయోజనాలు, పెన్షన్ మరియు డబుల్ బెడ్‌రూమ్ గృహాలు వంటి సంక్షేమ పథకాలు గృహ కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ గృహ కార్మికులు ర్యాలీ కూడా నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్వాన్ డైరెక్టర్ హెచ్. మధుసూదన్ రెడ్డి, మేడ్వాన్ కోఆర్డినేటర్ శ్రీమతి స్వప్న, పార్కర్ కోఆర్డినేటర్ హఫీజ్, టౌన్ లెవెల్ నాయకులు మరియు సుమారు 300 మంది గృహ కార్మికులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు కౌన్సిలర్ ఇంద్రసేన చేయూత

## రవాణా సౌకర్యంతో పాటు పరీక్షా సామాగ్రి పంపిణీ



**జిన్నారం, వుదయం**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు 15వ వార్డు కౌన్సిలర్ ఇంద్రసేన చేయూతనందించారు. మొదటిరోజు పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని స్వచ్ఛందంగా అందించి ప్రోత్సహించారు. సొంత నిధులతో రవాణా సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా పరీక్ష సామాగ్రిని అందించారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.
పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. మంచి ఫలితాలతో తల్లిదండ్రులు గురువుల పేరుతో పాటు మున్సిపాలిటీ పేరును రాష్ట్రస్థాయిలో నిలపాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన



**జిన్నారం, వుదయం**

గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డ్ లో నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ దశ లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సర్వ మానవాళిపై అమ్మవారి కృపా కటాక్షాలు ఉండాలని చైర్మన్ ఆకాంక్షించారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఆలయం నిర్వాహకులు సి కేజీ యువజన సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# డ్వాక్రా గ్రూప్ మహిళలు కట్టెలతో పరస్పర దాడులు

**జోగిపేట్, వుదయం**



శనివారం జోగుపేట పంచముఖి హనుమాన్ ఆలయం వద్ద ద్వాక గ్రూప్ మహిళలు కర్రెలతో దాడి చేసుకున్న సం చోటుచేసుకుందిగత కొన్ని నెలల నుండి డ్వాక్రా గ్రూప్ కు చెందిన డబ్బులను కొంతమంది సభ్యులు కట్టడం లేదని ప్రశ్నించినందుకు సభ్యులు 20వేల రూపాయలు పూర్తిగా ఇచ్చామని వారు ఇవ్వలేదని డ్వాక్రా గ్రూప్ లీడర్ మధ్య వాగ్వాదం పెరిగి కట్టెలతో పరస్పర దాడులకు పాల్పడ్డారు ఈ ఘటనలో సభ్యురాలి తల్లి అని చూడకుండా కట్టెలతో తలపై మోదారు ఘటనను చూసిన ప్రజలు 100 డయల్ చేసి పోలీసులను ఫిర్యాదు ఇవ్వడంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఇరువురిని అదుపులోకి తీసుకొని చికిత్స మేరకు జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రహదారి ఆక్రమణలు తొలగించండి..

## పాడి రైతులకు తీవ్ర ఇబ్బందులు– మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌కు కురుమ సంఘం వినతి

**గుమ్మడిదల, వుదయం:**

తాత ముత్తాతల కాలం నుంచి పశువులను మేపుకు తీసుకెళ్లేందుకు ఉపయోగిస్తున్న రహదారిని అక్రమంగా ఆక్రమించి మూసివేసిన ఘటనపై చర్యలు తీసుకోవాలని కురుమ సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కురుమ సంఘం సభ్యులు మాట్లాడుతూ.. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్లు 678, 679, 680, 681, 682, 683, 684, 694, 695, 696, 697, 698, 699లలో ఉన్న భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించారని ఆరోపించారు.ఈ భూమిని ఆక్రమించడమే కాకుండా, గ్రామ ప్రజలు, పాడి రైతులు దశాబ్దాలుగా ఉపయోగిస్తున్న రహదారికి కంచె వేసి మూసివేసినట్లు తెలిపారు. దీనివల్ల పాడి రైతులు తమ పశువులను మేతకు తీసుకెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఈ భూమి వెనుక ఉన్న వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతులకు దారి లేక అవస్థలు పడుతున్నారని వివరించారు.కోట్ల రూపాయల విలువైన ఈ భూమిని అక్రమంగా కబ్జా చేయడం వల్ల ప్రభుత్వ ఆస్తికి, సామాన్య ప్రజలకు నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలను తొలగించాలని, లేని పక్షంలో రైతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కత్తుల రమేష్, కురుమ సంఘం అధ్యక్షుడు సప్పటి భాస్కర్, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, కల్పగురి మల్లేష్, సంఘం మల్లేష్, పాదాల ప్రసాద్, మాద నర్సింలు, కొత్త సుధాకర్, మాద యాదగిరి, దాసరి ఆంజనేయులు యాదవ్, రైతు సంఘం నాయకులు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# జిన్నారంలో సినిమా షూటింగ్ సందడి

**జిన్నారం వుదయం**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో 'లైఫ్' సినిమా షూటింగ్ రెండు రోజులుగా సందడిగా సాగింది. పలు కీలక సన్నివేశాలను చిత్ర యూనిట్ చిత్రీకరించింది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు శ్రీను మాట్లాడుతూ.. జిన్నారం పరిసరాల్లో షూటింగ్ జరుపుతున్నట్లు తెలిపారు. స్థానిక అకమ్మ చెరువు, రామాలయం వద్ద షూటింగ్ చిత్రీకరణ జరిగింది. చిత్రంలో హీరో సాయి చరణ్, హీరోయిన్లు మోనాలిసా భోంస్లే, దక్ష నటిస్తున్నారు. సినిమా షూటింగ్ జరుగుతుందని తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలి వచ్చి ఆర్టిస్టులను చూసేందుకు ఆసక్తి చూపించారు. సినిమా విశేషాలను చిత్ర బృందం అభిమానులతో పంచుకుంది.

# రంజాన్ సందర్భంగా బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తుల పంపిణీ..

**రామచంద్రాపురం, వుదయం**



పటాన్‌చెరు నియోజకవర్గం భారతినగర్ డివిజన్ పరిధిలోని బాంబే కాలనీ మసీదులో శనివారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం సోదరులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరుల కుటుంబాలకు దుస్తులు అందజేశారు.మసీదు సదర్ సమద్, ఖలీల్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, దానం, సహకారం వంటి విలువలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రతి ఏడాది పేదలకు సహాయం చేయడానికి తాము ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేశ్ యాదవ్, మైనారిటీ నాయకులు ఘౌస్, అజీముద్దీన్,కుతుబుద్దీన్,జాకీర్,షకీల్, జావిద్, బాబా, శ్యామ్, జైపాల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ ఉమ్మడి జిల్లాల వార్తలు



## పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

హనుమకొండ, మార్చి 14 (వుదయం ప్రతినిధి) :

పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో హనుమకొండలోని పలు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు.హనుమకొండ లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు కల్పించిన తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన పరిసరాలు, టాయిలెట్ వసతులు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ దృష్ట్యా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

ఈ తనిఖీల సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి.

గిరిరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని

# ఆకస్మికంగా తనిఖీ

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, మార్చి 14 (వుదయం జిల్లా ప్రతినిధి)

:జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. వరంగల్ జిల్లా నర్సంపేటలోని జెడ్పి హెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని శనివారం రోజున జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకొని, పరీక్షా కేంద్రంలో కల్పించిన కనీస మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.పరీక్షల పర్యవేక్షణకు నియమించిన సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పరీక్షా కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను లోపలికి అనుమతించవద్దని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది, వైద్య శిబిర సిబ్బందితో సహా ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు.పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీల సందర్భంగా కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్,

సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### సెట్విన్ అభివృద్ధికి

## మంత్రి కోమటిరెడ్డి హామీ

నల్గొండ,మార్చి 14 (వుదయం ప్రతినిధి)

నల్గొండలోని సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ శిక్షణ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు.నల్గొండలో నిర్వహించిన సెట్విన్ శిక్షణ కేంద్రం సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

**స్వయం ఉపాధి వైపు యువత ముందుకు రావాలి**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సెట్విన్ వంటి శిక్షణ కేంద్రాలు యువతకు వృత్తి నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని తెలిపారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ కృషిమహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. మహిళలను ఆర్థికంగా బలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

**నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు**

నల్గొండలో స్కిల్ డెవలప్మెంట్‌ను ప్రోత్సహించేందుకు ఐటీఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, న్యాక్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే సెట్విన్ శిక్షణ కేంద్రంలో అవసరమైన అన్ని సౌకర్యాలను త్వరలోనే కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## రైతులకు సాగునీరు – గ్రామాలకు దైవాశీస్సులు

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- 1L కాలువ పరిశీలన రైతులకు భరోసా





జనగామ/జఫర్‌గఢ్, మార్చి 14 (వుదయం ప్రతినిధి) : రైతులకు సాగునీరు, గ్రామాలకు దైవాశీస్సులు ఉండాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. శనివారం రోజున స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి జఫర్‌గఢ్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఒకవైపు రైతుల సాగునీటి కష్టాలను తీర్చేలా అధికారులకు దిశానిర్దేశం చేస్తూనే, మరోవైపు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని గ్రామస్తుల్లో ఉత్సాహాన్ని నింపారు. 1L కాలువ పరిశీలన రైతులకు భరోసాతీగరం, హిమ్మత్ నగర్ గ్రామాల మధ్య ఉన్న 1L కాలువను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంటలకు నీరు సరిపోవడం లేదన్న రైతుల విన్నపంపై ఆయన తక్షణమే స్పందించారు.

ఏప్రిల్ 10వ తేదీ వరకు ఆపకుండా, ప్రస్తుతం ఉన్న దానికంటే పెంచి 50 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. 6 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందేలా మెయిన్ కెనాల్ వద్ద రెగ్యులేటర్, షెటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలం లోపు కాలువ లైనింగ్ పనులు పూర్తి చేస్తామని, దీనివల్ల భవిష్యత్తులో నీటి వృధా అరికట్టి రైతులకు సమృద్ధిగా నీరు అందుతుందని హామీ ఇచ్చారు.ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణంఅనంతరం ఉప్పుగల్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: గ్రామస్తుల ఐక్యతను అభినందిస్తూ, తన వంతు సహాయంగా ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం ప్రకటించారు.30 ఏళ్లుగా తనను ఆదరిస్తున్న ఉప్పుగల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, స్వామివారి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సాగునీటి శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు మరియు పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వంటగ్యాస్ కొరత లేదు

### గృహ అవసరాలకు సరిపడా ఎల్‌పీజీ నిల్వలు

*వినియోగదారులు ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదు – కలెక్టర్ అనురాగ్ జయంతి*



యాదాద్రి భువనగిరి / ,మార్చి 14(వుదయం జిల్లా ప్రతినిధి):

జిల్లాలో గృహ అవసరాలకు ఎల్పిజి గ్యాస్ కొరత లేదని వినియోగదారులు ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎల్.పి.జి. గ్యాస్ కొరత లేదని, రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం కాదని, తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని కలెక్టర్ సూచించారు. జిల్లాలో గృహ వినియోగానికి అవసరమైన ఎల్.పి.జి. గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతోందని, గ్యాస్ ఏజెన్సీల ద్వారా సిలిండర్ల సరఫరా నిరంతరంగా జరుగుతోందని తెలిపారు. ఎక్కడైనా సిలిండర్ల కొరత ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైనంత గ్యాస్ నిల్వలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అనవసరంగా ఎక్కువ సిలిండర్లు బుక్ చేసుకోవడం లేదా నిల్వ చేసుకోవడం చేయవద్దని కోరారు.ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రి లలో, రెసిడెన్షియల్ హాస్టల్స్, విద్యా సంస్థలలో ఎలాంటి కొరత లేదని తెలిపారు.

## అక్రమార్కులపై ఉక్కుపాదం

### ఆకస్మిక తనిఖీలతో కఠిన చర్యలకు ఆదేశం

**కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి ,మార్చి 14(వుదయం జిల్లా ప్రతినిధి):

ఎల్‌పీజీ సిలిండర్లు దాచివేత, బ్లాక్ మార్కెటింగ్, గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య వినియోగించడం వంటి అక్రమాలపై కఠిన నిఘా ఉంచినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా పరిస్థితిపై జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సూచనల మేరకు జిల్లాలో గ్యాస్ సరఫరా అందుబాటును నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ కమిటీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, గ్యాస్ ఏజెన్సీలు మరియు జిల్లా అధికారులు సమన్వయం చేస్తూ వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా గ్యాస్ సరఫరా కొనసాగించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు గృహ వినియోగ వినియోగదారులతో పాటు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు గ్యాస్ సిలిండర్లు ప్రాధాన్యతతో సరఫరా చేయబడుతున్నట్లు తెలిపారు. గ్యాస్ నిల్వలు మరియు సరఫరా పరిస్థితిని ప్రతిరోజూ గ్యాస్ గోదాములు, నిల్వ కేంద్రాలను సమీక్షిస్తూ సరిపడా బఫర్ స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో వినియోగ దారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గ్యాస్ సరఫరా నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు.గ్యాస్ గోదాములు మరియు పంపిణీ కేంద్రాలను నిరంతరం తనిఖీ చేసేందుకు డీటీ, ఆర్ఐ, ఎస్ఐలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అక్రమాలను గుర్తించి చట్టపరమైన చర్యలు కోవాలని తీసుకోవాలని తెలిపారు.శుక్రవారం సివిల్ సప్లైస్ అధికారులు నిర్వహించిన తనిఖీలలో 6 కేసులు నమోదు చేసి, 13 గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం, 1955 సెక్షన్ 6ఏ మరియు సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు జిల్లాలో గ్యాస్ సరఫరా పరిస్థితిపై ప్రజలకు సరైన సమాచారం జిల్లా యంత్రాంగం ద్వారా పంపే సమాచారం మాత్రమే ప్రజలు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. సోషల్ మీడియా లేదా ఇతర మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో గ్యాస్ నిల్వలు, సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికను రాష్ట్ర స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీకి పంపుతున్నామని తెలిపారు.జిల్లాలో ఎల్‌పీజీ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు జిల్లా అధికారులు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, గ్యాస్ ఏజెన్సీలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఎస్పి పోలీస్, రెవెన్యూ, పౌర సరఫరాలు, రవాణా, వైద్య, విద్యా, సంక్షేమ శాఖల అధికారులు తది

# పరీక్ష కేంద్రాల తనిఖీ

- ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి
- మొదటి రోజు పరీక్షకు 99.88 శాతం విద్యార్థులు హాజరు



ఖమ్మం , మార్చి 14 (వుదయం ప్రతినిధి) :

జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రకాష్ నగర్ రోడ్ లోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రాలలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగు నీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్ష గదుల్లో వెలుతురు, త్రాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని ధైర్యం చెప్పారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, బాధ్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

శనివారం జిల్లాలో జరిగిన పదవ తరగతి పరీక్షకు 99.88 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని, 16 వేల 962 విద్యార్థులకు గాను మొత్తం 16 వేల 941 మంది విద్యార్థులు హాజరు అయ్యారని తెలిపారు.



### శ్రీరామనవమి ఏర్పాట్లకు

## సీఎస్ఆర్ సహకారం అవసరం

జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చ్ 14(వుదయం ప్రతినిధి)

భద్రాచలంలో ఈ నెల 27న నిర్వహించనున్న శ్రీరామ నవమి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సి ఎస్ ఆర్ సంస్థల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.శనివారం ఐ డి ఓ సి కార్యాలయంలో వివిధ సంస్థల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీసీ, నావా లిమిటెడ్, కేటీపీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, సింగరేణి, టీజీ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు గతంలో అందించిన సహకారం, ఈ సంవత్సరం అందించనున్న సహాయంపై వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాచలంలో జరిగే శ్రీరామ నవమి వేడుకలకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు, అన్నదానం, వసతి, పారిశుధ్యం వంటి అవసరమైన సౌకర్యాలు మెరుగ్గా కల్పించేందుకు సి ఎస్ ఆర్ సంస్థలు తమవంతు సహకారం అందించాలని కోరారు.

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈఓతో సంప్రదించి అవసరమైన ఏర్పాట్ల వివరాలను సేకరించాలని ముఖ్య ప్రణాళిక అధికారి సీపీఓ సంజీవరావును ఆదేశించారు. ఆ అవసరాల మేరకు సి ఎస్ ఆర్ సంస్థల సహకారాన్ని సమన్వయం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, వివిధ సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల

అధికారులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల్లో సర్వం సిద్ధం

### విద్యార్థుల కోసం మెరుగైన సౌకర్యాలు

– జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వర్

మహబూబాబాద్, మార్చి 14 (వుదయం ప్రతినిధి) : జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం రోజున ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వర్ తెలిపారు. జిల్లాలోని 45 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో రెగ్యులర్ 8147 మంది విద్యార్థులు అలాట్మెంట్ కాగా 8141 మంది విద్యార్థులు హాజరయ్యారు. 06 మంది విద్యార్థులు గైహాజరయ్యారు (ప్రైవేట్ ) వన్స్ ఫెయిల్డ్ లో 04 మంది విద్యార్థులు అలాట్మెంట్ కాగా 03 మంది విద్యార్థులు హాజరయ్యారు ఒక్కరు గైహాజరయ్యారు పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు, ప్రశ్నాపత్రాల భద్రత, పరీక్షల నిర్వహణలో పూర్తి జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. కేంద్రాల వద్ద పోలీస్ భద్రత, తాగునీరు, విద్యుత్, ప్రథమ చికిత్స వంటి ఏర్పాట్లు కూడా చేయబడ్డాయని వివరించారు.పరీక్షా కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ మూడు టీములు 20 సెంటర్లను తనిఖీ చేశారు. జిల్లా విద్యా శాఖ అధికారి వి. రాజేశ్వర్. 06 సెంటర్లను Acge మందుల శ్రీరాములు 05 సెంటర్లను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు.

జిల్లాలోని అన్ని కేంద్రాలలో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

## పరీక్షలపై కలెక్టర్ తనిఖీలు

నల్గొండ, మార్చి 14 (వుదయం ప్రతినిధి) :



జిల్లాలో ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా పదో తరగతి వార్షిక పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.శనివారం ప్రారంభమైన పదో తరగతి పరీక్షల సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని సెంట్ ఆల్ఫాన్స్ పాఠశాల, నల్గొండ మండలం దోమలపల్లి జెడ్పీహెచ్ఎస్, మునుగోడు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, గైర్హాజరు వివరాలను పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లను అడిగి తెలుసుకున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం కల్పించాలని, వేసవి దృష్ట్యా కుండల్లో చల్లటి నీరు ఉంచాలని సూచించారు. అలాగే టాయిలెట్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.విద్యార్థులను ప్రధాన గేట్ వద్ద పూర్తిస్థాయి తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని తెలిపారు. ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాలను పోలీసు భద్రతతో డిపాజిట్ చేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, అనుమతి లేని వ్యక్తులు కేంద్రంలోకి ప్రవేశించకుండా చూడాలని సూచించారు. కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని కూడా ఆదేశించారు.జిల్లాలో ఎక్కడా మాల్ ప్రాక్టీస్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ అధికారులకు సూచించారు.

# మండలంలో విస్తృత పర్యటన

ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట మార్చి 14 (వుదయం ప్రతినిధి ):

అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం అశ్వారావుపేట మండలంలోని పలు గ్రామపంచాయతీలలో పర్యటించారు ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారుమొదటగా రెడ్డిగూడెం గ్రామపంచాయతీలో నివసిస్తున్న కొండరెడ్డి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం ఆసుపాక, కన్నాయిగూడెం పంచాయతీల పరిధిలోని చెన్నాపురం గ్రామాలలో ఇటీవల నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు పేద ప్రజలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు అదేవిధంగా నారాయణపురం, కోయరంగాపురం, గుమ్మడవల్లి, బచ్చువారి గూడెం, తిరుమలకుంట, మామిళ్లవారి గూడెం, ఊట్లపల్లి గ్రామపంచాయతీలలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నిర్మించబోయే సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు కన్నాపురం గ్రామం నందు విమానంలో ఉన్న విద్యుత్ సబ్స్టేషన్ పనులను పరిశీలించారు వినాయకపురం గ్రామంలో చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ పరిసరాలలో నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభిన అనంతరం భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన తరువాత ఆలయ ప్రాంగణంలో మండల అధికారులతో మండల అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు త్వరలో జరగనున్న చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఇదే సందర్భంలో మండల వ్యాప్తంగా జరుగుతున్న పలు శుభకార్యాలలో పాల్గొని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు , అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఎమ్మార్వో రామకృష్ణ, ఎంపీడీవో అప్పారావు , ఎంపీఓ రామ కొండారెడ్డి , హౌసింగ్ ఏఈ మాధవన్ , పంచాయతీరాజ్ ఏఈ అస్మిత , విద్యుత్ శాఖ ఏడి వెంకటరత్నం, పలుశాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు,

వార్డు మెంబర్లు గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## హ్యాండ్లూమ్ టెక్నాలజీ డిప్లొమాకు అడ్మిషన్లు



సూర్యాపేట, మార్చి 14 (వుదయం )

హైదరాబాద్‌లోని కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ లో 2026–27 విద్యా సంవత్సరానికి హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ మూడేళ్ల డిప్లొమా కోర్సుకు (60 సీట్లు) అడ్మిషన్లు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.

10వ తరగతి ఇంగ్లీష్ సబ్జెక్టుతో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రవేశాలు 10వ తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ఉంటాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.2,500 స్టైపెండ్ తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు klbiiht.telangana.gov.in ను సందర్శించాలని సూచించారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వార్తలు



## పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ

**రాజన్న సిరిసిల్ల, మార్చి -14:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ గరిమ అగ్ర వాల్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని కుసుమరామయ్య ఉన్నత పాఠశాల, నెహ్రూ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాలను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.

## నర్సరీలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్



**కామారెడ్డి, మార్చి 14 (వుదయం):-** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని ఎం.వి. ఆర్ నర్సరీ , భవాని నగర్ నర్సరీలను మున్సిపల్ కమిషనర్ రాజేందర్ శనివారం సందర్శించారు. అక్కడ పెంచబడుతున్న మొక్కలను పరిశీలించడం జరిగింది. అనంతరం గోదావరి జలాల ఫిల్టర్ బెడ్ ను సందర్శించి నీటి సరఫరాపై ఫిల్టర్ బెడ్ సిబ్బందిని విచారించడం ఫిల్టర్ బెడ్ లో నీటి సరఫరా చేయు మోటార్ పంప్ ఒకటి పని చేయకపోవడాన్ని పరిశీలించి వెంటనే రిపేరింగ్ చేయించవలసిందిగా , ఈ వేసవిలో నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలను చేపట్టవలసిందిగా అసిస్టెంట్ ఇంజనీర్ ను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ వేణు ప్రసాద్, హార్టికల్చర్ ఇంచార్జ్ అక్తర్ హుస్సేన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
- **పట్టణంలోని సోమవార్ పేట్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**నిర్మల్ , 14 మార్చి (వుదయం ప్రతినిధి):** పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు. శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైనందున, పట్టణంలోని సోమవార్ పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు పరీక్షా గదులను తిరుగుతూ, పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో అని చూశారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, లైటింగ్, త్రాగునీరు, తదితర మౌళిక సౌకర్యాలు కల్పించారో లేదో పరిశీలించారు. ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం అధికారులతో మాట్లాడుతూ, పరీక్ష కేంద్రంలో కేటాయించిన విద్యార్థుల సంఖ్య, హాజరైన విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, తదితర అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్ష రాసేలా పటిష్ట ఏర్పాట్లు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. పారదర్శకంగా పరీక్షల ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని పటిష్ట ఏర్పాట్లు చేశామని వివరించారు. ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు కొనసాగుతున్నాయని, అన్ని పరీక్షలను పకడ్బందీగా పూర్తి చేస్తామని తెలిపారు.

ఈ పరీక్ష కేంద్రం తనిఖీలో డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి ఉచిత వైద్య శిబిరాలు

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





**కరీంనగర్ మార్చి 14 (వుదయం ప్రతినిధి):** నిరుపేదల వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ అన్నారు. శనివారం పెద్ద లింగాపూర్ గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో వైద్యఆరోగ్యశాఖ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. మారుమూల గ్రామాలకు ఈ శిబిరాలను మరింత విస్తరింపజేస్తామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేదల వైద్యాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు.రేవంత్ రెడ్డి సర్కార్ ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించడమే కాకుండా అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుతున్నదన్నారు. అలాగే ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులతోపాటు వైద్యేతర సిబ్బందిని నియమిస్తున్నదని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ జీవన, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జి.వసంత నర్సయ్య,పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య,ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, రాజేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, పసుల వెంకటి, మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.వల్లంపట్లలోవల్లంపట్ల గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన అంగన్ వాడీ కేంద్ర భవనానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో వల్లంపట్ల గ్రామ సర్పంచ్ నేరేళ్ల విజయ్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎలగందుల ప్రసాద్, పసుల వెంకటి, కాత మల్లేశం, మామిడి రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.జవహర్ పేటలోఇల్లంతకుంట మండలం జవహరిపేట గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాంపెల్లి నాగరాజుతోపాటు పలువురు పంచాయతీ వార్డుసభ్యులు,అంగన్వాడీ టీచర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మార్చి 14 (వుదయం) :** జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలను అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శనివారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పట్టణంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డులో ఉన్న సరస్వతి శిశు మందిర్, వినాయక్ చౌక్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల2 కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి గదిని తిరుగుతూ పరీక్ష జరుగుతున్న తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వెలుతురు, ఫ్యాన్లు, తాగునీరు, బెంచీలు వంటి కనీస మౌలిక వసతులు ఉన్నాయా? లేదా? అని స్వయంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో ఆరా తీస్తూ.. హాజరు శాతంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాసేలా చూడాలన్నారు. జిల్లావ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూనే, పరీక్షలు ముగిసే వరకు ఇదే అప్రమత్తత కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.






## అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**నాగిరెడ్డిపేట,మార్చి 14 (వుదయం):** అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై భార్గవ్గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని బొల్లారం గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ.భార్గవ్ గౌడ్ మాట్లాడుతూ...లింగంపేట మండలం ఎక్కపల్లి నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై భార్గవ్ గౌడ్ హెచ్చరించారు. అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీట్ చేసి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

## యువతకు ఉపాధి అవకాశాలు

**పెద్దపల్లి మార్చి 14 (వుదయం ప్రతినిధి)** పెద్దపల్లి జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెడికల్ కోడింగ్ & బిల్లింగ్ శిక్షణ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం మార్చి 16వ తేదీ నుండి పెద్దపల్లి TASK రీజినల్ సెంటర్లో ప్రారంభం కానుంది.ప్రస్తుతం హెల్త్‌కేర్ రంగంలో మెడికల్ కోడింగ్ మరియు బిల్లింగ్‌కు మంచి డిమాండ్ ఉన్నందున జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఫార్మసీ మరియు బయోటెక్నాలజీ విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కోర్సులో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు పెద్దపల్లి TASK రీజినల్ సెంటర్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.

సంప్రదించవలసిన చిరునామా:
TASK Regional Center, Peddapally
ఫోన్ నంబర్: 9059506807

శిక్షణకు హాజరు కావడం తప్పనిసరి అని, పూర్తి హాజరు ఉన్న విద్యార్థులకు మాత్రమే సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

### పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు 163 BNSS (సెక్షన్ 144) అమలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా..** పదవ తరగతి పరీక్షల సందర్భంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని గీతనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కుసుమరయ్య పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలన్ని జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించి,పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడుతున్న తీరును సమీక్షించి ,కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 34 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్షలు సజావుగా,అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగడానికి 163 BNSS (సెక్షన్ 144) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని ,ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడకుండా చూడలన్నారు.పరీక్షల్లో అక్రమాలకు తావులేకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల సమీపంలోని (100 మీటర్ల పరిధిలో) అన్ని ఫోటోకాపీ (జిరాక్స్) మరియు ఇంటర్నెట్ సెంటర్లను పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఈ కేంద్రాలు మూసి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమించి పరీక్షా కేంద్రాల వద్ద గుమిగూడినా లేదా అనుమతి లేకుండా జిరాక్స్ సెంటర్లు తెరిచినా సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఎస్పీ గారి వెంట,డిఎస్పీ నాగేంద్ర చారి, పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

## పకడ్బందీగా 10వ తరగతి పరీక్షల నిర్వహణ

### జగిత్యాలలోని ప్రభుత్వ పాఠశాల (పురానిపేట) పరీక్ష కేంద్రం పరిశీలన... జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత




**జగిత్యాల, మార్చి 14 (వుదయం ప్రతినిధి):** 10వ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా శనివారం జగిత్యాలలోని ప్రభుత్వ పాఠశాల (పురానిపేట) పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి ఎస్ లత పరిశీలించారు పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం ప్రశ్నపత్రాల భద్రత హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు పరీక్షా గదుల్లో వెలుతురు తాగునీరు శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు పరీక్షల సమయంలో పారదర్శకత క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో భాద్యతగా నిర్వహించాలని సూచించారు ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ పరిశీలనలో డిఈఓ కె రాము తహసీల్దార్ రామ్మోహన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

**ధర్మపురి,మార్చి 14 (వుదయం ప్రతినిధి):** మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 745 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాధికారి సీతా లక్ష్మీ తెలిపారు. మొదటి రోజు నిర్వహించిన తెలుగు పరీక్షకు జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాజారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మగ్గిడి మోడల్ స్కూల్ కేంద్రాల్లో 745 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్టేట్ అబ్జర్వర్ శ్రీనివాస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. రెవెన్యూ డిపార్ట్ మెంట్ నుండి అబ్జర్వర్ లు గా భాస్కర్,హరిప్రసాద్,రవికుమార్ లను నియమించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రాం నరసింహా రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై మహేష్ బందోబస్తు నిర్వహించారు.





## కందకుర్తి పుష్కర ఘాట్ సందర్శన

**వుదయం, నిజామాబాద్, మార్చి 14 :** రెంజల్ మండలంలోని కందకుర్తి పుష్కర ఘాట్ ను ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. వచ్చే ఏడాది 2027లో జూన్ 26వ తేదీ నుంచి జులై 07వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రధానమైన ఈ పుష్కర ఘాట్ ను క్షేత్రస్థాయిలో సందర్శించి, చేపట్టాల్సిన పనుల గురించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గోదావరి, మంజీర, హరిద్ర నదుల కలయికతో త్రివేణి సంగమంగా ప్రసిద్ధి గాంచిన కందకుర్తి ప్రాంతానికి పుష్కర స్నానాల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. గత పుష్కరాలను బట్టి చూస్తే ఈసారి కూడా ప్రతి రోజు సగటున రెండు లక్షల మంది భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎక్కడ కూడా అసౌకర్యాలు ఏర్పడకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా పక్కాగా పనులు జరిపించాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, భక్తులు బస చేసేందుకు వీలుగా తగిన వసతి, షామియానాలు, దుస్తులు మార్చుకునే గదులు వంటివి అందుబాటులో ఉండాలన్నారు. వీఐపీ, వీవీఐపీల కోసం కొత్తగా మరో ఘాట్ నిర్మించాలని సూచించారు. అన్ని ఘాట్ల వద్ద భక్తులకు పూర్తి స్థాయిలో పటిష్ట భద్రత కలిగి ఉండేలా రేయిలింగ్, రక్షణ కంచె ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా, పుష్కర ఘాట్ వద్ద అవసరమైన వాటికి పెయింటింగ్ చేయించి ఆకట్టుకునే రీతిలో పరిసరాలను ఆకర్షణీయంగా, అందంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. భక్తుల నుండి ఏ చిన్న ఫిర్యాదుకు సైతం ఆస్కారం లేకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రధాన మార్గం నుండి పుష్కర ఘాట్ల వరకు రోడ్డు వెడల్పు, మరమ్మతులు జరిపించాలని అన్నారు. అవసరమైన చోట కల్వర్టులు, వంతెనల నిర్మాణాలు కూడా జరిపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యానికి తావు లేకుండా చేపట్టాల్సిన ప్రతి పనిని గుర్తిస్తూ సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.





## మార్చి 22న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం

- **రూ. 300 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో ఫ్యాక్టరీ నిర్మాణం.. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**
- **ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు స్థిరమైన ఆదాయం: మంత్రులు తుమ్మల, పొన్నం ప్రభాకర్**
- **సిద్దిపేటలో ఆయిల్ రిఫైనరీ యూనిట్‌కు శంకుస్థాపన.. 20 నుంచి 22 వరకు భారీ 'రైతు మేళా'**



**సిద్దిపేట, మార్చి 14 (వుదయం ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో రూ. 300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆయిల్ ఫెడ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి శనివారం సందర్శించారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు కీలక వివరాలను వెల్లడించారు.

**ఈ నెల 22న ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం:**
దేశంలోనే అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీని ఈనెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి తుమ్మల తెలిపారు. అదే రోజున రూ. 40 కోట్లతో నిర్మించనున్న ఆయిల్ రిఫైనరీ యూనిట్‌కు కూడా సీఎం శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో కేవలం క్రూడ్ ఆయిల్ మాత్రమే తీస్తున్నామని, ఇకపై రిఫైనరీ ద్వారా నేరుగా వినియోగానికి సిద్ధంగా ఉండే నూనెను ఉత్పత్తి చేస్తామని వివరించారు. తెలంగాణ వరి పండించడంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని, అయితే కేంద్ర ప్రభుత్వం బియ్యం సేకరణలో చూపుతున్న నిరాసక్తత వల్ల రైతులు పంట మార్పిడి వైపు మళ్లాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల సూచించారు. కోతులు, అడవి పందులు, వడగండ్ల వానల వంటి ప్రకృతి వైపరీత్యాల భయం లేని ఆయిల్ పామ్ సాగు రైతులకు లాభదాయకమని ఆయన అన్నారు. మార్కెట్‌లో ఆయిల్ పామ్ ధర టన్నుకు రూ. 21,546 పలుకుతోందని, దీనిని రూ. 25 వేలకు పెంచాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 20, 21, 22 తేదీలలో ఫ్యాక్టరీ ప్రాంగణంలో భారీ 'రైతు మేళా' నిర్వహిస్తామని మంత్రులు ప్రకటించారు. ఈ మేళాలో ఆధునిక వ్యవసాయ పనిముట్ల ప్రదర్శనతో పాటు, శాస్త్రవేత్తలు మరియు అనుభవజ్ఞులైన రైతులతో సాగుపై అవగాహన కల్పిస్తామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ పండదనే అపోహ ఉండేదని, దానిని మంత్రి తుమ్మల పోగొట్టారని కొనియాడారు. గుజరాత్ లోని అమూల్ డెయిరీ తరహాలో, తెలంగాణలోని ప్రతి జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా, సీపీ సాధన రష్మీ పెరుమాళ్, ఆయిల్ ఫెడ్ అధికారులు సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, ఆర్డీవో సదానందం, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ | మెదక్ ఉమ్మడి జిల్లాల వార్తలు

## సిలిండర్ల కొరత లేదు.. ఆందోళన వద్దు

- అవసరమైన మేర సరఫరా చేసేందుకు పకడ్బందీ ప్రణాళిక
- వాణిజ్య అవసరాలకు వినియోగించినా స్టాక్ నిల్వ చేసినా చర్యలు
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి

**నారాయణపేట టౌన్ మార్చి 14(వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లాలో గృహ అవసరాలకు, విద్యాలయాలు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పీ.జీ. సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేర సరఫరా చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిలిండర్లకు కొరత లేదని స్థనిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలిసి గ్యాస్ ఏజెన్సీల డీలర్ లు,గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్ లు,పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎల్.పి.జి డీలర్ ల దగ్గర బుకింగ్ స్టాక్,సరఫరా పై ప్రతి రోజు రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని ఈ సందర్భంగా సమావేశంలో ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు.అమెరికా–ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో చమురు, ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని, జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దని అదనపు కలెక్టర్ సూచించారు. ఎల్.పి.జి గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యా సంస్థలకు చెందిన వసతి గృహాలు, అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు సరఫరా చేయాలని ఆదేశించారు.

### స్టాక్ నిల్వ చేస్తే చర్యలు

జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ వాణిజ్య అవసరాలకు వినియోగించినా స్టాక్ నిల్వ చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు, డి.టి.లు,ఎస్. ఐ తో కూడిన 5 టీమ్ లు ఏర్పాటు చేసినట్లు , ఆ బృందం హోటళ్ళు,రెస్టారెంట్ లు తనిఖీలు చేస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని తేల్చి చెప్పారు. పౌర సరఫరాల శాఖ ఏర్పాటు చేసిన టీమ్ లు హోటళ్ళు,రెస్టారెంట్ లు తనిఖీ చేసిన సమయంలో గృహ వసరాలకు వాడే ఎల్.పి.జి.గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగించినట్లు నిర్ధారణ అయితే వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద 31 6 ఏ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కాగా ఆన్ లైన్ లో బుక్ చేసుకున్న వినియోగదారులకు డెలివరీ జరగాలని,డెలివరీ బాయ్ లు సిలిండర్లను డైవర్ట్ చేయకుండా డీలర్ లు వారికి ఆదేశాలు ఇవ్వాలన్నారు. గ్యాస్ సిలిండర్ నిర్దేశించిన పరిణామంలో గ్యాస్ సరఫరా చేయాలని,తూనికల కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.



ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బాల్ రాజ్ , పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సైదులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్, డీలర్లు భీమయ్యగౌడ్, శాంత్ కుమార్, అశోక్, ఉదయ్, దత్తాత్రేయ, భాస్కర్, శ్రీనివాస్, శాంతయ్య ,ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ యాక్షన్ ప్లాన్ విడుదల

**జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి**



**నారాయణపేట టౌన్ మార్చి 14(వుదయం ప్రతినిధి)** ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025–26 ను విడుదల చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి తెలిపారు.ఇట్టి యాక్షన్ ప్లాన్ లో బ్యాంకు అనుసంధానంతో ఆర్థిక సహాయ పథకములు రవాణా రంగం పథకం క్రింద ఇవి టూ వీలర్, ఇవి త్రి వీలర్ లు, వ్యవసాయ పథకముల క్రింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని అన్ని మండలాల, మున్సిపాలిటి పరిధి లోని షెడ్యూల్డ్ కులాల అభ్యర్ధులు,వ్యవసాయేతర పథకములకు వయస్సు 21 నుండి 50 సం. రాల వరకు వయస్సు,వ్యవసాయ ఆధారిత పథకములకు వయస్సు 21 నుండి 60 సం.రాల వయస్సు కలిగిన వారు ఆన్లైన్ ప్రక్రియ (ఇంటర్ నెట్ , మీసేవా సెంటర్) లలో ఈ నెల 17 నుండి 24 వరకు నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇట్టి అభ్యర్దుల యొక్క సంవత్సర ఆదాయం రూ. లక్షా యాభై వేలు గ్రామీణ ప్రాంతాల వారికి, రూ. రెండు లక్షలు పట్టణ ప్రాంతాలైన మున్సిపాలిటి, మున్సిపల్ కార్పొరేషన్, నగర పంచాయతీల ప్రాంతాల వారికి మించకుండా కలిగి ఉండాలన్నారు. అభ్యర్దులు ఆన్లైన్ చేసుకోవటానికి ఆధార్ కార్డ్, రేషన్ కార్డు,ఫుడ్ సెక్యూరిటీ కార్డు, కుల ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసింది), ఆదాయ ధృవీకరణ పత్రం ( మీసేవ జారీ చేసింది), శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగం పథకములకు ) ఇవి ద్విచక్ర వాహనాల కోసం ఎస్.సి.వ్యవస్థాపకులు,గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. జోమాటో, స్విగ్గి, రాపిడో, ఉబేర్ వంటి క్లెయిమ్ చెయ్యడానికి సంబంధింత సర్టిఫికెట్ సమర్పించాలన్నారు.పట్టాదార్ పాస్ బుక్ (సోలారా పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరముల భూమి అవసరం), దివ్యాంగులు (సదరం సర్టిఫికెట్), పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు అవసరమవుతాయన్నారు.

## పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**గద్వాల మార్చి 14 (వుదయం ప్రతినిధి)** పదవ తరగతి వార్షిక పరీక్షలను విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించాలని, విద్యార్థులు ఇన్విజిలేటర్లు, ఇతర ఎవరూ కూడా పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్ తీసుకురాకుండా కట్టుదిట్టంగా తనిఖీలు చేయాలన్నారు. వేసవి కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, ఫ్యాన్లు వెలుతురు ఉండేలా చూడాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ పర్యటనలో



జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి , జిల్లా పరీక్షల సమన్వయకర్త శ్రీనివాసులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆసరా గోడ పత్రిక విడుదల

మార్చి 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్‌నెస్ (ఆసరా) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన గోడ పత్రికలను జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కల్తీ ఆహారం, నకిలీ ఉత్పత్తులు, అన్యాయ వ్యాపార విధానాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినియోగ దారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థలు కూడా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం



ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, ఆసరా జిల్లా అధ్యక్షుడు రంగు భరత్, సంస్థ కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షుడు జగదీష్ పాల్గొన్నారు.

### సోమవారం16న ప్రజావాణి కార్యక్రమం రద్దు

ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 16న రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 నుంచి 18 వరకు ఐడిఓసి లో జనాభా గణనపై అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. తదుపరి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం గురించి ప్రజలకు మళ్ళీ తెలియజేయడం జరుగుతుందని, ఇట్టి విషయం గుర్తించి ప్రజలు అసౌకర్యానికి గురి కాకూడదని తెలిపారు.

## ఈ నెల 17 నుంచి ఎస్సీ కార్పొరేషన్‌కు రుణాలకు దరఖాస్తులు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**గద్వాల మార్చి 14 (వుదయం ప్రతినిధి)** షెడ్యూలు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం జోగులాంబ గద్వాల జిల్లా ఆధ్వర్యంలో షెడ్యూలు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ యువత ఆర్థిక పురోగతి సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి యాక్షన్ ప్లాన్ 2025–26 ఆర్థిక సంవత్సరం క్రింద రూ.1.00 వరకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలకు (90% సబ్సిడీ), రూ.3.00 లక్షల విలువ గల త్రి చక్ర ఎలక్ట్రికల్ ఆటో (ప్యాసింజర్/గూడ్స్) వాహనాలకు (70% సబ్సిడీ), రూ.3.00 నుండి రూ. 7.00 లక్షల వరకు(రూ.5.00 లక్షల వరకు 60% సబ్సిడీ) సోలార్ యూనివర్స్ పంప్ కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగాల యూనిట్లను లోన్ క్రింద ప్రకటించడం జరిగిందన్నారు. 21–50 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన అభ్యర్థులు ఉపాధి హామీ పథకాలకు, 21–60 సంవత్సరాలలోపు అభ్యర్థులు భూ సంబంధ, వ్యవసాయ సోలార్ పరికరాల పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల సంవత్సర ఆదాయం రూరల్ వారికి రూ.1.50 లక్షలు, అర్బన్ వారికి రూ.2.00 లక్షలు మించి ఉండరాదన్నారు. కుల, ఒక సంవత్సరంలోపు ఆదాయ ధృవ పత్రాలు, ఆధార్ కార్డ్ మరియు ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ కలిగిన దారిద్ర రేఖకు దిగువన అభ్యర్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు TGOBMMS Online portal https://tsobmms.cgg.gov.in ద్వారా



ధరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ నమోదు ప్రక్రియ ఈనెల 17 నుంచి 24 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం, రూమ్ నెం.F–8, ఒకటవ అంతస్తు, ఐడిఓసి, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## గ్యాస్ అవసరం ఉంటేనే బుకింగ్ చేసుకోవాలి

- జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు ఆందోళన చెందవద్దు
- జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా



**మహబూబ్ నగర్ మార్చి 14(వుదయం ప్రతినిధి** జిల్లా లో గృహ అవసరాలకు ఎల్.పి.జి.గ్యాస్ కొరత లేదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ వెబెక్స్ సమావేశం ద్వారా డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లాలో గ్యాస్ సరఫరా పై సమీక్షించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు డిస్టిక్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ కన్వీనర్ గా,జిల్లా ఎస్.పి., రెవెన్యూ అదనపు కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి, ఎస్.సి.,ఎస్.టి.,బి.సి., సంక్షేమ శాఖ అధికారులు, ఆయిల్ కంపెనీల ఆర్.ఎం.లు,గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి సభ్యులు గా కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే ఎల్పిజి గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు జిల్లాలో గ్యాస్ కు నిలువలు సరిపడా ఉన్నాయని పేర్కొన్నారు. యధావిధిగా సరఫరా జరుగుతూనే ఉందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేసేలా డిస్ట్రిబ్యూటర్ లు సరఫరా చేయాలని అన్నారు.

ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళు గురుకులాలు,ఆసుపత్రులు, అంగన్వాడి లు,పాఠశాలలు, గ్యాస్ సరఫరా లో సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బంది తో సమావేశం నిర్వహించి సమీక్షించాలని,గ్యాస్ అవసరం ననుసరించి బుకింగ్ చేసుకోవాలని సూచించారు. పోలీస్,పౌర సరఫరాల శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన టీమ్ లు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్ విక్రయించకుండా,గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ లను కమర్షియల్ గా వినియోగించకుండా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలని సూచించారు. జిల్లా ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా తనిఖీ లు చేపట్టి 28 సిలిండర్ లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ జిల్లా నోడల్ అధికారి సూర్య కిరణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు

### కొనసాగుతున్న తనిఖీలు

జిల్లాలో శనివారం మహబూబ్ నగర్ పట్టణం,జడ్చర్ల, దేవర కద్ర పట్టణాల్లో పౌర సరఫరాల డి టి.లు,అధికారులు,పోలీస్ శాఖ అధికారుల తో ఏర్పాటు చేసిన 4 టీమ్ లు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో వాణిజ్య పరంగా వినియోగిస్తున్న 41 డొమెస్టిక్ సిలిండర్ లను స్వాధీనం చేసుకుని 32 కేసులు నమోదు చేసినట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రత్యేక కార్యాచరణ

**మహబూబ్ నగర్ మార్చి 14(వుదయం ప్రతినిధి)** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధి శాఖ ద్వారా శుక్రవారం 9 వ రోజు కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో శానిటేషన్ మెరుగుపరచడం, దోమల నివారణ కోసం ఫాగింగ్, గ్రామాల్లో ఉన్న నర్సరీల నిర్వహణ పనులను గుర్తించి వాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నారు.మహబూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 16 మండలాల్లో 423 గ్రామపంచాయతీలు ఉండగా, వాటిలో మొత్తం 423 నర్సరీలు ఉన్నాయి. అందులో 354 నర్సరీలలో నిర్వహణ పనులను గుర్తించి చేపట్టారు. జిల్లాలో అన్ని గ్రామపంచాయతీల్లో నిర్వహించిన సర్వేలో మొత్తం 9,082 వీధి కుక్కలను గుర్తించగా, వాటిలో 26 కుక్కలకు స్టెరిలైజేషన్ టీకాలు ఇచ్చారు.అడ్డకల్ మండలంలో మొత్తం 17 గ్రామపంచాయతీలు ఉండగా, 17 నర్సరీలు ఉన్నాయి. వీటిలో 4 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలు మరియు 37 నర్సరీలు ఉన్నాయి. కార్యక్రమం సందర్భంగా 7 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామపంచాయతీల్లో 990 వీధి కుక్కలను గుర్తించారు. భూత్పూర్ మండలంలో 19 గ్రామపంచాయతీలలో , 19 నర్సరీలు ఉండగా వాటిలో 15 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 591 వీధి కుక్కలను గుర్తించారు. సి.సి.కుంట మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉండగా, వాటిలో 18 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించి చేపట్టారు. గ్రామాల్లో 460 వీధి కుక్కలను గుర్తించారు.

### నర్సరీ పనులు , నీరుపారుదల కార్యక్రమాలు

దేవరకద్ర మండలంలో 18 గ్రామపంచాయతీలు ఉండగా, అన్ని గ్రామపంచాయతీలలో డ్రై డే పాటించారు. మండలంలో 18 నర్సరీలు వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 468 వీధి కుక్కలను గుర్తించారు. కార్యక్రమం భాగంగా గుడిబండ గ్రామ పంచాయతీలో నర్సరీ పనులు మరియు నీరుపారుదల కార్యక్రమాలు నిర్వహించారు.గండీడ్ మండలంలో 27 గ్రామపంచాయతీలలో 27 నర్సరీలు ఉండగా, వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 680 వీధి కుక్కలను గుర్తించారు. హన్వాడ మండలంలో 35 గ్రామపంచాయతీలు ఉండగా, అన్ని గ్రామపంచాయతీలలో డ్రై డే పాటించారు. మండలంలో 35 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 552 వీధి కుక్కలను గుర్తించారు. అందులో 21 కుక్కలకు టీకాలు ఇచ్చి స్టెరిలైజేషన్ కార్యక్రమాలు నిర్వహించలేదు.

జడ్చర్ల మండలంలో 45 గ్రామపంచాయతీలు ఉండగా, అన్ని గ్రామపంచాయతీలలో డ్రై డే పాటించారు. మండలంలో 45 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 1,998 వీధి కుక్కలను గుర్తించారు. కోయిల్‌కొండ మండలంలో 44 గ్రామపంచాయతీలకు గాను 44 నర్సరీలు ఉండగా, వాటిలో 30 నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 389 వీధి కుక్కలను గుర్తించారు. కౌకుంట్ల మండలంలో 12 గ్రామపంచాయతీలలో 12 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 160 వీధి కుక్కలను గుర్తించారు.

మహబూబ్‌నగర్ మండలంలో 24 గ్రామపంచాయతీలలో 24 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 550 వీధి కుక్కలను గుర్తించారు. మిడ్జిల్ మండలంలో 24 గ్రామపంచాయతీలు 24 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 497 వీధి కుక్కలను గుర్తించారు. మొహమ్మదాబాద్ మండలంలో 22 గ్రామపంచాయతీలలో 22 నర్సరీలు వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 320 వీధి కుక్కలను గుర్తించారు. మూసాపేట్ మండలంలో 15 గ్రామపంచాయతీలలో 15 నర్సరీలు ఉండగా వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 68 వీధి కుక్కలను గుర్తించారు. నవాబ్‌పేట్ మండలంలో 42 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో 42 నర్సరీలు ఉన్నాయి. అన్ని నర్సరీలలో నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 711 వీధి కుక్కలను గుర్తించారు. రాజాపూర్ మండలంలో 24 గ్రామపంచాయతీలలో 24 నర్సరీలు ఉండగా, వాటన్నిటిలోనూ నిర్వహణ పనులు గుర్తించారు. గ్రామాల్లో 711 వీధి కుక్కలను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు.



## గద్వాల ఎమ్మెల్యే కుమారుడి వివాహానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**గద్వాల మార్చి 14 (వుదయం ప్రతినిధి)** గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి, ఐశ్వర్యల వివాహ మహోత్సవం సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు గద్వాలలో పర్యటించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో శనివారం ఉదయం నుంచే హెలిపాడ్ నుంచి కళ్యాణ వేదిక వద్దకు చేరుకునే మార్గంలో పటిష్ఠ పోలీసు బందోబస్తును నియమించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హెలికాప్టర్లో గద్వాలకు చేరుకున్నారు. కలెక్టరేట్ సమీపంలో ఉన్న హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రికి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, పలువురు ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు, మొక్కలు అందజేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఐజ రహదారిలో ఉన్న వివాహ వేదిక వద్దకు పటిష్ఠ పోలీస్ బందోబస్తు నడుమ ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో చేరుకున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణ వేదిక వద్దకు చేరుకోగానే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, పలువురు నాయకులు సాదరంగా స్వాగతం పలికారు. ఇంటిలిజెన్సీ అధికారులు, పోలీస్ బందోబస్తుతో కళ్యాణ వేదిక పైకి చేరుకున్న ముఖ్యమంత్రి నూతన దంపతులకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరులు సీఎం ఆశీర్వాదం తీసుకున్నారు. ముఖ్యమంత్రి రాకతో వివాహానికి వచ్చిన అశేష జనం సందడి చేయగా సీఎం రేవంత్ రెడ్డి వారికి అభివాదం చేస్తూ నమస్కరించారు. అనంతరం కల్యాణ వేదిక పక్కన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్ హౌస్ లో సీఎంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పెళ్లి విందు ఆరగించారు. భోజనం అనంతరం తిరిగి హెలిపాడ్ వద్దకు చేరుకున్న సీఎంకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యుడు మల్లు రవి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు ప్రజా ప్రతినిధులు, జోగులాంబ జోన్ డిఐజి ఎల్. ఎస్. చౌహాన్, జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పి శ్రీనివాసరావు, ఇతర అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ

**మహబూబ్ నగర్ మార్చి 14(వుదయం ప్రతినిధి)** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కేంద్రంలో ఎం .జి.రోడ్డులో నున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలైన తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో వెంటిలేషన్ తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. తొలుత వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ప్రశ్నా పత్రం డిస్ట్రిబ్యూషన్ తనిఖీ చేసి సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ వెంట డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.



## సీఎం పర్యటనకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు

### పర్యవేక్షించిన డీఐజీ ఎల్ .ఎస్. చౌహాన్

**గద్వాల మార్చి 14 (వుదయం ప్రతినిధి)** గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడి వివాహ మహోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు శనివారం గద్వాలలో పర్యటించారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించింది. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో ఉదయం నుంచే హెలిపాడ్ నుండి కళ్యాణ వేదిక వరకు ఉన్న మార్గమంతా పోలీసులు కట్టుదిట్టంగా భద్రతా బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్య కూడళ్ల వద్ద అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించడంతో పాటు, కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేశారు. కార్యక్రమ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం సమయంలో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా గద్వాలకు చేరుకోగా, కలెక్టరేట్ సమీపంలోని హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జోగులాంబ జోన్ డీఐజీ ఎల్. ఎస్. చౌహాన్, జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ముఖ్యమంత్రిని ఘనంగా స్వాగతించారు. డీఐజీ పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన సమగ్ర పోలీస్ బందోబస్తు కారణంగా ముఖ్యమంత్రి పర్యటన ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా, ప్రశాంతంగా కొనసాగింది. పోలీస్ శాఖ సమన్వయంతో చేపట్టిన భద్రతా చర్యలు, పర్యటన విజయవంతంగా ముగియడంలో ప్రధాన పాత్ర పోషించాయి.

# వినియోగదారులు అపోహలు నమ్మొద్దు

- జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదు
- జిల్లా కలెక్టర్ అంకిత్
- పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుంది
- ఎస్పీ రోహిత్ రాజు
- గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీల యజమానులతో గ్యాస్ సరఫరాపై సమీక్షా సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చ్ 14 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, గ్యాస్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. గ్యాస్ కొరత ఉందన్న వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఐడీఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పౌరసరఫరాలు, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్య, పోలీస్ శాఖలు, వివిధ సంక్షేమ గురుకులాల అధికారులు, ఎల్పీజీ సేల్స్ అధికారులు, జిల్లాలోని గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీల యజమానులతో గ్యాస్ సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ వినియోగదారులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా జరుగుతోందన్నారు. ఆసుపత్రులు, విద్యా సంస్థలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు వంటి అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట్ల అత్యవసర సేవల కోసం అవసరమైన గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

జిల్లాలో ప్రస్తుతం మొత్తం 26 గ్యాస్ పంపిణీ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అందులో హెచ్‌పీసీఎల్ – 14, బీపీసీఎల్ – 05, ఐఓసీఎల్ – 07 గ్యాస్ పంపిణీ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 4,69,075 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని వివరించారు. వాటిలో సింగిల్ సిలిండర్ కనెక్షన్లు – 2,41,175, డబుల్ సిలిండర్ కనెక్షన్లు – 98,868, దీపం కనెక్షన్లు – 53,405, సీఎస్ఆర్ కనెక్షన్లు – 2,465, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పీఎంయూవై కనెక్షన్లు – 73,162 ఉన్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ రీఫిల్ బుకింగ్‌కు 45 రోజుల వ్యవధి ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల వ్యవధి అనంతరం మాత్రమే రీఫిల్ బుకింగ్‌కు అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ విషయంపై గ్యాస్ వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు డెలివరీ అథెంటికేషన్ కోడ్ డీఏసీ వస్తుందని, ఆ కోడ్‌ను గ్యాస్ డెలివరీ ప్రతినిధికి తెలిపిన తరువాతే గ్యాస్ సిలిండర్ అందజేయబడుతుందని తెలిపారు గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట్ల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి గ్యాస్ వినియోగాన్ని పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా హోటళ్లు, కమర్షియల్ సంస్థలు గృహ వినియోగానికి కేటాయించిన సబ్సిడీ సిలిండర్లను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. హోటళ్లు మరియు కమర్షియల్ ప్రాంతాల్లో గ్యాస్ వినియోగం కోసం కమర్షియల్ సిలిండర్లు లేదా ఇతర ప్రత్యామ్నాయ అవకాశాలను వినియోగించేలా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో డిస్ట్రిక్ట్ లెవెల్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్యాస్ సరఫరా ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి గ్యాస్ పంపిణీ కేంద్రం వద్ద అవసరమైతే ఒక వీఆర్ఓ, ఒక కానిస్టేబుల్‌ను నియమించి గ్యాస్ డెలివరీలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు . డీలర్లు ప్రతిరోజు గ్యాస్ నిల్వలు, బుకింగ్ స్థితి, డెలివరీ వివరాలు వంటి సమాచారాన్ని ప్రభుత్వానికి అందించాలని సూచించారు.జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణాను అరికట్టేందుకు, ప్రజలకు పారదర్శకంగా గ్యాస్ సిలిండర్లు అందేలా డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్న వ్యాపారాలు చేసే వారికీ అవసరమైన 5కేజీ ల సిలెండర్ లను సప్లై చెయ్యాలన్నారు.ప్రతి వినియోగదారునికి అవసరమైన గ్యాస్ సిలిండర్లు సమయానికి అందేలా డిస్ట్రిబ్యూటర్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ గ్యాస్ సరఫరా ప్రక్రియ ప్రజలకు అంతరాయం లేకుండా కొనసాగేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రతి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్యాస్ సిలెండర్ల రవాణా సమయం లో జాగ్రత్తలు పాటించాలని, రోజువారీ గ్యాస్ సిలిండర్ల స్టాక్ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్యాస్ గోదాముల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. అధికారుల తనిఖీల సమయంలో ఎవరైనా అడ్డంకులు కలిగించినా లేదా దాడులకు ప్రయత్నించినా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు గ్యాస్ సరఫరా సంబంధిత ఏవైనా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలు లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో గ్యాస్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని, ప్రతి వినియోగదారునికి సమయానికి గ్యాస్ సిలిండర్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి ,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, పౌరసరఫరాల శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా ఫలితాల్లో అగ్రస్థానంలో
# సాయిస్ఫూర్తి అటానమస్

ఖమ్మం జిల్లాలో బీటెక్ మొదటి సంవత్సరం/ ఎంబీ ఏ మొదటి సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాల్లోఅగ్రస్థానంలో నిలిచిన సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు





సత్తుపల్లి ,మార్చ్ 14 ( వుదయం ప్రతినిధి )

సత్తుపల్లి బి గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల బిటెక్ మొదటి సంవత్సరం/యం బి ఏ మొదటి సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలు జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ( జేఎన్టీయూ )హైదరాబాద్ వారి అనుమతితో నేడు ప్రకటించడం జరిగింది. దీనిలో సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేసారని కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ శ్రీ దాసరి ప్రభాకర్ రెడ్డి , మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషా రత్నకుమారి ఓ ప్రకటనలో తెలియజేసారు.

బ్రాంచీల వారీగా విద్యార్థులు సాధించిన ఫలితాలు 01)ట్రిపుల్ ఈ

1) 25సి51ఏ0208 ఎక్కిరాల శిరీష 7.67 71.7% 1వ

2) 25సి51ఏ0222 పేటేటి లక్ష్మీ కార్తీక్ 7.67, 71.7% 1వ

3) 25సి51ఏ0206 చాడ దీపక్ 7.33 68.3% 2వ 02)ఈసిఈ

1) 25సి 51ఏ0415 గుగులోతు గణేష్ 9.43 89.3% 1వ

2) 25సి51ఏ0454 అరిచేపల్లి సాయికుమార్ 8.86 83.6% 2వ

3) 25సి51ఏ 0417 జానపాటి అనురాధ 8.87 80.7% 3వ

03)సియస్ సి

1) 25సి51ఏ0569 పాలెం రమ్యస్ఫూర్తి 9.7 92% 1వ

2) 25సి 51ఏ0525 గుదే రమ్యకృష్ణ 8.9 84% 2వ

3) 25సి 51ఏ 0575 రెసోజు నాగవెంకట సాయిశృతి 8.6 81% 3వ 04)సియస్ యం

1) 25సి51ఏ6606 బమ్మిడి కళాంజలి 9.25 87.5% 1వ

2) 25సి51ఏ 6628 కోడిగంటి సత్యవాణి 9.1 86% 2వ

3) 25సి51ఏ 6633 మహమ్మద్ ఐనస్ జోహా 8.95 84.5% 3వ

4) 25సి51ఏ 6643 రంగిశెట్టి చంద్రిక 8.95 84.5% 3వ

05) ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్

1) 25సి51ఏ7212 చాగంరెడ్డి దివ్యవాణి 9.25 87.5% 1వ

2) 25సి 51ఏ7248 పఠాన్ సునేలి 9.05 85.5% 2వ

3) 25సి51ఏ7251 పోలిశెట్టి వైష్ణవిసత్య 9.0 85% 3వ

06)యంబిఏ

1) 25సి51ఈ0024 కిష్టం సాయికృష్ణ 8.59 80.9% 1వ

2) 25సి51ఈ0043 పిల్లెం కృష్ణవేణి 8.52 80.2% 2వ

3) 25సి 51ఈ0046 పొన్నంపల్లి మధుమిత 8.37 78.7% 3వ అను సెమిస్టర్ గ్రేడ్ పాయింట్ అవేరేజ్

తో బ్రాంచీల వారీగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి ,విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లీదండ్రులు విద్యార్థినీ,విద్యార్థుల కృషి అభినందనీయమని చెప్పారు. కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో ఫస్ట్ క్లాస్ విత్ డిస్టింక్షన్ లో తమ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అధిక మార్కులు సాధించిన వారికి గ్రేడ్ పాయింట్స్ కేటాయించడం జరుగుతుందని చెప్పారు. పరీక్షలు విజయానికి ఒక సోపానం దానికి మీ శాయశక్తులా కృషి చేయడం వల్ల మీకృషి మీకు అద్భుతమైన ఫలితాలు తెస్తుంది. విద్యపై దృష్టి కేంద్రీకరించి సానుకూలంగా,ప్రశాంతంగా పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి ఆత్మవిశ్వాసంతో ఉండాలని కోరారు.

విద్యార్థినీ,విద్యార్థులు పట్టుదలతో చదువుకొని అత్యధిక మార్కులు సాధించి సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థినీ, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యతో పాటు వైజ్ఞానిక,సృజనాత్మకత ప్రతిభను వెలికి తీస్తుందన్నారు. ఇంజనీరింగ్ విద్య ఉత్తీర్ణత మీ జీవితానికి గొప్ప మలుపు అన్నారు. తల్లీదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థినీ,విద్యార్థులు తల్లీదండ్రులు కలలను నిజం చేయాలనీ కోరారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. కళాశాల కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ పాముల.శేఖర్ బాబు , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి.శేషా రత్నకుమారి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్.యాకూబ్ , కళాశాల సైన్స్ & హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ షేక్.మీరాసాహెబ్ మరియు అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు మొదలగువారు విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు/శుభాకాంక్షలు తెలియజేసారు.

# ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 14 (వుదయం ప్రతినిధి)** జిల్లాలో నిర్వహిస్తున్న పదవ తరగతి వార్షిక పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. శనివారం పాల్వంచ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత బాలికల అభ్యుదయ పాఠశాల పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు సక్రమంగా నిర్వహించబడుతున్నాయా అనే అంశాలను పరిశీలించి, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, ఫర్నిచర్ తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాలలో విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత బాలికల అభ్యుదయ పాఠశాలలో మొత్తం 210 మంది విద్యార్థులకు గాను 209 మంది హాజరు కాగా, ఒకరు గైహాజరయ్యారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 135 మంది విద్యార్థులకు గాను 131 మంది హాజరుకాగా, నలుగురు గైహాజరయ్యారు.

విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా మొత్తం 12,740 మంది విద్యార్థులు నమోదు కాగా, వారిలో 12,701 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 39 మంది విద్యార్థులు గైహాజరయ్యారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 12,720 మందికి గాను 12,687 మంది హాజరుకాగా, 33 మంది గైహాజరయ్యారు. అలాగే ప్రైవేట్ అభ్యర్థుల్లో 20 మందికి గాను 14 మంది హాజరుకాగా, 6 మంది గైహాజరయ్యారు. జిల్లాలో మొత్తం హాజరు శాతం 99.74 శాతంగా నమోదైంది. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 (బి) అమలులో ఉందని, అనుమతి లేని వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పరీక్షలు సజావుగా నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీలు కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో కలెక్టర్ హైమావతి ఆకస్మిక తనిఖీ

## విద్యార్థుల భోజన నాణ్యతపై ఆరా



**సిద్దిపేట, మార్చి 14 (వుదయం ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే అన్నం, చిక్కుడుకాయ కూర, టమాట పప్పు, రసం మరియు పెరుగులను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. టమాట పప్పు నాణ్యతను మరింత మెరుగుపరచాలని వంట సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన 'కామన్ డైట్ మెనూ'ను తప్పనిసరిగా పాటించాలని, వండిన ప్రతి వంటకం రుచికరంగా ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులు కడుపునిండా, సంతృప్తిగా తినేలా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని స్పెషల్ ఆఫీసర్ (SO) ను ఆదేశించారు. ప్రతిరోజూ విద్యార్థుల హాజరుకు అనుగుణంగా వంట సరుకులను సమకూర్చాలని, భోజనం, వసతి మరియు చదువు విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఎస్ఓకు దిశానిర్దేశం చేశారు.



# నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

- జిల్లా కలెక్టర్ కె. హైమావతి
- 99 రోజుల కార్యాచరణలో భాగంగా నర్మెటలో క్షేత్రస్థాయి పరిశీలన

**సిద్దిపేట, మార్చి 14 (వుదయం ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, శనివారం నంగునూరు మండలం నర్మెట గ్రామంలోని పల్లె ప్రకృతి వనం మరియు నర్సరీని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నర్సరీలో మొక్కల పెంపకం, నిర్వహణ తీరును ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. నర్సరీలోని మునగ, గులాబీ, గన్నేరు, కానుగ, అడవి తంగేడు మొక్కలను పరిశీలించిన కలెక్టర్, మొక్కల ఎదుగుదలకు కేవలం సహజ సిద్ధమైన ఎరువులను మాత్రమే వాడాలని సూచించారు. ఇక్కడ పెంచుతున్న మునగ మొక్కలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో సైతం చల్లని వాతావరణాన్ని ఇచ్చే కానుగ మొక్కల పెంపకాన్ని మరింత పెంచాలని ఆమె తెలిపారు.ఎండలు ముదురుతున్న నేపథ్యంలో నర్సరీలోని ప్రతి మొక్కకు క్రమం తప్పకుండా నీరు అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే సీజన్ కోసం అవసరమైన మెటీరియల్‌ను ఇప్పుడే సమకూర్చుకోవాలని, గ్రామంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బందిదేనని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో గ్రామంలో వీధి కుక్కల సర్వే మరియు వ్యాక్సినేషన్ ప్రక్రియ పురోగతిపై ఆరా తీశారు.

## పదో తరగతి పరీక్షలు పారదర్శకంగా జరగాలి



సిద్దిపేట జిల్లాలో పదవ తరగతి (SSC-2026) వార్షిక పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిద్దిపేట అర్బన్ మండలంలోని రంగధాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు నంగునూరు మండలం రాజగోపాల్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.బోర్డు మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేని ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా ఏర్పాట్లు ఉండాలని చీఫ్ సూపరింటెండెంట్లను కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష గదులలో ఎటువంటి పుస్తకాలు, మాస్ కాపీయింగ్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు.పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లను అనుమతించబోమని, విద్యార్థులను మరియు సిబ్బందిని పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ కఠినంగా అమలు చేయాలని, పోలీసు బందోబస్తు నిర్వహించాలని పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



## దొంగతనం కేసులో నలుగురు అరెస్ట్

రూ.13.35 లక్షల సొత్తు స్వాధీనం

**సూర్యాపేట, మార్చి 14(వుదయం )** ఆత్మకూరు మండలంలో జరిగిన రాబరీ కేసును సూర్యాపేట జిల్లా సీసీఎస్, ఆత్మకూరు పోలీసులు చేదించి నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ నరసింహ (ఐపీఎస్) తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కోదాడ, సూర్యాపేట ప్రాంతాలకు చెందిన కంచుకొమ్ముల సంతోష్, కంచుకొమ్ముల గణేష్, షేక్ నస్రీన్, కంచుకొమ్ముల సాయికిరణ్ ముఠాగా ఏర్పడి ఆటోలు దొంగిలించి వాటితో తిరుగుతూ వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని బెదిరించి ఆభరణాలు దొంగిలించే వారని తెలిపారు. ఈ నెల 6న ఆత్మకూరు మండలంలోని కోటి నాయక్ తండ వద్ద ఒక వృద్ధురాలిని బెదిరించి వెండి గొలుసు దొంగిలించిన కేసులో వీరిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3 లక్షల విలువైన 18 గ్రాముల బంగారం, రూ.5 లక్షల విలువైన 1.5 కిలోల వెండి, రూ.4 లక్షల విలువైన మూడు ఆటోలు, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై వివిధ పోలీస్ స్టేషన్లలో మొత్తం తొమ్మిది కేసులు ఉన్నట్లు గుర్తించినట్లు ఎస్పీ వెల్లడించారు. కేసు ఛేదించడంలో ప్రతిభ చూపిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్ తదితర పోలీసులను ఎస్పీ అభినందించారు.

## వీరభద్రుడి సన్నిధిలో బంగారు తొడుగు పూజలు



**జిన్నారం మర్చి 14 ( వుదయం ప్రతినిధి)** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన ఉత్సవాల్లో వీరభద్రుడికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బంగారు తొడుగు అలంకరించి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రుద్రాభిషేకం పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి ఈవో శశిధర్ గుప్తా పాలకమండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు



**పెద్దపల్లి మార్చి 14 (వుదయం ప్రతినిధి)** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్‌ఎఫ్) ఆర్థిక ఊరట కలిగిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శనివారం నియోజకవర్గానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 238 మంది సీఎంఆర్‌ఎఫ్ లబ్దిదారులకు రూ. 75 కోట్ల 88 లక్షల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు రూ. 1000 కోట్లు పైచిలుకు అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నామని అన్నారు. జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లు నూగిళ్ల మల్లయ్య, బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్ లు కూర మల్లారెడ్డి, ప్రకాశ్ రావు, సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్ర్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి మార్చి 14(వుదయం జిల్లా ప్రతినిధి):** జిల్లాలోని జంగేడు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం తనిఖీ చేశారు జంగేడు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రంలో ఉన్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా హాళ్లను సందర్శించి, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లును అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత, భద్రత వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.పరీక్షలు పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఒత్తిడికిలోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజేందర్, పరీక్షా కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## ఈ కూరగాయతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు

మన వంటింట్లో తరచూ కనిపించే బీరకాయ కేవలం ఒక కూరగాయ మాత్రమే కాదు. అద్భుతమైన ఔషధ గని. ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, పీచు పదార్థాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ,



పొటాషియం, ఫోలెట్ వంటి విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అంతేకా కుండా బీరకాయలో నీటి శాతం ఎక్కువగా ఉటుంది. ఇందులో కేలరీల సంఖ్య కూడా తక్కువగా ఉంటుంది. తరచూ దీన్ని ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణక్రియ మెరు గుపడుతుంది. మధుమేహం నియంత్రణ: బీరకాయలో ఉండే కొన్ని ప్రత్యేక పోషకాలు రక్తంలోని చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడంలో సహాయపడ తాయి. ముఖ్యంగా 'నేతి బీరకాయ' డయాబెటిస్ రోగులకు ఇన్సులిన్ లాంటి మేలును చేకూరుస్తుంది.జీర్ణ క్రియ, మలబద్ధకం: ఇందులో నీటి శాతం మరియు ఫైబర్ (పీచు) అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. దీర్ఘకాలిక మలబద్ధకంతో బాధ పడేవారు బీరకాయను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది పొట్టలోని మలినా లను క్లీన్ చేసి గ్యాస్ సమస్యలను తగ్గిస్తుంది. బరువు తగ్గడం, బెల్లీ ఫ్యాట్: బీరకాయలో క్యాలరీలు చాలా తక్కువ. ఇది తిన్న తర్వాత కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తుంది, దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారు మరి యు పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును కరిగించుకోవాలనుకునే వారికి ఇది ఒక 'సూపర్ ఫుడ్'. , గుండె ఆరోగ్యం: బీరకాయలో ఉండే బీటా కెరోటిన్ కంటి చూపును మెరుగు పరుస్తుంది. అలాగే, ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె పనితీ రును మెరుగుపరుస్తుంది. రక్తపోటును నియంత్రించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. చర్మ సౌందర్యం: రక్తశుద్ధి చేయడం లో బీరకాయ సహాయపడుతుంది. దీనివల్ల మొటిమ లు, మచ్చలు తగ్గి చర్మం కాంతివంతంగా మారుతుంది. లోపలి నుండి శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడం వల్ల చర్మం తాజాగా కనిపిస్తుంది. తక్కువ ధరలో లభించే ఈ బీరకాయను వారంలో కనీసం రెండు సార్లు ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల పైన పేర్కొన్న ఎన్నో ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు.

## ఈ టైంలో పండ్లు తింటే.. రోగాలకు రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానించినట్లే!

పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని అంద రికీ తెలుసు. అందుకే రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను తొలగిం చుకోవచ్చు. పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి. పండ్లు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని అంద రికీ తెలుసు. అందుకే



రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను తొల గించుకోవచ్చు. పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరో గ్యాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తాయి. ఆసక్తికరంగా, పండ్లు కూడా మనల్ని ఎన్నో వ్యాధుల నుంచి దూరంగా ఉంచుతాయి. అయితే పండ్లు ఏ సమ యంలో తింటారు అనే దానిపై ఆరోగ్యానికి వాటి ప్రయోజనాలు అందే విధానం ఆధార పడి ఉంటుంది. ముఖ్యంగా పండ్లు తినే ముందు తగిన శ్రద్ధ చూప కపోతే లేనిపోని ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. తరచుగా పండ్లు తినేటప్పుడు అందరూ చేసే పెద్ద తప్పు.. కడుపు నిండా భోజనం చేసిన తర్వాత పండ్లు తినడం. అయితే ఇది ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పండ్లలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది. రు తినే ఆహారం జీర్ణం కావడానికి ఫైబర్ సహాయపడుతుంది. భారీ ఆహారాలలో ప్రోటీన్, కొవ్వు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందువల్ల భోజనానికి ముందు ఎప్పుడూ పండ్లు తినకూ డదు. రు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే భోజనం తర్వాత పండ్లు తినడం మానుకోవాలి. ఉదయం అల్పా హారంగా లేదా మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో ఆకలిగా ఉన్నప్పుడు పండ్ల ముక్కలు తింటే సరిపోతుంది.

## కళ్లు చెప్పే సంగతులు..

మన శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన భాగం. కాలేయం ఆరోగ్యంగా ఉంటే మొత్తం శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కాలేయంలో ఏవైనా సమస్యలు ఉంటే క్రమంలో ఆరోగ్యంపై రోగాలు దాడి చేస్తాయి. అయితే కాలేయం దెబ్బతిన్నట్లు ముందస్తు సంకేతాలు ఏ కనిపించవు. మన శరీరంలో కాలేయం ఒక ముఖ్యమైన భాగం. కాలేయం ఆరోగ్యంగా ఉంటే మొత్తం శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కాలేయంలో ఏవైనా సమస్యలు ఉంటే క్రమంలో ఆరోగ్యంపై రోగాలు దాడి చేస్తాయి. అయితే కాలేయం దెబ్బతిన్నట్లు ముందస్తు సంకేతాలు ఏ కనిపించవు. అందుకే కాలేయాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. కాలేయం విష పదార్థాలను తొలగించడంలో, ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. కాలేయం దెబ్బతిన్నట్లయితే, తీవ్రమైన సమస్యలు తలెత్తవచ్చు. సాధార ణంగా కాలేయం దెబ్బతినడానికి అనేక కారణాలు ఉన్నాయి. కాలే య సమస్యల లక్షణాలు సాధార ణంగా వెంటనే స్పష్టంగా కని పించవు. లక్షణాలు కనిపించ డానికి చాలా సమయం పడుతుంది. అయితే మన ఒంట్లో ఓ అవయవం దీని ఆరోగ్యం గురించి ముందస్తు హెచ్చరికలు ఇస్తుంది.కాలేయం ఎక్కువగా క్షీణించడం ప్రారంభిస్తే దాని లక్షణాలు మన కళ్ళలో కనిపిస్తాయి. దీని వల్ల కళ్ళు నేరుగా ప్రభావితమ వుతాయి. కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. దీనిని మనం కామెర్లు అని పిలుస్తాం. కామెర్లు కాలేయం దెబ్బతింటుందని సూచించే ప్రధాన సంకేతం. అత్యంత సాధారణ లక్షణం కళ్ళు పసుపు రంగులోకి మారడం. దీనిని కామెర్లు అంటారు. అందువల్ల కళ్ళు పసుపు రంగులోకి మారితే దానిని తేలికగా తీసుకోకూడదు. శరీరంలో బిలిరుబిన్ అనే పసుపు వర్ణద్రవ్యం అధికంగా పేరుకుపోయిన పుడు ఇది జరుగుతుంది. దీని వల్ల కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. ఈ లక్షణం కనిపిస్తే అస్సలు విస్మరించవద్దు.



## కోమలమైన చర్మానికి..!



వాతావరణం ఎలా ఉన్నా సరే.. కొందరి చేతులు, కాళ్లు పొడిబారి పగులుతుంటాయి. ఇలాంటప్పుడు ఈ సింపుల్ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు. కాళ్లు, చేతులపై మృతకణాలు పేరుకున్నప్పుడు కూడా చర్మం పొడిబారి నిర్జీవంగా కనిపి స్తుంది. అందుకే వాటిని తొలగించుకునేందుకు ఇంట్లో తయారుచేసుకునే కొన్ని ప్యాక్స్, స్క్రబ్స్ అప్లై చేసుకుంటే ఫలితం ఉంటుంది. చర్మం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. రాత్రి పడుకునే ముందు కొబ్బరి నూనెను చేతులు, కాళ్లు, పాదాల కు రాసుకొని మర్దన చేసుకో వాలి. ఇలా ప్రతిరోజూ చేయడం వల్ల పొడిబారిన చర్మం తిరిగి మృదువుగా మారుతుందట. గోరువెచ్చని నీటిలో కొద్దిగా వంటసోడా, ఏదైనా కొన్ని చుక్కల అత్యవసర నూనెను వేయాలి. కొన్ని గులాబీ రేకలూ వేసుకో వచ్చు. ఇందులో చేతులు, కాళ్లను ఓ పది నిమిషాల పాటు ఉంచి తీసేయాలి. ఇలా చేయడం వల్ల కాళ్లు, చేతుల చర్మం మృదువుగా మారుతుందంటున్నారు నిపుణులు. గోరువె చ్చని నీటిలో కొద్దిగా ఎప్సమ్ సాల్ట్ వేసుకుని అందులో చేతులు, కాళ్లను కాసేపు ఉంచాలి. పదినిమిషాల తర్వాత బయటికి తీసి కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఆయా భాగాలకు తేమ అందుతుందట. రాత్రి పడు కునే ముందు ఆలివ్‌నూనెను కాళ్లు,చేతులకు రాసుకుని, మర్దన చేసుకున్నా మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నా రు నిపు ణులు.

## గర్భధారణలో ఉమ్మనీరు.. జాగ్రత్తలు తప్పనిసరి

గర్భస్థ శిశువు ఆరోగ్యంగా పెరగడంలో ఉమ్మనీరు కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం ద్రవం మాత్రమే కాదు, తల్లి గర్భంలో బిడ్డకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. బాహ్య ఒత్తిళ్ల నుండి శిశువును కాపాడటమే కాకుండా, ఎటువంటి ఇన్‌ఫెక్షన్లు సోకకుండా ఈ నీరు రక్షణని స్తుంది. బిడ్డ ఎదుగుదలకు అవసరమైన వెచ్చద



నాన్ని, కదలికలకు కావాల్సిన సౌకర్యాన్ని ఇది అందిస్తుంది. అయితే, ఈ ఉమ్మనీరు ఉండాల్సిన పరిమాణం కంటే ఎక్కువగా ఉంటే తల్లికి ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి. ముఖ్యంగా పొట్ట ఎక్కువగా పెరగడం వల్ల ఊపిరి తీసు కోవడంలో ఇబ్బంది లేదా ఆయాసం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఏడో నెల దాటిన తర్వాత ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. దీనివల్ల గర్భిణీలు రోజువారీ పనులు చేసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఉమ్మనీరు అధికంగా ఉండటం వల్ల కేవలం తల్లికే కాదు, బిడ్డకు కూడా ప్రమాదాలు పొంచి ఉన్నాయి. దీనివల్ల గర్భాశయంపై ఒత్తిడి పెరిగి, నిర్ణీత సమయం కంటే ముందే నొప్పులు వచ్చే అవకాశం ఉంది. ఇలా నెలలు నిండకుండానే ప్రసవం జరగడం వల్ల శిశువు ఆరోగ్యం దెబ్బతింటుంది. కొన్ని తీవ్రమైన పరి స్థితుల్లో బిడ్డ ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తు న్నారు. అందుకే గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకో వడం ఎంతో ముఖ్యం.అల్ట్రాసౌండ్ స్కాన్ ద్వారా ఉమ్మనీటి స్థాయిని ఎప్పటికప్పుడు పర్య వేక్షించుకోవాలి. స్వల్ప తేడాలు ఉన్నప్పుడే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఎటువంటి అనర్థాలు జరగకుండా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వ వచ్చు. ఏ చిన్న అసాధారణ లక్షణం కనిపించినా వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం ఉత్తమం.

## వీటిని నానబెడితేనే మంచిదట!

ఒక్కో పదార్థాన్ని తినే పద్ధతి ఒక్కోలా ఉంటుంది. ఈ క్రమంలో డ్రైఫ్రూట్స్, గింజలు.. వంటి కొన్ని పదార్థాల్ని నేరుగా తినేస్తుంటాం. అయితే వీటిని పచ్చిగా కంటే నానబెడితే ఈ పదార్థాల్లోని పోషకాలు రెట్టింపయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయంటున్నారు నిపుణులు. వీటిని తీసుకోవడం వల్ల ఈ పోషకాలు శరీరానికి అంది.. సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని చెబుతున్నారు. మరి, ఏయే పదార్థాల్ని తినే ముందు నానబెట్టడం మంచిదో తెలుసుకుందామా? చాలామంది కిస్‌మిస్‌లు నేరుగా తినేస్తుంటారు. కానీ వాటిని రాత్రంతా నీటిలో నానబెట్టుకొని తీసుకోవడం మరీ మంచిదంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల వీటిలో ఉండే ఐరన్, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు.. మొదలైన వాటిని ట్ల స్థాయులు శరీరం సులభంగా గ్రహిస్తుందని చెబుతున్నారు. సబ్జా గింజల్ని నానబెట్టుకొనే తీసుకుం



టుంటారు చాలామంది. ఇవి అరుగుదలను ప్రేరేపించడంతో పాటు శరీరాన్ని హైడ్రే టెడ్‌గా ఉంచుతాయి. అలాగే కడుపు నిండుగా ఉండేలా చేసి బరువు తగ్గడంలోనూ సహకరిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవిసె గింజల్ని రాత్రంతా నీటిలో నానబెట్టి తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఇందులో ఉండే వివిధ పోషకాల స్థాయులు పెరుగుతాయట. వీటిని తీసుకో వడం వల్ల పొట్ట ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతున్నారు నిపుణులు. అలాగే బాదం పప్పులు, గుమ్మడి గింజలు.. మొదలైన వాటిని కూడా నేరుగా కంటే నానబె ట్టుకొని తినడం వల్ల అధిక ఆరోగ్య ప్రయోజనాల్ని పొందచ్చని నిపుణులు చెబుతు న్నారు. వాల్‌నట్స్‌ని నీటిలో నానబెట్టడం వల్ల త్వరగా జీర్ణమై.. పోషకాల్ని గ్రహించే శక్తిని శరీరానికి అందిస్తాయి. అలాగే ఈ నట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తోడ్పడతా యని ఓ అధ్యయనంలో తేలింది. క్వినోవాను నానబెట్టుకొని వండుకుంటే అది త్వరగా ఉడుకుతుంది. అంతేకాదు.. ఇందులోని ఫైబర్ రెట్టింపై.. జీర్ణశక్తిని పెంచుతుంది అంటున్నారు నిపుణులు. వండే ముందు ఓట్స్‌ని ఓ గంట పాటు నాన బెట్టడం వల్ల వాటిలోని పిండి పదార్థాలు విచ్ఛిన్నమవుతాయి. అలాగే అందులోని



ఫైటికామ్లం స్థాయులు కూడా తగ్గి.. జీర్ణశక్తి మెరుగుపడుతుంది. అంతేకాదు.. వీటి రుచి కూడా పెరుగుతుంది అని చెబుతున్నారు నిపుణులు. ఇదే విధంగా వండే ముందు పప్పుల్ని నానబెట్టడం వల్ల వాటిలోని సంక్లిష్ట చక్కెరలు విచ్ఛిన్నమవుతాయి. తద్వారా పప్పులు త్వరగా జీర్ణమవుతాయి. అలాగే వండే సమయం కూడా ఆదా అవు తుంది. ఈ క్రమంలో నట్స్, గింజల్ని 6-8 గంటల పాటు నానబెట్టాలంటున్నారు నిపుణులు. అదే పప్పుల విషయానికొస్తే 8-12 గంటలు నానబెట్టడం వల్ల ఫలితం ఉంటుందంటున్నారు. ఇక నానబెట్టేటప్పుడు ఆ నీటిలో చిటికెడు ఉప్పు వేస్తే వాటి రుచి పెరుగుతుందట! అయితే వండేటప్పుడు మాత్రం నానబెట్టిన నీటిని వంపేసి.. ఒకట్రెండుసార్లు వాటిని కడిగి వండుకోవడం మంచిది అంటున్నారు నిపుణులు.

## అరటిపండు, ఖర్జూరం రెండిటిలో ఆరోగ్యానికి ఏది బెస్ట్?

ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే వారు, జిమ్‌కు వెళ్లేవారు లేదా రోజంతా ఉత్సాహంగా ఉండాలనుకునే వారు ఎక్కువగా ఎంచుకునే ఫలాలు అరటి పండ్లు, ఖర్జూరాలు. ఇవి కేవలం తీపిని మాత్రమే కాదు శరీరానికి అవసరమైన తక్షణ ఇంధనాన్ని కూడా అందిస్తాయి. అరటిపండులో కార్బోహైడ్రేట్లు, స్టార్చ్



రూపంలో ఉంటాయి. ఒక సాధారణ అర టిపండు ద్వారా 105 కేలరీల శక్తి అందుతుంది. ఇందులో పొటాషియం, విటమిన్ ః6, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. మరోవైపు ఖర్జూరాలు చాలా కాన్సంట్రేటెడ్ శక్తి వనరులు. కేవలం 3 నుంచి 4 ఖర్జూరాలు తిన్నా దాదాపు 90 -120 కేలరీల శక్తి లభిస్తుంది. వీటిలో ఫైబర్, ఇనుము , మెగ్నీషియం మరియు సహజ చక్కెరలు నిండి ఉంటాయి.అరటిపండ్లు: వీటిలో ఉండే ఫైబర్ చక్కెర శోషణను కొద్దిగా నెమ్మదింపజేస్తుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తిని ఇవ్వడానికి ఇవి సహాయపడతాయి. సుదీర్ఘ నడక లేదా సాధారణ పనులకు ఇవి అనువై నవి. ఖర్జూరాలు: వీటిలో సహజ చక్కెరల శాతం ఎక్కువ. అందువల్ల ఇవి రక్తంలోకి వెంటనే కలిసిపోయి అత్యంత వేగంగా శక్తిని ఇస్తాయి. ఉపవాసం విడి చేటప్పుడు లేదా కఠినమైన వ్యాయామం తర్వాత కోలుకోవడానికి ఇవి బెస్ట్. షుగర్ లెవల్స్‌పై ప్రభావం: అరటిపండ్లు రక్తంలో చక్కెర స్థాయిలను ఒక్కసారిగా పెంచవు. వీటి గ్లైసెమిక్ సూచిక మితంగా ఉంటుంది. కానీ ఖర్జూరాలు తిన్నప్పుడు చక్కెర స్థాయి లు వేగంగా పెరుగుతాయి. అందుకే డయాబె టిస్ ఉన్నవారు వీటిని మితంగా తీసుకోవడం మంచిది. అయితే ఖర్జూరాల్లో ఉండే ఫైబర్ ఈ ప్రభావాన్ని కొంతవరకు నియంత్రి స్తుంది. కండరాలకు.. గుండెకు: అరటిపండు కండరాల తిమ్మిర్లను నివారించడంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపర చడంలో దీనిలోని పొటాషియం కీలక పాత్ర పోషిస్తుంది. ఖర్జూరం శరీరం లో రక్తం పెరగడా నికి, కండరాల పునరుద్ధరణకు, వ్యాధి నిరోధక శక్తిని పెంచే యాంటీ ఆక్సిడెంట్లు దీనిలో మెండుగా ఉంటాయి. రు ఎంచుకునే పండు అవసరాలపై ఆధారపడి ఉంటుంది. వ్యాయామానికి ముందు లేదా ఎక్కువ సేపు పనిచేసేటప్పుడు అరటిపండు ఎంచుకోండి. బాగా అలసి పోయినప్పుడు లేదా తీవ్రమైన వర్కవుట్ తర్వాత తక్షణ శక్తి కోసం ఖర్జూరాలు మేలు. అరటిపండు మరియు ఖర్జూరం రెండూ వాటికవే సాటిలేని శక్తి వనరులు. ఆరోగ్యకర మైన జీవనశైలి కోసం ఈ రెండింటినీ సమతు ల్యంగా ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అద్భుతమైన ఫలితాలను పొందవచ్చు.

## ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌తో ముప్పు..

నేటి ఆధునిక జీవ నశైలిలో ప్లాస్టిక్ ఒక విడదీయలేని భాగంగా మారిపోయింది. ముఖ్యంగా మనం తినే ఆహార పదార్థాల దగ్గరి నుండి తాగే నీటి వరకు అన్నింటినీ ప్లాస్టిక్ కవర్లు లేదా డబ్బాలలోనే నిల్వ చేస్తున్నాము. అయితే, ఈ సౌకర్యం వెనుక ప్రాణాంతకమైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్యాకేజింగ్ కోసం వాడే ప్లాస్టిక్‌లో ఉండే రసాయనాలు ఆహారంతో కలిసి మన శరీరంలోకి చేరుతున్నాయి. ప్లాస్టిక్ తయారీలో విరివిగా వాడే బిస్ఫినాల్ ఏ అనే రసాయనం శరీరంలోని హార్మోన్ల వ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తం చేస్తుంది. ఇది మన శరీరంలోని సహజ హార్మోన్లైన ఈస్ట్రోజన్ మరియు టెస్టోస్టిరాన్ పనితీరును దెబ్బతీస్తుంది. దీనివల్ల పురుషులలో శుక్రకణాల సంఖ్య గణనీ యంగా తగ్గిపోవడమే కాకుండా, సంతానలేమి సమస్యలు తలెత్తుతున్నాయి. రసాయనా లతో నిండిన ఈ ప్లాస్టిక్ వాడకం వల్ల పునరుత్పత్తి వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోంది. మహిళల విషయంలో కూడా ఈ ప్లాస్టిక్ రసాయనాలు పెను శాపంగా మారుతున్నాయి. ముఖ్యంగా హార్మోన్ల అసమతుల్యత కారణంగా వంటి సమస్యలు పెరగడానికి ఃఖం ప్రధాన కారణమవుతోంది. అంతేకాకుండా, ఇది శరీరంలోని ఇన్సులిన్ నిరోధకతను పెంచి, చిన్న వయసులోనే ప్-2 డయాబెటిస్ బారిన పడేలా చేస్తోంది. నాడీ వ్యవస్థపై కూడా దీని ప్రభావం ఉండటం వల్ల మానసిక ఒత్తిడి, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతు న్నాయి. ప్లాస్టిక్ రక్కసి నుండి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది. ఆహార పదార్థాల నిల్వకు ప్లాస్టిక్‌కు బదులుగా గాజు పాత్రలు, స్టీలు డబ్బాలు లేదా మట్టి పాత్రలను వాడటం ఉత్తమం. వేడి వేడి పదార్థా లను ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేయడం వల్ల రసాయనాలు వేగంగా ఆహారంలో కలుస్తాయని గుర్తించాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం మనందరి బాధ్యత.



## వంట నూనెల కొరత..!



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సామ్రాజ్యవాద చర్యలతో పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు భారత వంట నూనెల కొరతకు దారి తీసే సంకేతాలు స్పష్టంగా కనబడుతోన్నాయి. గతేడాదితో పోల్చితే ఫిబ్రవరిలో సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతులు ఏకంగా 51 శాతం క్షీణించి 1.45 లక్షల టన్నులకు పరిమితమయ్యాయని సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇఎ) వెల్లడించింది. మరోవైపు అంతర్జాతీయంగా ముడి నూనె ధర టన్నుకు 1,216 డాలర్ల నుండి 1,420 డాలర్లకు ఎగిసింది. ఇది గతేడాది ఫిబ్రవరిలోని ధరలతో పోల్చితే 17 శాతం ఎక్కువ కావడం ఆందోళనకరం.




# హెచ్ ఎఫ్ సి ఎల్ నుండి ₹10,159 కోట్ల ఓ ఎఫ్ సి కు ఆప్టికల్ ఫైబర్ కేబుల్ ఆర్డర్

హెచ్ ఎఫ్ సి ఎల్ నుండి ₹10,159 కోట్ల ఓ ఎఫ్ సి కు ఆప్టికల్ ఫైబర్ కేబుల్ ఆర్డర్‌తదుపరి తరం సాంకేతికతలు అయిన వై –ఫై , ఆప్టికల్ ఫైబర్ 5G రంగాలలో ప్రత్యేకత కలిగిన ప్రముఖ భారతీయ టెలికాం కంపెనీ హెచ్ ఎఫ్ సి ఎల్ లిమిటెడ్ , అధిక నాణ్యత అధిక ఫైబర్ సామర్థ్యం కలిగిన ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ ఓ ఎఫ్ సి సరఫరా కోసం ఒక గ్లోబల్ మల్టీనేషనల్ కార్పొరేషన్‌తో దీర్ఘకాలిక అంతర్జాతీయ సరఫరా ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఈ రోజు ప్రకటించింది. ప్రస్తుత ఓ ఎఫ్ సి ఉత్పత్తుల అమ్మక ధరల ఆధారంగా ఈ ఒప్పందం మొత్తం సంభావ్య విలువ సుమారు యు ఎస్ డి 1.10 బిలియన్ (దాదాపు ₹10,159 కోట్లు)గా అంచనా వేయబడింది. ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ ఒప్పందాన్ని కంపెనీకి పూర్తిగా చెందిన విదేశీ అనుబంధ సంస్థ ద్వారా అమలు చేయనున్నారు. ప్రాజెక్ట్ సాంకేతిక అవసరాల ప్రకారం కొనుగోలు ఆర్డర్లు దశలవారీగా విడుదల చేయబడతాయి.ఈ ఒప్పందం హెచ్ ఎఫ్ సి ఎల్ చరిత్రలో ఈ స్థాయిలో దీర్ఘకాలిక, బహు సంవత్సరాల ఓ ఎఫ్ సి సరఫరా ఒప్పందాన్ని పొందిన మొదటి సందర్భం కావడం ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది. ఇది అధునాతన ఫైబర్ కనెక్టివిటీ పరిష్కారాలలో కంపెనీ యొక్క ప్రపంచవ్యాప్త స్థాయిని మరింత బలపరుస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం హెచ్ ఎఫ్ సి ఎల్, 2026 నుండి 2028 వరకు ప్రతి సంవత్సరం మిలియన్ల ఫైబర్ కిలోమీటర్ల ఓ ఎఫ్ సి ను సరఫరా చేయనుంది. అలాగే ఈ ఒప్పందం ఆటోమేటిక్‌గా మరో రెండు సంవత్సరాల పాటు (2030 వరకు) పొడిగించబడే అవకాశముంది. అదనంగా, ఈ ఒప్పందం కస్టమర్‌కు అనుమతించబడిన అనుబంధ సంస్థలు ప్రతినిధులకు కూడా ఓ ఎఫ్ సి సరఫరా చేయడానికి అనుబంధ సంస్థకు అవకాశం కల్పిస్తుంది. హెచ్ ఎఫ్ సి ఎల్ టెలికాం ఆపరేటర్లు, సంస్థలు ప్రభుత్వాల కోసం తదుపరి తరం డిజిటల్ నెట్‌వర్క్‌లను నిర్మించడంలో ప్రత్యేకత కలిగిన ప్రముఖ టెక్నాలజీ కంపెనీ. బలమైన అంతర్గత పరిశోధన అభివృద్ధి సామర్థ్యాలు, గ్లోబల్ సిస్టమ్ ఇంటిగ్రేషన్ నైపుణ్యం, భారతదేశవ్యాప్తంగా ఉన్న ఆధునిక ఆప్టికల్ ఫైబర్ కేబుల్ తయారీ సదుపాయాల సహాయంతో హెచ్ ఎఫ్ సి ఎల్ నిరంతరం నూతనమైన స్థిరమైన కనెక్టివిటీ పరిష్కారాలను అందిస్తోంది. ఈ తాజా ఒప్పందం గ్లోబల్ ఓ ఎఫ్ సి మార్కెట్‌లో హెచ్ ఎఫ్ సి ఎల్యొక్క పోటీ స్థితిని మరింత బలోపేతం చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అధిక సామర్థ్య ఫైబర్ మౌలిక సదుపాయాల పెరుగుతున్న డిమాండ్ మధ్య కంపెనీ యొక్క దీర్ఘకాలిక వృద్ధి లక్ష్యాలకు మద్దతు ఇస్తుంది.

# హెచ్‌పిసిఎల్‌కు యుద్ధం సెగ



మార్గమధ్యంలోనే ఆగిపోయిన చమురు ట్యాంకర్లు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధంతో విశాఖలోని హెచ్‌పిసిఎల్ క్రూడ్ ఆయిల్ ట్యాంకర్ల దిగుమతికి ఆటంకం ఏర్పడింది. ఇప్పటికే మార్గమధ్యంలో మూడు ముడి చమురు ట్యాంకర్లు నిలిచిపోయాయి. విశాఖ పోర్టు ద్వారానే ఈ ఎగుమతి, దిగుమతుల పక్రియ నిత్యం జరుగుతుండడంతో కేంద్ర పోర్టులు, షిప్పింగ్ మంత్రిత్వ శాఖ అప్రమత్తమై విశాఖ పోర్టు అధికారులను ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని మూడు రోజులుగా చెబుతోంది. యుద్ధం మొదలై రెండు వారాలు కావొస్తుండటంతో వైజాగ్ పోర్టు అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు దిశగా ముడి చమురు నౌకల డైవర్షన్‌కు ప్రాధాన్యమిస్తున్నారు. రష్యా నుంచి ఒక నౌక, కాకినాడ నుంచి రెండు నౌకలు విశాఖ పోర్టుకు రానున్నాయి. ముంద్రా పోర్టుకు ఇతర మార్గాల ద్వారా చమురు నౌకలను రప్పించి, అక్కడి నుంచి విశాఖ పోర్టుకు వాటిని పంపించనున్నారు. 'కేవలం క్రూడ్ ఆయిల్ పైనే ప్రభావం పడింది. అది కూడా హెచ్‌పిసిఎల్‌కు రావాల్సిన మూడు ట్యాంకర్లే ఆగిపోయాయి' అని అధికారులు చెబుతున్నారు. విశాఖ పోర్టు ఉన్నతాధికారుల తాజా సమాచారం ప్రకారం విశాఖ పోర్టు తూర్పుతీరంలో ఉండడంతో సరుకు రవాణాకు ఆటంకాలే లేవనిస్పష్టమవుతోంది. యూరప్ నుంచి మాత్రమే వైజాగ్ పోర్టుకు సరుకు రవాణా నిరంతరం ఉంటుంది. యూరప్ నుంచి 10 లైన్లు సముద్రంలో ఉన్నాయి. యూరప్‌లో యుద్ధం లేనందున ఈ ప్రభావం కార్గోపై పడలేదు. యూరప్, మలేషియా, రష్యా, ఆస్ట్రేలియా నుంచి చమురు ట్యాంకర్లు వచ్చేలా ఇప్పటికే పోర్టు కార్యాచరణ తీసుకుంది. స్టీల్‌ప్లాంట్‌లో ప్రస్తుతం 120 టన్నుల ఎల్‌పిజి మాత్రమే ఉంది. అది పది రోజులు మాత్రమే సరిపోతుంది. స్టీల్‌ప్లాంట్ మరో 300 టన్నులకు ఇప్పటికే డబ్బులు కట్టి ఉన్నా సరఫరా చేసేందుకు ఆటంకాలు మొదలయ్యాయి.

# మహీంద్రా యూనివర్సిటీ - బోల్ట్జ్ మన్ ల్యాబ్స్‌తో AI ఆధారిత లైఫ్ సైన్సెస్ పరిశోధనకు భాగస్వామ్యం

మహీంద్రా యూనివర్సిటీకి చెందిన సెంటర్ ఫర్ లైఫ్ సైన్సెస్, AI ఆధారిత బయోటెక్నాలజీ, ఔషధ ఆవిష్కరణ సంస్థ అయిన బోల్ట్జ్ మన్ ల్యాబ్స్‌తో ఈ రోజు, మహీంద్రా యూనివర్సిటీ క్యాంపస్లో జరిగిన ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. ఈ భాగస్వామ్యం కంప్యూటేషనల్ బయాలజీ, AI ఆధారిత డ్రగ్ డిస్కవరీ, లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో అకాడెమియా–ఇండస్ట్రీ సహకారాన్ని బలోపేతం చేసే ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.ఈ భాగస్వామ్యంతో అకాడెమిక్ పరిశోధన, పరిశ్రమ నైపుణ్యం విద్యార్థులు, పరిశోధకులకు అనుభవాత్మక అభ్యాస అవకాశాలను సమన్వయం చేసే బలమైన సహకార వ్యవస్థను ఏర్పరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. బోల్ట్జ్ మన్ ల్యాబ్స్ కృత్రిమ మేధస్సు డేటా ఆధారిత ప్లాట్‌ఫార్మ్‌లను ఉపయోగించి ఔషధ ఆవిష్కరణ, బయోమెడికల్ పరిశోధనలోని పలు దశలను వేగవంతం చేయడంలో ప్రసిద్ధి చెందింది.ఈ అవగాహనా ఒప్పందం ప్రకారం, రెండు సంస్థలు పరస్పర ఆసక్తి ఉన్న పరిశోధన రంగాల్లో సంయుక్త పరిశోధన కార్యక్రమాలు చేపడతాయి. సంబంధిత పరిశోధన అంశాలపై డాక్టరల్ విద్యార్థులను కలిసి ఎంపిక చేసి పర్యవేక్షిస్తాయి. అదనంగా, మహీంద్రా యూనివర్సిటీ విద్యార్థుల కోసం ప్రత్యేక కోర్సులను కూడా సంయుక్తంగా అందిస్తాయి. విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు పరిశ్రమ నిపుణుల కోసం వర్క్‌షాప్‌లు సర్టిఫికేట్ ప్రోగ్రామ్‌లను కూడా నిర్వహించనున్నారు.మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. యాజులు మేదూరి మాట్లాడుతూ,"ఈ అవగాహనా ఒప్పందం ద్వారా అకాడెమిక్ కట్టుదిట్టతను వాస్తవ ప్రపంచ అనువర్తనాలతో కలిపే భవిష్యత్‌కు సిద్ధమైన పరిశోధన వాతావరణాన్ని నిర్మించాలన్న మా కట్టుబాటును ప్రతిబింబిస్తోంది. బోల్ట్జ్ మన్ ల్యాబ్స్‌తో భాగస్వామ్యం ద్వారా మా విద్యార్థులు పరిశోధకులు AI ఆధారిత డ్రగ్ డిస్కవరీ, కంప్యూటేషనల్ లైఫ్ సైన్సెస్ వంటి అత్యాధునిక రంగాలతో పని చేసే అవకాశాన్ని పొందుతారు. ఇది సమాజం శాస్త్రంపై ప్రభావం చూపగల నాయకత్వ సామర్థ్యాలున్న విద్యార్థులను తయారు చేయాలన్న మా పెద్ద లక్ష్యానికి అనుగుణంగా ఉంది," అని అన్నారు.ఈ భాగస్వామ్యంలో ఒక ముఖ్యమైన అంశం రెండు సంస్థల మధ్య పరిశోధన పరికరాల వినియోగాన్ని పరస్పర ప్రయోజనకరంగా విస్తరించడం. దీనివల్ల రెండు సంస్థల పరిశోధకులు అధ్యాపకులు ఆధునిక సాధనాలు మౌలిక సదుపాయాలను ఉపయోగించి అంతరశాఖీయ పరిశోధన చేయగలుగుతారు. అవగాహనా ఒప్పందంప్రకారం సంయుక్తంగా పరిశోధన పత్రాల ప్రచురణ, విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ప్లేస్‌మెంట్ అవకాశాలు, అలాగే వాస్తవ ప్రపంచ శాస్త్రీయ సవాళ్లకు అనుగుణంగా అకాడెమిక్ పరిశోధన కార్యక్రమాల అభివృద్ధి కూడా చేపడతారు.మహీంద్రా యూనివర్సిటీ సెంటర్ ఫర్ లైఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ డా. రాజిందర్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ,"ఈ భాగస్వామ్యం మా పరిశోధన సామర్థ్యాలను అకాడెమిక్ ఆఫర్లను గణనీయంగా మెరుగుపరుస్తుంది. డాక్టరల్ విద్యార్థుల సంయుక్త పర్యవేక్షణ, పరికరాల భాగస్వామ్యం సంయుక్త పరిశోధన ప్రచురణలు బలమైన ట్రాన్స్‌లేషనల్ రీసెర్చ్ వాతావరణాన్ని సృష్టిస్తాయి. ముఖ్యంగా, ఇది మా విద్యార్థులకు పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై ప్రత్యక్ష అనుభవాన్ని ఆధునిక శాస్త్రీయ పద్ధతులపై అవగాహనను అందిస్తుంది," అని తెలిపారు.ఈ భాగస్వామ్యం ద్వారా రెండు సంస్థలు సంయుక్తంగా వర్క్‌షాప్‌లు, సర్టిఫికేట్ ప్రోగ్రామ్‌లు మరియు అకాడెమిక్ కార్యక్రమాలను నిర్వహించి సిద్ధాంతపరమైన అభ్యాసం ప్రాయోగిక అనువర్తనాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించనున్నాయి. అదనంగా, ఇంటర్న్‌షిప్ ప్లేస్‌మెంట్ అవకాశాలను బలోపేతం చేసి విద్యార్థులకు లైఫ్ సైన్సెస్ బయోటెక్నాలజీ రంగాల్లో పరిశ్రమ ఆధారిత పరిశోధనకు ప్రత్యక్ష పరిచయాన్ని కల్పించనున్నాయి.

## రూ.3,000 కోట్లతో ఫార్మా పార్క్

మహారాష్ట్రలోని రాయ్‌గడ్ జిల్లా దిఘీ పోర్ట్ పారిశ్రామిక వాడలో దాదాపు రూ.3,000 కోట్ల వ్యయంతో హైటెక్ ఫార్మాస్యూటికల్




పార్కును రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయనుంది. ఇందుకోసం మహారాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ (ఎంఐడీసీ)తో తమ అనుబంధ సంస్థ మైల్స్ సిటీ ఒప్పందం కుదుర్చుకుందని తెలిపింది. పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ)కింద 1,000 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ పార్కు ఏర్పాటు చేయనున్నారు. 5ఏళ్లలో ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి, ఆ తర్వాత 90 ఏళ్ల పాటు అభివృద్ధి, నిర్వహణ, యాజమాన్య బాధ్యతలను మైల్స్ సిటీ చూసుకుంటుంది. ఈ కొత్త కాంట్రాక్టుతో రాంకీ ఇన్‌ఫ్రా ఆర్డర్ బుక్ విలువ రూ.13,500 కోట్లకు చేరుకుంది. ఉపాధి కల్పనతో పాటు, అనుబంధ పరిశ్రమల వృద్ధికి.. మహారాష్ట్ర దీర్ఘకాలిక పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని రాంకీ ఇన్‌ఫ్రా సీఈఓ సునీల్ ఎస్ నాయర్ తెలిపారు.

## మన చమురు కంపెనీలకు రోజూ రూ.2,000 కోట్ల నష్టం!

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధం వల్ల గల్ఫ్ దేశాల నుంచి చమురు ఎగుమతులు ఆగిపోతున్నాయి. ఫలితంగా ముడిచమురు బ్యారెల్ ధర 100 డాలర్లకు చేరింది. యుద్ధం ముందు ఇది సగటున 70 డాలర్లు ఉండేది. భారత్, చైనా నుంచి చమురు కు ఆర్డర్లు లభిస్తుండటంతో, రష్యా పంట పండింది. ముడిచమురు ధరలు పెరిగినా, రిటెయిల్ ధరలు పెంచనందున.. మన దేశంలోని చమురు మార్కెటింగ్ కంపెనీలకు రోజూ రూ.2,000 కోట్ల నష్టం వస్తోందని కొన్ని అంచనాలు పేర్కొంటున్నాయి. ఇరాన్ యుద్ధం కారణంగా ట్యాంకరు రవాణా ఛార్జీలు, నౌకల బీమా సుంకం పెరగడంతో.. మన చమురు మార్కెటింగ్ కంపెనీ (ఓఎమ్‌సీ)లకు ఆర్థిక భారం పడుతోంది. దేశీయంగా రిటెయిల్ ధరలు మార్చనందున లీటరు పెట్రోలుపై రూ.20, డీజిల్‌పై రూ.45 చొప్పున నష్టపోతున్నట్లు సిస్టమాటిక్స్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ తెలిపింది. ఫలితంగా ప్రభుత్వ రంగ ఓఎమ్‌సీలైన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పీసీఎల్), ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్) కలిపి రోజుకు రూ.2,000 కోట్ల నష్టాన్ని భరిస్తున్నాయని అంచనా వేసింది. ఇందులో డీజిల్‌పైనే రూ.1,650 కోట్ల నష్టం వాటిల్లుతుండగా, పెట్రోలుపై రూ.350 కోట్లు పోగొట్టుకుంటున్నాయి. రష్యా చమురు ధర బ్రెంట్ ముడిచమురు కంటే బ్యారెల్‌కు 2–8 డాలర్లు ఎక్కువగా ఉందని ఈ సంస్థ పేర్కొంటోంది.








## కేకేఆర్‌లోకి జింబాబ్వే స్టార్ పేసర్ ముజారబానీ

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు కేకేఆర్ తమ జట్టులో కీలక మార్పు చేసింది. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను రిలీజ్ చేసి, అతడి స్థానంలో జింబాబ్వే స్టార్ పేసర్ బ్లెస్సింగ్ ముజారబానీ తీసుకుంది. మార్చి 17న ముజారబానీ కోల్‌కతాలోని జట్టు క్యాంపులో చేరనున్నాడు. ముజారబానీ ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్ 2026లో అద్భుతంగా రాణించాడు. టోర్నీలో మొత్తం 13 వికెట్లు పడగొట్టి, అత్యధిక వికెట్లు తీసిన నాలుగో బౌలర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియా, శ్రీలంక వంటి జట్లపై మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు చేశాడు. ఐపీఎల్ అవకాశం కోసం పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) నుంచి కూడా వైదొలిగాడు. గత సీజన్‌లో అతను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీల్ గెలిచిన జట్టులో ఉన్నప్పటికీ, ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు.

# రోహిత్ శర్మను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించొద్దు



ఐపీఎల్ 2026 మరో 14 రోజుల్లోనే ప్రారంభం కానుంది. ఇలాంటి నేపథ్యంలో రోహిత్ శర్మ గురించి షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. వచ్చే సీజన్ లో రోహిత్ శర్మను పూర్తిగా ఇంపాక్ట్ ప్లేయర్ గా వాడుకునేందుకు ముంబై ఇండియన్స్ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అంటే పూర్తి స్థాయిలో మైదానంలో రోహిత్ శర్మ కనబడబోడన్నమాట. కేవలం బ్యాటింగ్ చేసి వెళ్లిపోతాడు. ఈ మేరకు సోషల్ డియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే దీనిపై భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా స్పందించారు. రోహిత్ శర్మను ఇంపాక్ట్ ప్లేయర్ గా ఆడించకూడదని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఆకాశ్ చోప్రా. ఐపీఎల్ 2026 లో ఇంపాక్ట్ ప్లేయర్ గా కాకుండా రోహిత్ శర్మను పూర్తిస్థాయి ప్లేయర్ గా ఆడించాలని కోరారు. రోహిత్ శర్మ ప్రస్తుతం మంచి ఫామ్ లో ఉన్నాడని వెల్లడించారు. దానికి తోడు 20 ఏళ్ల కుర్రాడిలా ఫిట్ గా తయారయ్యాడని గుర్తు చేశారు ఆకాశ్ చోప్రా. ఈ తరుణంలో రోహిత్ శర్మ సేవలను జట్టు వినియోగించుకోవాలని కోరాడు. అనుభవం ఉన్న లీడర్ మైదానంలో ఉంటే, కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తన అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు ఆకాశ్ చోప్రా. గత సీజన్ లో కూడా ఇంపాక్ట్ ప్లేయర్ గా బ్యాటింగ్ మాత్రమే చేశాడు రోహిత్ శర్మ. మరి రోహిత్ శర్మ విషయంలో ఈ సీజన్ సందర్భంగా ముంబై ఇండియన్స్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## వివాదంగా మారిన పాక్ బ్యాటర్ రనౌట్

బంగ్లాదేశ్ తో జరిగిన రెండవ వన్డేలో

పాకిస్తాన్ ప్లేయర్ సల్మాన్ అఘా రన్ ఔట్ కావడం ఇప్పుడు వివాదంగా మారింది. మహ్మద్ రిజ్వాన్ ఆడిన బంతి నేరుగా బౌలర్ మిరాజ్ వైపు వెళ్ళింది. ఈ



క్రమంలో నాన్ స్ట్రైకర్ ఎండ్ లో సల్మాన్ అఘా ఉన్నాడు. అయితే బాల్ ముందుకు వచ్చిన నేపథ్యంలో పరుగు కోసం సల్మాన్ అఘా ప్రయత్నించాడు. ఈ క్రమంలో మిరాజ్ బాల్ ను ఆపేందుకు కాలు అడ్డుపెట్టి, సల్మాన్ అఘాను కదలకుండా చేసే ప్రయత్నం చేశాడు. ఈ నేపథ్యంలో సల్మాన్ అఘా దానిని తీసి బౌలర్ కు ఇచ్చే ప్రయత్నం కూడా చేశాడు. కానీ అంతలోనే బంగ్లా బౌలర్ మిరాజ్ బంతిని లాక్కొని స్టంప్స్ కొట్టి ఔట్ చేశాడు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. ఇది చూసిన క్రికెట్ అభిమానులు దా రుణంగా కామెంట్లు పెడుతున్నారు. గల్లీలో కూడా ఇంత కంటే బాగా క్రికెట్ ఆడతారని చురకలు అంటిస్తున్నారు. బంతిని ఇవ్వబోయిన సల్మాన్ అఘాను చిన్నపిల్లడిని చేసి ఔట్ చేశారు అంటూ మరి కొంత మంది కామెంట్లు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా బంగ్లాదేశ్, పాకిస్తాన్ మధ్య రెండో వన్డే ఢాకా వేదికగా జరిగింది. ఇందులో అద్భుతంగా రాణించిన పాకిస్తాన్ 128 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో 3 వన్డేల సిరీస్ 1–1 గా సమం అయింది. ఈ రెండు జట్ల మధ్య మరో వన్డే మ్యాచ్ జరగాల్సి ఉంది.

## సెస్‌లో ఇటలీపై విక్టరీ.. హాకీ వరల్డ్ కప్‌కు భారత్ అర్హత



ఈ ఏడాది జరగబోయే మహిళల హాకీ వరల్డ్ కప్‌కు భారత మహిళల హాకీ జట్టు అర్హత సాధించింది. హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో ఫైనల్‌కు చేరుకోవడంతో ప్రపంచకప్ బెర్త్ కన్ఫార్మ్ అయ్యింది. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన సెస్‌లో భారత్ 1–0 తేడాతో ఇటలీపై విజయం సాధించింది. మనీషా చాహౌన్ ఏకైక గోల్ చేసి భారత్ గెలుపులో కీలక పాత్ర పోషించింది. ఆరంభం నుంచి మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. ఇరు జట్లు అద్భుతమైన డిఫెన్స్ ప్రదర్శించాయి. ఈ క్రమంలోనే భారత్‌కు గోల్ చేయడానికి పలు అవకాశాలు వచ్చాయి. 18వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ దక్కగా నవ్‌నీత్ కౌర్ ప్రయత్నాన్ని ఇటలీ గోల్ కీపర్ అడ్డుకుంది. 27వ నిమిషంలో మరో పెనాల్టీ కార్నర్ చాన్స్ వచ్చినప్పటికీ అది వృథానే అయ్యింది. మరో అవకాశాన్ని కూడా నవ్‌నీత్ విజయవంతంగా గోల్ చేయలేకపోయింది. మరోవైపు, భారత గోల్‌కీపర్ బిచు దేవి కూడా ఇటలీ ప్రయత్నాలను తిప్పికొట్టింది. ఇక, 40వ నిమిషంలో మనీషా గోల్ నిరీక్షణకు తెరదించింది. పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మల్చడంతో భారత్ 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆతర్వాత కూడా మరో రెండు పెనాల్టీ కార్నర్లు దక్కినా గోల్‌చేయలేకపోయింది భారత్. అదేసమయంలో కట్టుదిట్టమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థిని నిలువరించింది. మరో నిమిషంలో ఆట ముగుస్తుందనగా ఇటలీకి పెనాల్టీ కార్నర్ దక్కింది. దీంతో ఆ జట్టు స్కోరును సమం చేస్తుందోమోనని అంతా టెన్షన్ అలుముకుంది. కానీ, భారత్ ప్రత్యర్థి ఆశలు నీళ్లు చల్లింది. గోల్‌ను అడ్డుకోవడంతో 1–0తో విజయం లాంఛనం చేసుకుంది. ఫైనల్‌లో ఇంగ్లాండ్‌తో తలపడనుంది.

## అతడికి ముందుంది అసలు పరీక్ష



టీమ్ఇండియా ఇటీవల టీ20 వరల్డ్‌కప్ 2026ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో తన హయాంలో రెండు ఐసీసీ ట్రోఫీలు అందించిన తొలి భారత కోచ్‌గా గౌతమ్ గంభీర్ రికార్డ్ సృష్టించాడు. భారత్ 2025లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకున్న విషయం తెలిసిందే. అయితే గౌతమ్ గంభీర్‌కు అసలైన పరీక్ష దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే వరల్ కప్ 2027 రూపంలో ముందుందని బీసీసీఐ మాజీ అధ్యక్షుడు, టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ అన్నాడు. 'వైట్ బాల్ క్రికెట్‌లో అసలైన పరీక్ష 2027లో దక్షిణాఫ్రికాలో ఎదురు కానుంది. అక్కడి పరిస్థితులు అతడికి పరీక్ష పెడతాయి. కానీ ప్రస్తుత జట్టుతో అతడు విజయం సాధిస్తాడనే విశ్వాసం నాకుంది' అని సౌరభ్ గంగూలీ అన్నాడు. టీమ్ఇండియా టెస్టు క్రికెట్‌లో ఇంకా మెరుగవ్వాల్సిన అవసరం ఉందని అతడు అభిప్రాయపడ్డాడు. 'రెడ్ బాల్ క్రికెట్‌లో గంభీర్ మరింత మెరుగ్గా ప్రయత్నించాల్సి ఉంది. పిచ్ గురించి ఎక్కువగా ఆలోచించకూడదు. ఇంగ్లాండ్ సిరీస్‌లో అతడు పిచ్ విషయంలో ఏ చేయలేదు. ఫలితం ఎలా వచ్చిందో మనందరికీ తెలుసు. గంభీర్ స్వదేశంలో స్పిన్ పిచ్‌లను ఎక్కువగా సిద్ధం చేయించాల్సిన అవసరం లేదు. మంచి పిచ్‌లు.. ఉత్తమ ఫలితాలను అందిస్తాయి' అని గంగూలీ వివరించాడు.

## హర్షిత్ రాణా ఔట్..



ఐపిఎల్–2026కు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్(కెకెఆర్)కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఏడాది సీజన్‌కు ఆడనున్న యువ సంచలనం హర్షిత్ రాణా మోకాలి గాయం కారణంగా సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. హర్షిత్ రాణా టి20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందు దక్షిణాఫ్రికాతాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో గాయపడ్డాడు. దీంతో తన బౌలింగ్ స్పెల్ మధ్యలోనే అతడు మైదానాన్ని వీడాడు. ఆ తర్వాత ముంబయిలోని ఒక ఆసుపత్రిలో సర్జరీ చేయించుకొని కోలుకుంటున్నాడు. అయితే అతడు పూర్తిగా కోలుకోవడానికి మరింత సమయం పట్టనున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఐపీఎల్–19 సీజన్ మొత్తానికి దూరం కానున్నట్లు తెలిసింది. హర్షిత్ తన ఐపిఎల్–2022 అరంగేట్రం చేసి కోల్‌కతాకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఐపీఎల్–2024 టైటిల్ కెకెఆర్ గెలవడంలో హర్షిత్ కీలక పాత్ర పోషించాడు. గత సీజన్‌లో కూడా హర్షిత్ 15 వికెట్లతో సత్తాచాటాడు. 'ది హండ్రెడ్ లీగ్–2026' వేలంలో కావ్య మారన్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ లీడ్స్ పాకిస్తాన్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను కొనుగోలు చేయడం వివాదానికి దారితీసింది. టీమిండియాతో మ్యాచ్‌లో అతి చేసిన అబ్రార్ కోసం సన్‌రైజర్స్ రూ.2.34 కోట్లు వెచ్చించడంతో.. భారతీయ నెటిజన్లు లీడ్స్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, భారత క్రికెట్ నియంత్రణ మండలి(బిసిసిఐ) మాత్రం 'ది హండ్రెడ్ లీగ్ పూర్తిగా విదేశీ లీగ్ కాబట్టి.. తాము ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.

# వివాదంలో చెన్నై సూపర్ కింగ్స్



ఓనర్ కావ్య మారన్ గురించి సోషల్ డియాలో రకరకాల వార్తలు వస్తున్న నేపథ్యంలో మరో వివాదం తెరపైకి వచ్చింది. ఐపీఎల్ ప్రారంభాని కంటే ముందే వివాదంలో చిక్కుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యంపై సన్ టీవీ నెట్‌వర్క్ నష్ట పరిహారం కోరుతూ దావా వేసింది. ఈ మేరకు మద్రాస్ హైకోర్టులో కోటి రూపాయల నష్ట పరిహారం కోరుతూ వివాదానికి తెరలేపింది సన్‌టీవీ నెట్వర్క్. సన్‌పిక్చర్స్ నిర్మించిన జైలర్, జైలర్ 2, కూలీ సినిమాలలోని పాటలు, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ చెన్నై సూపర్ కింగ్స్ వాడుకోంది. ఐపీఎల్ త్వరలోనే ప్రారంభం కానున్న నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం ఈ పాటలు, బీజీఎమ్ వాడుతుంది. అయితే తమ అనుమతి లేకుండా మ్యూజిక్, డైలాగ్స్, ఆడియో ట్రాక్స్ వాడుకున్నారని చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యంపై సన్ టీవీ సీరియస్ అయింది. ఇది కాపీ రైట్ చట్టాల ఉల్లంఘన కిందికి వస్తుందని పేర్కొంది. అందుకే తమకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కోర్టు మెట్లు ఎక్కింది సన్ టీవీ. అయితేదీనిపై చెన్నై సూపర్‌కింగ్స్ క్లారిటీ ఇచ్చింది. గతంలో వాడుకున్నప్పటికీ, వాటిని తొలగించినట్లు క్లారిటీ ఇచ్చింది చెన్నై సూపర్ కింగ్స్. దీంతో మరోసారి ఇరువు వర్గాల వాదన విని నిర్ణయం తీసుకుంటామని మద్రాస్ కోర్టు క్లారిటీ ఇచ్చింది.

# వుదయం సినిమా

MOVIE TIME!

## కొంపల్లిలో ఆర్గానిక్ క్రీమరీ ఐస్‌బర్గ్ ప్రారంభం

భారతదేశపు మొట్టమొదటి ప్రీమియం ఆర్గానిక్ క్రీమరీ ఐస్‌క్రీమ్ బ్రాండ్ తెలుగు రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తోంది. సహజమైన పాలు, తాజా పండ్లతో తయారైన రసాయన రహిత ఐస్‌క్రీమ్‌లను అందిస్తుంది. హైదరాబాద్‌లోని కొంపల్లి ప్రాంతంలో తన 9వ ఔట్‌లెట్‌ను ప్రారంభించింది. ఈ స్టోర్‌ను డాక్టర్ సుహాస్ బి. శెట్టి యాజమాన్యంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ 100% ఆర్గానిక్ మరియు ఫామ్ ఫ్రెష్ పదార్థాలతో తయారుచేసిన ఐస్‌క్రీమ్‌లు లభ్యమవుతాయి అని తెలిపారు. ఈ ఔట్‌లెట్‌ను మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్‌చైర్మన్, మల్లారెడ్డి యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్. ప్రీతి రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు.



## గోదారి గట్టుపైన

### బంగారు బొమ్మ సాంగ్ రిలీజ్



యంగ్ హీరో సుమంత్ ప్రభాస్ రూరల్ లవ్, ఫ్యామిలీ డ్రామా 'గోదారి గట్టు పైన' తో అలరించబోతున్నారు. సుభాష్‌చంద్ర దర్శకత్వంలో రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ నిర్మించింది. నిధి ప్రదీప్ ఈ చిత్రంలో కథానాయికగా నటించగా, జగపతి బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. టీజర్, ఫస్ట్ రెండు సింగిల్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది ఈ జోష్ ని కొనసాగిస్తూ, మేకర్స్ ఇప్పుడు మూడో సింగిల్ 'బంగారు బొమ్మ'ను రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు నాగ వంశీ సాఫ్ట్ బీట్స్, సాఫ్ట్ స్ట్రింగ్స్, హృదయాన్ని హత్తుకునే ఆర్కెస్ట్రేషన్‌తో విన్టేజ్ మ్యాజిక్‌ను ఇచ్చారు. వింటేజ్ మాధుర్యాన్ని గుర్తు చేసే ఈ సాంగ్ స్వచ్ఛమైన అనుభూతిని అందిస్తుంది. లిరిక్ రైటర్ బాలాజీ రాసిన సాహిత్యం హీరో ఫీలింగ్స్ ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. హీరోయిన్ ని ప్రేమగా "బంగారు బొమ్మ" అని పిలుస్తూ, ఆమెను చూసినా, ఆమె గురించి ఆలోచించినా తనకు అశాంతి కలుగుతుందని చెప్పడం అలరిస్తోంది. ప్రేమలో పూర్తిగా మునిగిపోయిన మనసును ఈ పాట అద్భుతంగా ప్రతిబింబిస్తుంది.

## రాకాస నుంచి పదే పదే



'పదే పదే ప్రాణం నిన్నే కోరగా
కలే నిజం కాదా నిన్ను చేరగా
ఒకే ఒక ఆశ చాలుగా నువ్వే చాలుగా
ప్రపంచమే లేదే ప్రతీ క్షణం నువ్వే నా కథ'

అంటూ అమ్మాయి తన మనసులోని ప్రేమను అబ్బాయికి చెప్పటానికి ఎంతో ఆశతో, ఆతృతగా ఎదురుచూస్తోంది. ఇంతకీ అమ్మాయి మనసులో ప్రేమను సంపాదించుకున్న అబ్బాయి కథేంటో తెలుసుకోవాలంటే రాకాస సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.. ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' ఎన్నో అవార్డుల్ని, రివార్డుల్ని అందుకుంది. అలాంటి ఓ అద్భుతమైన సినిమా తరువాత జీ స్టూడియోస్ సమర్పణలో నిహారిక తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాతగా ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి 'రాకాస' మూవీని నిర్మించారు. మానస శర్మ తెరకెక్కించిన ఈ చిత్రంలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఈ సినిమాను ఏప్రిల్ 3న రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటి వరకు 'రాకాస' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్, గ్లింప్స్, టీజర్, సాంగ్ అన్నీ కూడా జనాల్లో క్యూరియాసిటీని పెంచేశాయి. ప్రస్తుతం మ్యూజికల్ ప్రమోషన్స్‌లో టీం బిజీగా ఉంది. ఈ క్రమంలోనే 'పదే పదే' అంటూ సాగే ఓ మెలోడీ సాంగ్‌ను తాజాగా రిలీజ్ చేసింది. ఈ లిరికల్ వీడియో సాంగ్‌ని చూస్తుంటే హీరో మీద హీరోయిన్‌కి ఉన్న ప్రేమ, వన్ సైడ్ లవ్ స్టోరీ కనిపిస్తోంది. హీరో, హీరోయిన్ల కెమిస్ట్రీ, వారి ప్రేమను చాటేలా సాంగ్ సాగింది. ఇక గ్రామీణ వాతావరణంలో చిత్రీకరించిన ఈ పాటలోని విజువల్స్ మనసుని హత్తుకునేలా ఉన్నాయి.

## ఉస్తాద్ భగత్ సింగ్

### ఎంటర్‌టైనింగ్ ట్రైలర్ విడుదల



'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ కలయికలో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. భారీ అంచనాల నడుమ అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' ట్రైలర్‌ను తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. పవర్, యాక్షన్, వినోదంతో నిండిన పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌ను ట్రైలర్ వాగ్దానం చేస్తోంది. ట్రైలర్ లో పవన్ కళ్యాణ్ టాప్ ఫామ్‌లో కనిపిస్తూ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ట్రైలర్ అంతటా తన ట్రేడ్‌మార్క్ కరిష్మాను ప్రదర్శించారు. పంచ్ డైలాగులు, హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, వినోదభరితమైన క్షణాలు.. ప్రతి అంశం ప్రభావవంతంగా నిలిచి సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచుతోంది. దర్శకుడు హరీష్ శంకర్ మరోసారి మాస్ ఎంటర్‌టైనర్‌లను తెరకెక్కించడంలో తన ప్రత్యేకతను చాటుకున్నారు. వెండితెరపై అభిమానులు చూడాలనుకునే విధంగా పవన్ కళ్యాణ్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేయడంలో తన సత్తా నిరూపించుకున్నారు. ట్రైలర్ కట్ చాలా షార్ప్‌గా, ఆకర్షణీయంగా ఉంది. థియేటర్లలో అభిమానులు, సినీ ప్రియులకు ఈ చిత్రం పూర్తి స్థాయి వినోద విందును అందించబోతుందనే నమ్మకాన్ని ట్రైలర్ కలిగించింది. రోజు రోజుకీ సినిమాపై ఆసక్తి, అంచనాలు పెరుగుతున్న నేపథ్యంలో 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం వెండితెరపై గుర్తుండిపోయే సినీ అనుభవాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది.

## ధురంధర్ ది రివెంజ్

### అడ్వాన్స్ బుకింగ్‌లు ప్రారంభం



జియో స్టూడియోస్, బి62 స్టూడియోస్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'ధురంధర్ ది రివెంజ్, ఈరోజు దేశ వ్యాప్తంగా ఉన్న సినిమాహాళ్లలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి, ఇది ఆల్ టైం బిగ్గెస్ట్ థియేటర్ ఓపెనింగ్‌లలో ఒకటిగా ఉంటుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. భారీ స్థాయిలో నిర్మించిన ధురంధర్ ది రివెంజ్, హైఆక్టేన్ థియేట్రికల్ అనుభవాన్ని హామీ ఇస్తుంది, స్లిక్ యాక్షన్, గ్రిప్పింగ్ డ్రామా, గూఢచర్యాన్ని ఇంతకు ముందు ఎన్నడూ చూడని విధంగా ప్రజెంట్ చేస్తోంది. రణవీర్ సింగ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ స్పైయాక్షన్ థ్రిల్లర్ ఇంటెన్స్ యాక్షన్, గ్రిప్పింగ్ రివెంజ్ తో అంచనాలు పెంచుతోంది. ఆర్. మాధవన్ వ్యూహాత్మక మాస్టర్‌మైండ్ అజయ్ సన్యాల్, అర్జున్ రాంపాల్ ఐఎస్ఐ మేజర్ ఇక్బాల్ పాత్రలో విలన్‌గా, అలాగే సంజయ్ దత్ ఎస్‌పీ చౌధరి అస్లంగా పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు.

## 27న హ్యాపీ రాజ్



భారతదేశంలోని అతిపెద్ద నిర్మాణ సంస్థలలో ఒకటైన మైత్రి మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూషన్ లో కూడా అద్భుతంగా కొనసాగుతోంది, టాలీవుడ్ నుండి మాత్రమే కాకుండా ఇతర భాషల నుండి కూడా తెలుగు ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాలను అందిస్తోంది. వారి డిస్ట్రిబ్యూషన్ బ్రాంచ్, మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్పీ, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో 'హ్యాపీ రాజ్' చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రంలో కంపోజర్‌హీరో జివి ప్రకాష్ కుమార్ కథానాయకుడిగా నటించారు. స్టార్ హీరో డైరెక్టర్ ప్రదీప్ రంగనాథన్ వద్ద సహాయ దర్శకుడిగా పని చేసిన మరియా రాజా ఎలాంచెజియన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. బియాండ్ పిక్చర్స్ బ్యానర్ పై జైవర్ధ నిర్మించారు. మ్యాడ్ ఫేం శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రం ఇప్పటికే తమిళంలో పాజిటివ్ బజ్‌ను సృష్టిస్తోంది, ప్రమోషనల్ మెటీరియల్‌కు మంచి ఆదరణ లభించింది. కలర్, యాటిట్యూడ్, మాస్ టోన్‌తో అద్భుతమైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో తెలుగు ప్రమోషన్లు ప్రారంభమయ్యాయి. జివి ప్రకాష్ కుమార్ కాన్ఫిడెంట్ గా నల్లటి సూట్, ఓపెన్‌కాలర్ షర్ట్, సన్ గ్లాసెస్ ధరించి, స్ట్రీట్ స్మార్ట్ గా ఆటో రిక్షా నుండి బయటకు వస్తున్న ఫస్ట్ లుక్ స్టైలిష్‌గా అందరి దృష్టిని ఆకర్షించింది.

## కొరియన్ కనకరాజు

### చివరి షెడ్యూల్ ప్రారంభం







మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ కొరియన్ కనకరాజు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నాయి. లావిష్ బడ్జెట్‌తో రూపొందించబడిన ఈ చిత్రం హర్రర్, కామెడీని రిఫ్రెషింగ్ క్రాస్‌కల్చరల్ ట్విస్ట్‌తో బ్లెండ్ తో తెరకెక్కుతోంది. ఇండియన్, కొరియన్ నేపథ్యాలలో రూపొందుతున్న ఈ చిత్రంలో వరుణ్ తేజ్ ఇంతకు ముందు ఎన్నడూలేని భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు.
టీం ఇప్పుడు ఫైనల్ షూటింగ్ షెడ్యూల్ సౌత్ కొరియాలో ప్రారంభించింది. కీలకమైన ఒక వారం రోజుల షెడ్యూల్‌ను ప్లాన్ చేశారు. ఈ షెడ్యూల్‌లో పాటలు, కథలో ముఖ్యమైన కొన్ని సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. వరుణ్ తేజ్, రితికా నాయక్, సత్య పాల్గొనున్న ఈ షెడ్యూల్ ను కొరియాలోని అద్భుతమైన ప్రదేశాల్లో చిత్రీకరించనున్నారు.
వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'కొరియన్ కనకరాజు' టైటిల్ గ్లింప్స్ ఇప్పటికే అద్భుతమైన స్పందనను అందుకుంది. స్టైలిష్ ప్రెజెంటేషన్, ఎంటర్టైనింగ్ టోన్‌తో వచ్చిన గ్లింప్స్ సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. ఆ వీడియో ఈ చిత్రంలో ఉండే హిలేరియస్ హారర్‌కామెడీ వరల్డ్ ని పరిచయం చేసింది.
ఈ చిత్రానికి సంగీతం ఎస్. తమన్ అందిస్తున్నారు. ఎనర్జీతో నిండిన పాటలతో పాటు ఎంటర్టైనింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను సమకూరుస్తున్నారు. ఈ సినిమా కోసం చార్ట్‌బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేస్తున్నారు. ఇప్పటికే ఇండియాలో ప్రధాన భాగం షూటింగ్ పూర్తి కాగా, ఇప్పుడు కొరియాలో జరుగుతున్న ఈ ఫైనల్ షెడ్యూల్‌తో చిత్రీకరణ పూర్తికానుంది. అనంతరం మూవీ పోస్ట్ ప్రొడక్షన్ స్టేజ్ లోకి వెళ్ళనుంది. త్వరలోనే రిలీజ్ డేట్ ని ప్రకటించడంతో పాటు ప్రమోషన్ కార్యక్రమాలను ప్రారంభించేందుకు నిర్మాతలు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ మనోజ్ రెడ్డి కాటసాని, ఎడిటింగ్ సత్యా జి నిర్వహిస్తున్నారు.
వరుణ్ తేజ్ కరిస్మాటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, మేర్లపాక గాంధీ హిలేరియస్ స్టోరీ టెల్లింగ్, యూవీ క్రియేషన్స్ - ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణ విలువలతో 'కొరియన్ కనకరాజు' ఒక పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోంది.

## రెండు జడల జమున జానపదం విడుదల



తెలంగాణ గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా రూపొందించిన జానపద గీతం 'రెండు జడల జమున' తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో చిత్రలహరి ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈ పాటను అధికారికంగా విడుదల చేశారు. తెలుగు జానపద (ఫోక్) శైలిలో రూపొందిన ఈ వీడియో సాంగ్ ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందుతోంది. ప్రముఖ మ్యూజిక్ లేబుల్ ప్రత్యాగ్ర మ్యూజిక్ ప్యారడైస్ బ్యానర్‌పై ఈ పాట విడుదలైంది. గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే పదాలు, సంప్రదాయబద్ధమైన సంగీతం ఈ పాటకు ప్రత్యేకతను తీసుకొచ్చాయి. ఈ జానపద గీతానికి మహిమదన్ సంగీతం సమకూర్చగా, సాహిత్యాన్ని నాగరాజు (అనిత ఓ అనిత సాంగ్ ఫేమ్) రచించారు. గాయకులు బొడ్డు దిలీప్ మరియు ప్రభా తమ గాత్రంతో పాటకు ప్రాణం పోశారు. ఈ పాటలో నటీనటులుగా మాధురి రాథోడ్ మరియు రాజేష్ జాగ్వర్ కనిపిస్తూ ఆకట్టుకున్నారు.

## గుర్తుకొస్తున్నాయి గ్లింప్స్ అద్భుతంగా ఉంది

యంగ్ ట్యాలెంటెడ్ విరాజ్ అశ్విన్ హీరోగా వినోద్ గాలి దర్శకత్వంలో శరత్ చంద్ర నాయుడు నిర్మిస్తున్న చిత్రం 'గుర్తుకొస్తున్నాయి'. యశశ్రీ రావు, రోహిణి హట్టంగడి, శివ నారాయణ నారిపెద్ది, ప్రియదర్శిని రామ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. సమ్మర్ లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా మేకర్స్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ యెర్నేని ఈ ఈవెంట్ కి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
గ్లింప్స్ లాంచ్ ప్రెస్ మీట్ లో నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. శరత్ కి గుడ్ లక్. కచ్చితంగా ఇది చాలా పెద్ద హిట్ అవ్వాలి. విరాజ్ కి హ్యాపీ బర్త్డే. గ్లింప్స్ చాలా బాగుంది. డైరెక్టర్ వినోద్ టీమ్ అందరికీ ఆల్ ది వెరీ. ఈటీవీ విన్ గత రెండు సంవత్సరాలుగా సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు. మేము సంవత్సరానికి ఒక హిట్ తీయడానికి కష్టపడుతుంటే సంవత్సరానికి మూడు నాలుగు ఇట్లు కొడుతున్నారు. చాలా హ్యాపీగా ఉంది. లిటిల్ హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి.. ఇలా అన్ని చిత్రాలు గొప్ప విజయాలు సాధించాయి. ఈ విజయాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. నితిన్ గారు సాయి గారు గ్రేట్ వర్క్ చేస్తున్నారు. చిన్నప్పుడు నుంచి ఈటీవీ అంటే అభిమానం. శ్రీవారికి ప్రేమలేఖ మయూరి పీపుల్స్ ఎన్కౌంటర్ అశ్విని ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలు ఆ సంస్థ నుంచి వచ్చాయి. ఇప్పుడు మళ్లీ అలాంటి విజయవంతమైన చిత్రాలు రావడం చాలా ఆనందంగా ఉంది. ప్రస్తుతం 16 సినిమాలు, పలు వెబ్ సిరీస్ లు చేస్తున్నారు. మంచి ప్రతిభ ఉన్న వారికి ఈటీవీ విన్ గొప్ప వేదికగా నిలుస్తోంది. 'గుర్తుకొస్తున్నాయి' చాలా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను.



## అల్లు సినిమాస్ ప్రారంభం



ప్రపంచ స్థాయి సాంకేతికతతో కూడిన ప్రీమియం లార్జ్ స్క్రీన్ ఫార్మాట్‌ను 'అల్లు సినిమాస్' హైదరాబాద్‌కు పరిచయం చేస్తోంది. హైదరాబాద్‌కు ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది. నగరంలో తొలి డాల్బీ సినిమా వచ్చింది. హైదరాబాద్‌లోని కోకాపేటలోని 7 ఎకరాల అల్లు స్టూడియోస్ కాంప్లెక్స్‌లో ఉన్న నాలుగు స్క్రీన్‌ల అల్ట్రాలగ్జరీ మల్టీప్లెక్స్ అల్లు సినిమాస్‌ను ప్రారంభించినట్లు అల్లు ఎంటర్‌టైన్మెంట్ గర్వంగా ప్రకటించింది. ఇకపై ల్యాండ్‌మార్క్ వినోద గమ్యస్థానంగా అల్లు సినిమాస్ మారనుంది. హైదరాబాద్‌ను అల్లు సినిమాస్ వరల్డ్ సినిమా మ్యాప్‌లో సరికొత్త స్థాయిలోని నిలబెడుతుంది. హైదరాబాద్‌లో మొట్టమొదటి డాల్బీ సినిమా, ప్రపంచంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్‌లలో ఒకటిగా 'అల్లు సినిమాస్' రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ మైలురాయి ప్రపంచవ్యాప్తంగా ఎంటర్టైన్మెంట్ రంగంలో కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుంది. ప్రేక్షకులకు ఈ 'అల్లు సినిమాస్' అత్యాధునిక సాంకేతికత, లగ్జరీ, సౌకర్యవంతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియెన్స్ ను అందిస్తుంది. 'అల్లు సినిమాస్' ఇచ్చే ఎక్స్ పీరియెన్స్ గురించి అల్లు అరవింద్ మీడియాతో ముచ్చటించారు.

## ఒత్తిడి, ఆలోచనలు తగ్గించుకోవాలి



ప్రముఖ హెల్త్‌కేర్ సంస్థ 'కలర్స్' తన నూతన బ్రాంచ్ కలర్స్ 2.0ను ఘనంగా ప్రారంభించింది. శ్రీకాకుళం నగరంలోని పాలకొండ రోడ్డు, పాండురంగ వీధిలో ఏర్పాటు చేసిన 'కలర్స్ హెల్త్‌కేర్' నూతన బ్రాంచీని హీరోయిన్ రెజీనా కాసాండ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒత్తిడిని అధిగమించడం, అధిక ఆలోచనలను దూరం చేసుకోవడం వల్ల మంచి ఆరోగ్యం, అందం పొందవచ్చని అన్నారు. తనకు సౌత్ ఇండియా ఫుడ్ అంటే చాలా ఇష్టమని చెప్పారు. వెజిటేబుల్ కు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యం, అందంపై శ్రద్ధ వహించడం ఎంతో అవసరం. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన బరువు తగ్గడం, జుట్టు, చర్మ సమస్యలకు అత్యాధునిక చికిత్సలను శ్రీకాకుళం ప్రజల కోసం కలర్స్ హెల్త్‌కేర్ సంస్థ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు. కలర్స్ సంస్థ అందిస్తున్న సేవలు ఇప్పటికే ఎందరిలోనో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి అని'' ఆమె తెలిపారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.